వరుసగా 8వ విడత..
జగనన్న తోడు..
చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం..
3,95,000 చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ. 417.94 కోట్ల కొత్త రుణాలు, 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ తో కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడే బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

జగనన్న తోడు..
చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం..
నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342, పేజీలు : 16 వెల : 6.50

ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరువ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా వారికి అండగా నిలబడుతూ, వారి ఇంట ముందుగానే పండగ సంతోషాలు వెల్లివిరిసేలా..

వరుసగా 8వ విడత..

# జగనన్న తోడు..

..చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం

పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి రూ.10,000, అంతకు పైగా రుణాలు..! 3,95,000 మంది చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ. 417.94 కోట్ల కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ తో కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడే బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్లమీద వారిని నిలబెడుతూ.. ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 రుణం సున్నా వడ్డీకే అందిస్తూ, రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించినవారికి ఆ రూ.10,000 కు అదనంగా ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం..

నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

నేడు అందిస్తున్న వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ. 13.64 కోట్లతో కలిపి సకాలంలో రుణాలు చెల్లించిన 15.87 లక్షల లబ్ధిదారులకు ఇప్పటివరకు మన ప్రభుత్వం తిరిగి చెల్లించిన వడ్డీ రూ. 88.33 కోట్లు..

సకాలంలో రుణాలు చెల్లించిన మీ తరపున వడ్డీని భరించనున్న జగనన్న ప్రభుత్వం.. లబ్ధిదారులు బ్యాంకులకు కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి ఆరు నెలలకోసారి నేరుగా ఆ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తిరిగి చెల్లిస్తున్న జగనన్న ప్రభుత్వం..






## వీరందరికీ " జగనన్న తోడు.."

- 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్నవారు..
- తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు అమ్ముకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు..
- సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునేవారు..
- గంపలు, బుట్టలతో వస్తువులు అమ్మేవారు.. చేనేత మరియు సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులు..

## చిరువ్యాపారులను ఆదుకోవడంలో దేశానికే ఆదర్శంగా ఏపీ..

- "జగనన్న తోడు" ద్వారా పూర్తి వడ్డీ రాయితీ (7.32% నుండి 15.85% వరకు) కల్పించిన జగనన్న ప్రభుత్వం..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" ద్వారా 58,65,827 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 16,73,576 మందికి "జగనన్న తోడు" ద్వారా వడ్డీ లేని రుణాలు..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద ఇప్పటివరకు చిరు వ్యాపారులకు ఇచ్చిన రుణాలు రూ.10,220.47 కోట్లు అయితే మన రాష్ట్రంలో "జగనన్న తోడు" ద్వారా అందించిన రుణాలే అక్షరాల రూ.3,373.73 కోట్లు..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద చిరు వ్యాపారులకు రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 138.49 కోట్లుగా ఉంటే "జగనన్న తోడు" ద్వారా రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 88.33 కోట్లు..






డా. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు.

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "జగనన్న తోడు" క్రింద లబ్ధిని 11 జనవరి, 2024న ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం న్యూఢిల్లీలోని మాస్ కమ్యూనికేషన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ స్నాతకోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

# ప్రశాంతంగా ఎన్నికల ఏర్పాట్లు

≫ పాటు అంశాలపై సిఇఒ రాజీవ్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమీక్షను నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ బూత్‌లు, ఇతర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేసారు. ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలను వివరించారు.డిసెంబరు 9వరకు వచ్చిన వేర్వేరు దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. డిసెంబరు 9వ తేది తరువాత వచ్చిన 17,976 దరఖాస్తులను కుడా ఒకటి,రెండురోజుల్లో పరిష్కరిస్తామని వివరించారు.మృతి చెందిన ఓటర్లు,నకిలీ ఓట్లను తొలిగించామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 14,48లక్షల ఓటర్లు పేర్లను గుర్తించామన్నారు.అందులో 5,64 లక్షల పేర్లను అనర్హులుగా గుర్తించి తొలిగించామన్నారు.ఫాం-7ను గంపగుత్తగా దాఖలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటునా న్నమన్నారు. కాకినాడ, పర్చూరు, గుంటూరు పశ్చిమ వంటి అసెంబ్లీ సెగ్మెంట్లులో ఫాం-7 దుర్వినియోగంపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు.

ఉరవకొండ, ప్రొద్దుటూరు నియోజకవర్గాల ఈఆర్‌వోలు, పర్చూరు ఏఈఆరోవో, ఒక సీఐ, ముగ్గురు ఎస్‌ఐలను సస్పెండ్ చేసామని చెప్పారు. 50మంది బీఎల్‌వోలపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలు ఇచ్చామన్నారు.50మంది బీఎల్‌వోలపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలుఇచ్చామన్నారు.ఎన్నికల సంఘం సూచనలను మేరకు జరుగుతున్న బదిలీలను పర్యవేక్షిస్తున్నట్లు సిఇసికి వివరించారు. అనంతరం ఎన్నికల కోడ్ అమలు సమయం నుంచి ఎన్నికల నిర్వహణ వరకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సిఇసి అధికారులకు పలుసూచనలు చేసారు.



బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో చెక్‌రిపబ్లిక్ ప్రధాని పీటర్ ఫియాలాతో భేటీ అయిన ప్రధాని మోడీ

# 22న అయోధ్య శ్రీరామ ప్రతిష్ఠకు 7 వేల మంది ప్రముఖులు

**లక్నో, జనవరి 10:** అయోధ్యలో దివ్యమైన రామ మందిరం జనవరి 22న ప్రారంభోత్సవం జరుగనున్న విషయం తెలిసిందే. ఇక ఈ మహత్తర కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే యుపి సర్కార్‌కీలక నిర్ణయం తీసుకున్నారు. అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగే జనవరి 22న ఉత్తరప్రదేశ్‌లోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఇక ఆ రోజుయుపి వ్యాప్తంగా మద్యం షాప్‌లు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమం దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు జనవరి 22న సెలవు ప్రకటిస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా మద్యం అమ్మకాలు ఉండవని స్పష్టం చేశారు. ఇక జనవరి 22వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ భవనాలను అలంకరించాలని బాణసంచా కాల్చి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇక రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించి సన్నాహాలను సమీక్షించడానికి అయోధ్యలో పర్యటించిన యోగి ఆదిత్యనాథ్ అయోధ్యలో పరిశుభ్రత కోసం కుంభ్‌మోడల్‌ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి 14వ తేదీన అయోధ్యలో పరిశుభ్రత ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు.

అయోధ్య రామమందిరంలో శ్రీరాముడు కొలువుదీరనున్న వేళ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం గురించి అధికారులకు సూచనలు చేశారు. వివిఐపిల విశ్రాంతి స్థలాలను ముందుగానే నిర్ణయించాలని ఈ ఉత్సవాలు సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. జనవరి 22న అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సిఎం యోగి ఆదితయనాథ్ సహా 7 వేల మంది ప్రముఖులు హాజరు కానున్నారు. ఇందులో రాజకీయ నాయకులు, బాలీవుడ్ హీరోహీరోయిన్లు, క్రీడాకారులు, బిజినెస్‌మెన్‌లు ఉన్నారు. ఇప్పటికే వారందరికి ఆహ్వాన పత్రికలు అందాయి.

# ఇది టిడిపి-జనసేన సునామీ

≫ హామీ ఇచ్చారు. జిల్లాలో మూడు సీట్లు మార్చారని, మరో 80 మందిని మారుస్తానని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలు మార్చి తప్పు వాళ్ల మీదకు నెట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. శాసనసభ్యులు తప్పులు చేసేందుకు కారణం జగనేనన్నారు. తప్పులు చేసే నాయకులు నీపక్కనే ఉన్నారని, కాకినాడ, కొత్తపేట, అమలాపురంలో నాయకులు ఎందుకు మార్చడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో అక్రమాల రాజాగా మంత్రి దాడిశెట్టి రాజా పేరుగాంచారన్నారు. చెక్‌పోస్టులు అక్రమ వసూళ్లు, వ్యాపారస్థుల నుండి అడ్డగోలుగా సంపాదనతో గాంధీనగర్లో 132 ఎకరాలు, రౌతులపూడి మండలం ఎన్ఎన్ పట్నంలో 72 ఎకరాలు, వ్యతిరేకంగా వార్తలు రాశారని భావిస్తూ ఆంధ్రజ్యోతి విలేఖరులను అంతమొందించారని, అవినీతి రాజాపై సాక్షాలతో సహా ప్రజల్లో చర్చ జరుగుతుందని ఇవి కనపడటం లేదని ప్రశ్నించారు. జగన్ బినామీగా ద్వారంపూడి పనిచేస్తున్నారన్నారు, స్థాయికి మించి విమర్శించడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో తిన్నదంతా కక్కిస్తానని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతీ కార్యకర్త "రా కదలిరా" అంటూ ముందుకు సాగాలని ఉత్సాహాన్ని నింపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, కందుల దుర్గేష్, వర్మ, యనమల దివ్య, యనమల కృష్ణుడు, ముదునూరి మురళీ కృష్ణంరాజుపి, వరుపుల తమ్మయ్య బాబు, సుంకర పావని, వనమాడి కొండబాబు, యనమల శివరామకృష్ణ, శివ, అశేష సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### గగనతలంలో విమానం డోర్ ఊడిన ఘటనలో

# తప్పు మాదేనన్న బోయింగ్

**వాషింగ్టన్, జనవరి 10:** 16వేల అడుగుల ఎత్తులో ఉండగా అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం డోర్ ఊడిన ఘటన తీవ్ర కలకలం సృష్టించిన విషయం విదితమే. దీనిపై వైమానిక రంగ దిగ్గజం బోయింగ్ సంస్థ సిఇఒ డేవ్ చల్హౌన్ స్పందించారు. ఆ ఘటనకు బాధ్యత వహిస్తామని వెల్లడించారు. ఇటీవల అమెరికాలోని పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియోకు బయలుదేరిన అలస్కాకు చెందిన బోయింగ్ విమానం టేకాఫ్ అయిన వెంటనే డోర్ ఊడిపడిపోయింది. దాంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాద సమయంలో విమానంలో 171 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. దీనిపై సిఇఒ సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. 'మన తప్పును అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకునేందుకు పూర్తిస్థాయి పారదర్శకత కోసం నియంత్రణ సంస్థలతో కలిసి పనిచేయనున్నాం' అని వెల్లడించారు.

# షిండేదే శివసేన

≫ లేమని కూడా స్పష్టంచేసారు. పార్టీ రాజ్యాంగంలో కూడా అద్యక్షుడుగా ఉద్ధవ్‌థాకరేకు ఏక్‌నాథ్‌షిండేను తొలగించే అధికారాలు లేవని పార్టీరాజ్యాంగప్రతిలో కూడా ఎక్కడా పొందుపరచలేదని అన్నారు. అంతేకాకుండా థాకరే కూడా రాజ్యాంగప్రతిని ఎన్నికల కమిషన్‌కు ఇవ్వలేదన్నారు. గత ఏడాది జూన్‌నుంచి పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ వాటిని డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు. శివసేన వైరి వర్గాలు ఏక్‌నాథ్‌షిండే బిజెపితో కలిసి మహారాష్ట్రలోప్రభుత్వం ఏర్పాటుచేసారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్‌షిండేను గద్దెదించి షిండే పదవిలోకి వచ్చారు. ఎన్నికలకమిషన్‌నుంచి వచ్చిన రాజ్యాంగ ప్రతులను అనుసరించి తన నిర్ణయాలను ప్రకటించినట్లు స్పీకర్ వెల్లడించారు. ఇరువర్గాల వాదనలు సుదీర్ఘంగా విన్న తర్వాత షిండేవర్గమే అసలైన శివసేనగా గుర్తించినట్లు వెల్లడించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 605

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 605 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,19,819కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,82,770మంది కోలుకోగా 3643మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,406కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,73,906కి చేరగా,80,24,444మంది వరకు కోలుకున్నారు. 1,48,571 మంది ప్రాణాలు కోల్పోయారు.

# తాత్కాలిక విరమణ

≫లింకన్ (ఐఎఫ్‌టీయు ప్రెసిడెంట్) జి ప్రసాద్ (ఏపి సిఐటియు ప్రెసిడెంట్) కె ఉమామహేశ్వర రావు (ఏపి సిఐటియు ప్రధాన కార్యదర్శి) జి రఘురామరిజు (టియన్‌టియుసి రాష్ట్ర ప్రెసిడెంట్) శ్యామ్ (టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి) మధుబాబు (ఏపి యంఈడబ్ల్యుయు రాష్ట్ర ప్రెసిడెంట్)అంజినీయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఉండను, క్రికెట్‌లో కొనసాగుతాను అంబటి రాయుడు

**విజయవాడ.జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ పిలుపు మేరకు తాను ఆయనను కలిసింది నిజమేనని సామాజిక మాధ్యమాల వేదిక క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు స్పష్టం చేసారు.తన భావజాలం .పవన్ భావజాలం ఒక్కే విధంగా ఉన్నాయన్నారు. రాజకీయాలతో పని లేకుండా అందరికి సేవ అందాలన్న లక్ష్యమన్నారు.తన భావజలానికి మద్దతు లభించే అవకాశం లేనందున బయటకు వచా న్చనన్నారు.రాజకీయాలు లోతుగా అధ్యయనం చేయాలన్నారు.తాను క్రికెట్‌లో యాక్టివ్ అవుతానన్నారు.అందుకే రాజకీయాల నుంచి బయటకు వచ్చామన్నారు.

# రహస్య ఒప్పందం

≫ ప్రజలకు వివరిస్తామన్నారు.అంతకు ముందు మాణిక్యం ఠాగూర్,రుద్రరాజు, సీడబ్ల్యుసీ సభ్యులు రఘువీరారెడ్డి, కేంద్రమాజీ మంత్రులు జెడీ శీలం,పల్లంరాజు,మాజీ ఎంపీ తులసిరెడ్డిలతో కలిసి రాహుల్‌గాంధీ న్యాయ్‌జోడో యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, నగరకాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మాణిక్యం ఠాగూర్ ఎపి కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం లభించింది.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 344833
2nd Prize Rs.7000/- 13359
3rd Prize Rs.3500/-
09588 21608 23914 24574 26544
75866 76553 77082 79115 92981
4th Prize Rs.200/-
0512 3095 3276 3878 5487 5836 6892
7580 7930 9433
5th Prize Rs.100/-
1063 1848 4225 4445 5805 6827 7767
7972 9572 9875
6th Prize Rs.50/-
0072 2140 4123 5423 6593 8329 9444
0305 2190 4304 5441 6660 8535 9479
0360 2329 4311 5537 6706 8599 9483
0484 2473 4356 5673 6709 8640 9510
0537 2620 4534 5695 6782 8725 9521
0566 2767 4625 5762 6899 8753 9532
0726 2996 4628 5779 7060 8870 9577
0975 3119 4674 5940 7165 8953 9728
1056 3254 4760 6006 7264 8987 9985
1066 3341 4782 6103 7282 9079 9986
1255 3476 4858 6258 7290 9237
1298 3669 4967 6297 7882 9255
1593 3796 5074 6475 7921 9268
1911 3839 5175 6552 8124 9336
2039 3928 5185 6582 8201 9398

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 116784
2nd Prize Rs.7000/- 16950
3rd Prize Rs.3500/-
06399 22887 28234 54102 56260
66621 67818 71902 73121 92779
4th Prize Rs.200/-
1075 1699 2228 2810 3587 4391 5025
5191 9488 9832
5th Prize Rs.100/-
2329 2349 2499 2692 4299 5632 6516
7248 8288 9518
6th Prize Rs.50/-
0021 1067 2706 4513 6166 7732 8864
0165 1098 2998 4700 6290 7928 9018
0279 1299 3051 4705 6298 7960 9022
0289 1455 3477 4900 6609 8004 9250
0311 1503 3617 4984 6814 8121 9270
0333 1620 3634 4991 6904 8153 9349
0415 1638 3651 5286 6922 8267 9478
0500 1662 3719 5359 6928 8319 9590
0567 1730 3763 5713 6990 8376 9865
0632 1782 3802 5740 7035 8439 9990
0660 1852 3860 5741 7260 8469
0664 1936 4107 5806 7331 8522
0703 2218 4276 5813 7429 8680
0741 2342 4433 6080 7468 8682
0786 2683 4437 6095 7721 8727

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 588692
2nd Prize Rs.7000/- 19148
3rd Prize Rs.3500/-
10385 16185 17186 35330 44123
51056 65741 67258 68550 80702
4th Prize Rs.200/-
0487 1687 1740 2268 3404 3869 4671
5736 5779 9828
5th Prize Rs.100/-
1729 1850 2680 2974 3122 4312 4721
6768 9095 9152
6th Prize Rs.50/-
0292 1966 3581 4852 6801 7999 9301
0407 2260 3766 4928 6878 8007 9446
0526 2604 3768 4971 6983 8215 9518
0530 2860 3784 5444 7163 8236 9709
0703 2885 3788 5521 7197 8324 9746
0901 2915 3831 5627 7467 8605 9839
0957 2937 3883 5756 7539 8694 9852
1388 3025 4016 5863 7576 8702 9889
1441 3041 4183 5869 7585 8794 9954
1555 3077 4504 6058 7708 8976 9956
1722 3184 4571 6162 7718 9015
1747 3202 4731 6164 7763 9022
1754 3325 4769 6171 7787 9037
1805 3381 4776 6484 7815 9088
1904 3445 4835 6629 7846 9123

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 483861
2nd Prize Rs.7000/- 59986
3rd Prize Rs.3500/-
09089 28622 32208 44058 48234
51614 57008 60280 61520 68372
4th Prize Rs.200/-
1739 2079 2957 4650 5698 6215 6552
7121 8674 9727
5th Prize Rs.100/-
0235 1800 2327 5266 5881 7324 7418
9455 9501 9973
6th Prize Rs.50/-
0020 1746 3088 4456 5662 6731 8755
0205 1802 3210 4855 5720 6909 9216
0221 1826 3293 4896 5787 7350 9249
0479 1886 3305 5161 5907 7469 9424
0637 1938 3462 5230 5943 7656 9535
0696 1948 3497 5251 6015 7672 9706
0903 2054 3501 5281 6039 7743 9717
1058 2066 3504 5299 6227 7790 9797
1196 2101 3652 5499 6229 7851 9839
1267 2594 3669 5517 6336 8009 9881
1355 2644 3692 5530 6377 8151
1357 2689 3969 5546 6380 8227
1419 2946 4102 5581 6514 8298
1548 3010 4123 5585 6577 8311
1744 3038 4396 5659 6694 8743

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 275835
2nd Prize Rs.7000/- 26464
3rd Prize Rs.3500/-
02106 05152 28822 30809 50570
52388 53789 70161 86661 95374
4th Prize Rs.200/-
0311 1108 1180 1943 4094 5876 6063
7706 7813 8249
5th Prize Rs.100/-
2107 3339 4391 4438 6217 6675 6902
7564 7949 8458
6th Prize Rs.50/-
0013 1626 2449 3667 4644 6311 8821
0081 1706 2591 3851 4778 6346 8984
0309 1720 2609 3920 5005 6366 8994
0548 1756 2788 3953 5129 6500 9055
0880 1964 2892 3959 5192 6884 9169
0963 1994 2909 4010 5224 6969 9178
1049 2022 2935 4019 5330 7310 9400
1065 2086 3031 4148 5349 7889 9448
1067 2124 3037 4163 5408 8079 9883
1091 2220 3084 4255 5480 8340 9970
1120 2221 3113 4336 5500 8342
1363 2296 3274 4420 5823 8370
1536 2362 3424 4454 5850 8426
1566 2370 3518 4471 6064 8562
1569 2446 3650 4504 6300 8579

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 831733
2nd Prize Rs.7000/- 05262
3rd Prize Rs.3500/-
06385 26203 26470 32709 34458
63202 64681 65800 77213 90284
4th Prize Rs.200/-
0052 0167 1253 1362 1878 2372 3472
4800 5779 9151
5th Prize Rs.100/-
0706 2618 3278 4729 5882 6538 7934
7974 8678 9633
6th Prize Rs.50/-
0062 1501 2498 4325 5231 6905 8720
0242 1585 2542 4386 5237 6940 8972
0341 1594 2549 4565 5315 6979 9030
0403 1716 2572 4648 5344 7357 9081
0410 1881 2607 4659 5354 7530 9097
0547 1900 2663 4661 5686 7687 9477
0580 1906 2698 4672 5836 7826 9552
0583 2003 2993 4685 6276 7850 9602
0616 2079 3241 4799 6659 7882 9872
0647 2155 3555 4874 6676 8045 9959
0850 2180 3575 4905 6690 8048
0961 2181 3888 5058 6758 8311
1073 2286 3996 5162 6793 8474
1302 2425 4004 5193 6811 8609
1494 2452 4316 5197 6860 8682

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 619236
2nd Prize Rs.7000/- 57609
3rd Prize Rs.3500/-
00114 00554 09943 14256 52102
55136 56500 71640 74623 95002
4th Prize Rs.200/-
0525 1740 1969 2005 2658 3483 4865
4956 5067 6265
5th Prize Rs.100/-
0330 2458 2559 3647 4473 5311 6176
7699 7726 8709
6th Prize Rs.50/-
0000 1948 3414 5107 6225 7596 9196
0139 2011 3709 5164 6270 7715 9249
0195 2086 3719 5271 6295 7903 9290
0776 2533 3829 5324 6382 8058 9358
0875 2576 3936 5390 6440 8232 9371
1030 2691 4101 5398 6646 8307 9385
1131 2746 4108 5460 6964 8329 9456
1159 2761 4157 5583 6966 8347 9519
1421 2870 4312 5654 7084 8376 9558
1461 2906 4476 5713 7104 8403 9805
1493 2969 4556 5758 7120 8494
1674 3054 4645 5859 7139 8565
1682 3061 4909 6011 7274 8591
1688 3167 4970 6057 7359 8714
1812 3260 5049 6086 7405 9014

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 742680
2nd Prize Rs.7000/- 87735
3rd Prize Rs.3500/-
12779 20096 35709 56537 56963
60332 71880 75818 81544 82799
4th Prize Rs.200/-
0431 3202 4594 4925 5266 6206 6602
7440 8307 8905
5th Prize Rs.100/-
0063 0329 0687 1224 2901 3945 5889
7334 7584 7860
6th Prize Rs.50/-
0174 2051 3383 4741 6045 7310 9128
0365 2070 3567 4823 6132 7348 9184
0527 2490 3617 4835 6239 7496 9240
0646 2513 3777 4936 6264 7557 9300
0651 2562 3844 4950 6508 7678 9374
0676 2608 3995 4967 6525 7988 9770
0983 2847 4125 5195 6540 8150 9783
1027 2946 4213 5271 6629 8365 9807
1355 3068 4276 5277 6674 8436 9863
1492 3178 4425 5350 6715 8505 9906
1619 3211 4438 5421 6980 8533
1713 3240 4453 5462 6985 8726
1761 3262 4499 5583 7122 8948
1919 3312 4633 5662 7156 8952
1992 3365 4660 5865 7301 9124

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 939638
2nd Prize Rs.7000/- 58814
3rd Prize Rs.3500/-
13853 24197 31528 41522 53360
53578 56847 69137 86147 96676
4th Prize Rs.200/-
0572 1085 1909 2887 4312 4376 5064
7507 8839 8977
5th Prize Rs.100/-
2095 4247 4538 4684 5753 6048 6323
6879 7913 8176
6th Prize Rs.50/-
0329 1474 3296 4019 6145 7598 8714
0334 1476 3339 4549 6164 7802 8855
0347 1595 3372 4759 6374 7867 8947
0393 1678 3424 4777 6426 7917 9096
0554 1739 3455 4948 6450 7943 9115
0639 2132 3613 5089 6559 8036 9119
0646 2238 3627 5173 6611 8188 9656
0658 2406 3630 5467 6646 8260 9780
0662 2551 3650 5520 6756 8328 9837
0700 2877 3815 5577 6842 8457 9946
0710 2996 3864 5582 6882 8483
0712 3076 3871 5702 7025 8579
0773 3092 3886 5891 7321 8639
1034 3149 3907 6033 7365 8668
1305 3172 4017 6047 7473 8693

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 837622
2nd Prize Rs.7000/- 54725
3rd Prize Rs.3500/-
02138 07667 10617 12846 29896
34859 37309 40728 90905 95194
4th Prize Rs.200/-
0491 1813 2092 2433 3102 4108 4777
5906 7532 8077
5th Prize Rs.100/-
0978 3726 4194 4803 6665 7835 8245
8447 9139 9403
6th Prize Rs.50/-
0011 1428 2762 4086 5272 6731 8367
0018 1582 2805 4167 5288 7174 8540
0033 1632 2864 4265 5436 7197 9068
0107 1640 2877 4358 5450 7257 9138
0156 1798 2940 4561 5592 7345 9159
0204 1877 2991 4632 5657 7367 9196
0255 1965 3078 4681 5869 7549 9496
0329 2015 3086 4719 5898 7656 9727
0411 2017 3147 4727 5943 7718 9759
0576 2071 3555 4739 5993 7990 9800
0733 2207 3614 4835 6195 8026
1125 2307 3646 4875 6251 8038
1191 2429 3746 4939 6376 8169
1256 2439 3767 4951 6454 8209
1333 2653 4059 5189 6517 8272

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:10/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 965896
2nd Prize Rs.7000/- 76383
3rd Prize Rs.3500/-
19557 21612 32805 43347 54238
65182 65748 76609 87448 98417
4th Prize Rs.200/-
1172 1388 2829 2872 4920 5493 6513
8378 8877 9252
5th Prize Rs.100/-
0506 2409 5121 5507 5727 5794 6006
6064 8056 9242
6th Prize Rs.50/-
0071 1007 2592 4190 5977 7823 9212
0108 1080 2685 4434 6026 7840 9275
0167 1105 2742 4471 6254 7857 9589
0195 1122 2852 4798 6301 7912 9619
0218 1312 3004 5066 6392 7919 9640
0281 1493 3078 5084 6510 7997 9659
0426 1519 3615 5109 6577 8079 9701
0519 1619 3713 5227 6717 8084 9793
0632 1635 3729 5412 6892 8477 9981
0648 1647 3809 5486 6940 8496 9991
0652 1678 3863 5496 6999 8661
0667 1695 3931 5557 7207 8688
0682 1975 3948 5602 7324 8868
0692 2209 4132 5660 7335 9122
0981 2446 4141 5755 7559 9180

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 831431
2nd Prize Rs.7000/- 64153
3rd Prize Rs.3500/-
18989 29554 31846 42341 53179
64860 75790 86253 86868 97349
4th Prize Rs.200/-
0658 1788 2115 3333 3453 4001 4060
5480 7770 8715
5th Prize Rs.100/-
1839 2551 3594 3832 4032 5578 5741
8197 8370 9451
6th Prize Rs.50/-
0037 1674 2859 4162 5494 8220 9610
0050 1692 2920 4301 5514 8239 9657
0354 1713 2986 4518 5580 8402 9726
0361 1785 3054 4617 5623 8523 9740
0557 1836 3097 4655 5971 8563 9770
0558 1852 3111 4742 5981 8565 9832
0647 1915 3138 4763 6464 8592 9853
0846 1984 3291 4799 6959 8904 9910
0902 2150 3867 5130 7160 9017 9911
1010 2153 3906 5156 7628 9112 9947
1035 2458 3919 5314 7703 9146
1102 2461 3947 5356 7717 9262
1134 2496 4018 5401 7731 9336
1368 2523 4088 5427 7784 9375
1636 2857 4121 5446 8131 9439

# కేశినేని రాజీనామా

≫ ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు విమర్శలు గుప్పించారు.2014 నుంచి 2019 వరకు విజయవాడ పట్ల చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదన్నారు. తన హయంలో విజయవాడకు రూపాయి కుడా ఇవ్వలేదన్నారు.ఈ రాష్ట్రానికి చంద్రబాబు పనికి రారన్నారు. తాను కచ్చితంగా చెబుతున్నానని 60శాతం టిడిపి ఖాళీ అవుతుందన్నారు.చంద్రబాబు అనే వ్యక్తి పచ్చిమోసగాడన్నారు.తాను జగన్‌తో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నానన్నారు.తన ఎంపి పదవి రాజీనామా ఆమోదం పొందగానే వైకాంగ్రెస్‌లో చేరతానన్నారు.

**వైకాంగ్రెస్ జాబితా విడుదల వాయిదా**

వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల మార్పులు,చేర్పులతో కూడిన మూడవ జాబితాను వెల్లడిని వైకాంగ్రెస్ వాయిదా వేసింది.వాస్తవానికి ఈ జాబితా ఈ రోజు విడుదల కావాల్సి ఉంది.రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది.లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదలవుతుందని ప్రచారం జరిగింది.అయితే విజయవాడ ఎంపి కేశినేని నాని పార్టీలోకి రానున్నారు.ఆయనతో పాటు ఎవ్వరు వస్తారనే అంశంను వైఎస్సార్సీ అధిష్టానం దృష్టిలోకి తీసుకుంది.నాని కుమార్తె శ్వేత వైకాంగ్రెస్‌లో చేరతారు.కేశినేని నానితో పాటు టీడీపీకి చెందిన ఒక లోక్‌సభ్యుడు,బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యుడు గత రెండురోజులుగా సిఎం జగన్‌కు టచ్‌లోకి వచ్చారంటున్నారు.అది కుడా కాకుండా దాదాపు తుది జాబితాగా మూడువ లిస్ట్ విడుదల చేయనున్నది. ఈ క్రమంలో ఉన్నట్లుండి మాజీ మంత్రులు కొలను పార్థసారధి,బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అలకలు పోతున్నారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్ అధిష్టానం మూడో జాబితా విడుదల వాయిదా వేసింది.

# ముందస్తు బెయిలు

≫ కేసులు నమోదు చేసింది.దాంతో ఆయన మూడు కేసుల్లోను వేర్వేరుగా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.ఈ క్రమంలో ఆయా కేసుల్లో వాదోపవాదాలు విన్న ఎపి హైకోర్టు తీర్పులను రిజర్వు చేసింది.నేడు ఈ కేసులను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు చంద్రబాబుకు ముందస్తు బెయిల్‌ను వేర్వేరుగా మంజూరు చేస్తూ తీర్పు చెప్పారు.చంద్రబాబు బెయిల్ పరిధిలోని షరత్తులను కచ్చితంగా పాటించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఆయన దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయకూడదని న్యాయమూర్తి ఆదేశించారు.వారంలోపు ఆయన రూ.లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తు ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు.ఇదే సందర్భంలో పిటిషనర్లుకు 48గంటల ముందు నోటీసు ఇచ్చాకే విచారించాలని న్యాయమూర్తి సిఐడిని ఆదేశించారు.ఇక మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఎఎస్ శ్రీనరేష్‌కు ముందస్తు బెయిల్ హైకోర్టు ముందస్తు బెయిల్ లభించింది.

# సంజీవ్ రాజీనామా

≫జయరాంకు ఎంపీగా సీటు ఖరారు చేసినట్లు సంకేతాలు అందుతున్నాయి. ప్రస్తుతానికి గుమ్మనూరు పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జిగా ఎంపికయ్యారు. ఇక ఎంపీ సీటు కూడా అయనకేనని పార్టీ చెప్పకనే చెబుతోంది. దీంతో సంజీవ్ కుమార్‌కు అవకాశం లేకుండాపోయింది. తన నిర్ణయంపై డాక్టర్ సంజీవ్ కుమార్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.

జగన్‌ను కలవడానికి ఫోన్ చేస్తే ఎవరూ రిసీవ్ చేసుకోలేదని ఎంపీ సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు పెద్దపీట వేస్తామంటారు కానీ.. అది చేతల్లో ఉండదన్నారు. తన అనుచరులు, మద్దతుదారులు, బంధువర్గంతో చర్చించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు. బుధవారం ఉదయమే వైఎస్సార్సీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని, ఇంకా ఏ పార్టీలో చేరాలనే దానిపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. తన సన్నిహిత వర్గాలతో చర్చించిన తర్వాత భవిష్యత్ గురించి ఆలోచిస్తానని చెప్పారు. మరో 10, 20 ఏళ్ల రాజకీయాల్లో కొనసాగాలని కోరుకుంటున్నానని, తన ఆలోచనలను ప్రజల కోసం ఉపయోగించాలన్నదే తన కోరిక అని డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు.

# పవన్‌తో రాయుడు భేటీ

≫ఆడుతున్నప్పుడు రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరముందన్నారు.అటువంటి రాయుడు పవన్ కల్యాణ్‌ను కలుసుకోవడంతో రాజకీయంగా సంచలనంగా మారింది.రాయుడు జనసేనలో చేరుతున్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది.వైకాంగ్రెస్‌కు రాయుడు రాజీనామా చేసిన తరువాత టిడిపికి అత్యంత సన్నిహితంగా ఉండే ఓ ప్రచురణ,ప్రసారమాధ్యమ అధినేత రంగంలోకి దిగారంటున్నారు.ఆయన ఒత్తిడి మేరకు పవన్‌కు,అంబటికి ఉమ్మడి బంధువు ద్వారా జనసేన నేత నుంచి పిలుపు వచ్చిందంటున్నారు. అంబటిని తనకు తోడుగా ఉండమని పవన్ కోరినట్లు ప్రచారం జరుగుతుంది.రాజకీయాల్లోకి వెళ్లాలా క్రికెట్ కేరియర్ కొనసాగించాలా అనే అంశంపై అంబటి సందిగ్ధంలో ఉన్నారంటున్నారు.ఆయన పవన్ ఎటువంటి మాట ఇవ్వలేదని పలువురి సమాచారం,వాస్తవానికి అంబటి సుదీర్ఘకాలం నుంచి పవన్‌తో టచ్‌లో ఉన్నారంటున్నారు.మధ్యలోనే ఆయన సిఎం జగన్ వైపు మొగ్గుచూపారంటున్నారు. ఇప్పుడు అంబటి నిర్ణయం మార్చుకుని పవన్‌కు దగ్గరవ్వాలనుకుంటున్నారని జనసేన నేతలంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అమావాస్య సా.5.27,పూర్వాషాఢ సా.5.38
వ.రా.12.51-2.18, దు.ఉ.10.31-11.16
2) మ.2.59-3.44, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు

**కర్కాటకం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న అవసరాలకు డబ్బు అందుతుంది. ధనలాభం.

**సింహం:** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**తుల:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఇతరుల విషయంలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు. వాహన యోగం.

**మకరం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి.

**కుంభం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం:** నిరుద్యోగులు శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342, పేజీలు : 16 వెల : 6.50

బిల్కిస్ బానో కేసు దోషులలో 9 మంది మిస్సింగ్

కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు

5లో




## పారిశుధ్య కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

**విజయవాడ ప్రభాత వార్త ప్రతినిధి జనవరి 10 :** ఎపిలో పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు.కార్మిక సంఘాలుతో ప్రభుత్వం బుధవారం నిర్వహించిన చర్చలు విజయవంతమయ్యాయి.పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం మరొకసారి సమావేశం. ఏపీలో పారిశుధ్య కార్మికులు సమ్మెను తాత్కాలకంగా విరమిస్తున్నట్లు వెల్లడించారు. వారితో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చల్లో చర్చల్లో ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రూ.21వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ5లక్షల నుంచి రూ.7లక్షలకు వేతనంపెంచుతున్నట్లు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 2019 నుంచి దరఖాస్తు చేసుకొని మృతుల కుటుంబాలు ఇప్పుడు చేసుకున్నా ఎక్స్ గ్రేషియో ఇస్తామన్నారు.ప్రతి సంక్రాంతి పండుగకు ప్రతి కార్మికులకు రూ.1000 కొత్తబట్టలు ఇస్తామని ప్రకటించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పోరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో వారి డిమాండ్లపై మరోసారి చర్చించేందుకుసంబంధిత సంఘాల ప్రతినిధులతో ఈ రోజు రాష్ట్ర సచివాలయంలో సమావేశమైన మంత్రుల బృందం. ఈసమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీ లక్ష్మి, సిడిఎంఎ కోటేశ్వరరావు రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగులు సంఘాల నాయకులు ఆనంద్ రావు(వైయస్ఆర్‌టియూసి రాష్ట్ర ప్రెసిడెంట్), వై వి రమణ (వైయస్ఆర్‌టియూసి ప్రధాన కార్యదర్శి)ఎ రంగనాయకులు (ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు), పి సుబ్బారాయుడు (ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి) అబ్రహం ≫2

# ప్రశాంతంగా ఎన్నికల ఏర్పాట్లు



● 22న ఓటర్ల తుది జాబితా విడుదల ● రాష్ట్రంలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే ఎక్కువ ● 100 యేళ్లు దాటిన ఓటర్లు 1,174 మంది ● మొత్తం ఓటర్లు 4.07 కోట్లు, స్త్రీలు 2.07కోట్లు, పురుషులు 1.93 కోట్లు ● కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సిఇసి) రాజీవ్‌కుమార్ తెలిపారు. ఎపి ఓటర్ల తుది జాబితాను ఈ నెల 22న విడుదల చేస్తామన్నారు.ఎన్నికల నిర్వాహణ, ఓటర్లచేర్పులు, మార్పులకు సంబంధించి రాజకీయ పార్టీలు తమ దృష్టికి తీసుకుని వచ్చిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని పరిశీలిస్తామన్నారు. బుధవారం నోవాటెల్ హోటల్‌లో సిఇసి రాజీవ్‌కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు.ఈ ఎన్నికలకు సంబంధించి తమ పర్యటనలో భాగంగా రాజకీయపార్టీల నాయకులతో నిన్న సమీక్షను నిర్వహించామన్నారు. వారి నుంచి నేరుగాను,లిఖిత పూర్వకంగా అనేక అంశాలను తెలుసుకున్నామన్నారు. ఓటర్లు జాబితాల్లో మార్పులపై కొన్ని రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తం చేసారన్నారు. పారామిలటరీ బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని కొన్ని రాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేశాయన్నారు. ఏపీ,తెలంగాణాలో రెండు చోట్లా కొందరు ఓట్లు నమోదు చేసుకున్న అంశాన్ని ఓ పార్టీ ప్రస్తావించిందన్నారు. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని నియంత్రించాలని కొన్ని పార్టీలు కోరాయన్నారు. రాష్ట్రంలో మొత్తం 4.07 కోట్లమంది ఓటర్లు ఉన్నారన్నారు.వారిలో మహిళలు అత్యధికంగా 2.07 కోట్లు,పురుషులు 1.93 కోట్లు మంది ఉన్నారన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం శుభ పరిణామన్నారు.ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు 5.8 లక్షల మందికి అవకాశ ముందన్నారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య 7.88లక్షలుగా ఉందన్నారు. వందేళ్ల దాటిన వృద్ధులు 1,174 మంది ఉన్నారన్నారు. మీడియా సమావేశానికిముందు రాష్ట్రంలో ఓటర్లు జాబితా, ఎన్నికల సంసిద్ధతతో ≫2

# ఇది టిడిపి-జనసేన సునామీ



బుధవారం తునిలో జరిగిన 'రా కదలిరా' బహిరంగసభలో చంద్రబాబు

ఇక వైఎస్సార్సీ అడ్రస్ గల్లంతు

'రా కదలిరా' తుని బహిరంగ సభలో చంద్రబాబు

కాకినాడకు పూర్వ వైభవం తెస్తానని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 10, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి సునామిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు ఖాయమని, పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాకినాడజిల్లా తుని నియోజకవర్గంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన "రా కదలిరా" బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆప్యాయత ఆతిథ్యం అనురాగాలకు మారుపేరు తూర్పుగోదావరి జిల్లా అని కొనియాడారు. జిల్లా అంతా నీతి నిజాయితీలకు మారుపేరుగా ప్రసిద్ధి చెందిందన్నారు. మరో ప్రక్క అను నిత్యం పెళ్లిళ్ల వ్రతాలతో కలకలలాడే సత్యదేవుని ఆలయం కూడా ఈ జిల్లాలో ఉందని పేర్కొన్నారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని 10 రూపాయలు ఇచ్చి 100 లాక్కుంటూ ప్రజలను ఈ ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. అధికారం రాగానే మద్యపాన నిషేధమని చెప్పిన జగన్, ఇవాళ అనేక రకాల పేర్లతో మద్యం తీసుకువచ్చి పేదలను దోచుకుంటున్నారన్నారు. అప్పుల పాపారావులా జగన్ తయారయ్యారన్నారు.

రాష్ట్రంలో ఆదాయానికి సమానంగా 13లక్షల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాలు, రైతు భరోసా కేంద్రాలను కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగన్ అని విమర్శించారు. సంక్షేమ పథకాలకు నాంది పలికింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. ఐదు రూపాయలకే భోజనాన్ని పెట్టే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టేవారమని పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో పేద ప్రజలు సంక్రాంతి పండుగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తుతుందన్నారు. నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు, గతంలో కంటే ఐదు రెట్లు పెరిగాయన్నారు. ఈ సందర్భంగా గత రేట్లు నేడు రేట్లను తెలియజేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పండుగ సమయంలో ఉచితంగా సరుకులు ఇచ్చే వారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారన్నారు. వైఎస్సార్సీ అధికారంలో ఒక ఉద్యోగం కూడా రాలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వస్తే ఏడాదికి నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగం వచ్చే వరకు నెలకి మూడు వేలు చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని, రైతులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఆక్వారంగం అభివృద్ధి, పోర్టుల అభివృద్ధి, టూరిజం అభివృద్ధి ద్వారా సంపద సృష్టిస్తామన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణ యుగంగా మారుస్తామని ≫2



## షిండేదే శివసేన

40 మందిపై అనర్హత వేటు పిటిషన్లు డిస్మిస్

నిర్ణయాన్ని ప్రకటించిన మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్

**ముంబయి, జనవరి 10:** ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన అసలైన శివసేన పార్టీ అని మహారాష్ట్ర శాసనసభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ప్రకటించారు. 2022 నుంచి నడుస్తున్న ముఠాల నేపథ్యంలో ఇరువర్గాలు సుప్రీం కోర్టు వరకూ వెళ్లాయి. ఈనేపథ్యంలో 40 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్‌థాకరే వర్గం స్పీకర్‌కు సైతం ఫిర్యాదులుచేసింది. సుదీర్ఘ కాలం పాటు నలిగిన ఈ వివాదంలో ఎట్టకేలకు స్పీకర్ నర్వేకర్ షిండేవర్గమే అసలైన శివసేన అని తేల్చి చెప్పారు. వారిని సస్పెండ్ చేయలేమని ప్రకటించారు. రాజ్యాంగం నిబంధనలనున అనుసరించి ఎన్నికల కమిషన్ నివేదికలను పరిగణనలోనికి తీసుకుని నాయకత్వ క్రమాన్ని నిర్ణయించగలమని అన్నారు. ఇరువర్గాల వాదనలను పరిశీలించిన స్పీకర్ ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని వర్గమే అసలైన శివసేన అని ప్రకటించారు. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయ ≫2

## బిజెపితో వైఎస్సార్సీ రహస్య ఒప్పందం

రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ జనతాపార్టీతో వైకాంగ్రెస్ పార్టీ రహస్య ఒప్పందం పెట్టుకుందని ఎపి కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ అన్నారు. ఎపిలో కాంగ్రెస్‌కు మళ్లీ పాత వైభవం వస్తుందన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ అద్భుతాలు చేస్తుందన్నారు.తమ పార్టీ నాయకురాలు షర్మిల ఎక్కడ రాజకీయంగా క్రియా శీలకంగా పని చేయాలనే అంశంపై ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే నిర్ణయిస్తారన్నారు. విజయవాడలో పిసిసి కార్యాలయం ఆంధ్ర రత్న భవనంలో ఆయన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం



చేస్తున్న చారిత్రాత్మక తప్పిదాలకు ఎపి ప్రభుత్వం, అధికార పార్టీ సహకరిస్తున్నాయన్నారు. సిఎఎ, రైతులకు తీవ్రంగా నష్టం చేకూర్చేటువంటి వివిధ రకాల నల్లచట్టాలకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం కనీసం ప్రశ్నించే ప్రయత్నం చేయలేదన్నారు.మోదీ మెసానికి కేరాఫ్ అడ్రసు అన్నారు.ఏపీలో బిజెపికి బీటీమ్‌గా వైకాంగ్రెస్‌పార్టీ ఉందన్నారు. పవన్ కల్యాణ్, తెలుగుదేశంలు బిజెపికి తొత్తులన్నారు.ఈ మూడు పార్టీలు వచ్చే ఎన్నికల్లో కలిసే పనిచేస్తాయన్నారు.మోడీ అనుకూల శక్తులతో కలిసి కాంగ్రెస్ పనిచేయదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల ప్రస్తుతం కాంగ్రెస్‌లో భాగమన్నారు. ఎపిలో ఆమె ఎపిలో ఏ మేరకు పనిచేయాలన్నది తమ పార్టీ అధిష్టానం నిర్ణయిస్తోందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయాలని వైఎస్సార్ కలఅన్నారు.

అందుకు అనుగుణంగా ఎపిలో షర్మిల పనిచేస్తారన్నారు. 2024లో ఏపీలో కాంగ్రెస్ మంచిస్దితిలోకి వస్తోందన్నారు. గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదన్నారు. ఇప్పుడు ఎపి పార్టీ శక్తివంతమవుతుందన్నారు.తమకు బలీయమైన కార్యకర్తలున్నారన్నారు. వారిలో నాయకత్వ మార్గనిర్దేశనం లేక కొంత నిస్పృహ కన్పించినా ఇప్పుడు వారిలో కొత్త ఉత్సాహం కన్పిస్తోందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందన్నారు.వైఎస్సార్ తమ పార్టీనేత అన్నారు.వచ్చే ఎన్నికల్లో ఆయన పెట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమం గురించి ≫2

## పవన్‌తో రాయుడు భేటీ

జనసేనలో చేరే అవకాశం



**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్‌తో క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు భేటీ అయ్యారు. ఆయన జనసేనలో చేరే అవకాశాలున్నట్లు కీలక సమాచారం. రాయుడు ఇటీవల వైకాంగ్రెస్‌పార్టీలో చేరి పట్టుమని 10 రోజుల్లోనే ఆ పార్టీకి రాజీనామా చేసారు. ఆ సందర్భంలో రాజకీయాలనుంచి తాను దూరం కావడానికి కేవలం వృత్తిపరమైన అంశాలే కారణమని ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు ప్రకటించారు.జనవరి 20 నుంచి దుబాయ్‌లో జరగబోయే ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో ఎంఐ ఎమిరేట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాను. వృత్తిపరమైన క్రికెట్ ≫2

## వైఎస్సార్సీకి కర్నూలు ఎంపి సంజీవ్ రాజీనామా

ఎంపి సీటు ఇవ్వకపోవడమే కారణం



**కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్త :** వైఎస్సార్సీకి కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్ రాజీనామా చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో స్పీకర్ ఫార్మెట్‌లో పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. అసలు వైఎస్సార్సీలో బిసి నాయకులకు ప్రాధాన్యత లేదని విమర్శలు గుప్పించాడు. బుధవారం ఆయన అమరావతి నుంచి ఈ ప్రకటన చేశారు. సంజీవ్ కుమార్‌ను ఇటీవల వైఎస్సార్సీ అధినాయకత్వం కర్నూలు పార్లమెంటు స్థానం ఇన్చార్జి పదవి నుంచి తప్పించింది. ఈ కారణంగానే ఆయన మనస్తాపానికి గురై రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైఎస్సార్సీలో చేపట్టిన ఇన్ ఛార్జ్‌ల మార్పుల్లో భాగంగా కర్నూలుజిల్లా ఆలూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగుమ్మనూరు జయరాంను ఈసారి ఎంపిగా పంపాలని సిఎం జగన్ నిర్ణయించారు. దీంతో సిట్టింగ్ ఎంపిగా ఉన్న డాక్టర్ సంజీవ్ కుమార్‌కు మొండిచేయి తప్పదని తేలిపోయింది. దీనిపై సిఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో సంజీవ్‌కుమార్ ఎంపీ పదవితో పాటు, పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి కర్నూలు జిల్లాలో చేవదంతున్న మార్పుల్లో మంత్రి గుమ్మనూరు జయరాంకు ఈసారి టికెట్ కష్టంగా మారింది. అయితే కర్నాటకలో మంత్రిగా ఉన్న నాగేంద్రకు సోదరుడైన జయరాం అక్కడి నుంచి లాబీయింగ్ చేయించుకుని ఎంపి సీటు ఖరారు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో నాగేంద్రకు బద్ధశత్రువైన కర్నాటక బిజెపి మాజీ మంత్రి శ్రీరాములు ఈసారి జయరాంకు ఎంపి టికెట్ దక్కకుండా పట్టుబట్టినట్లు కూడా తెలుస్తోంది. ఈ పోరులో సిఎం జగన్ ≫2

## కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం విధించిన గడువు ముగిసి రెండు రోజులవుతున్నా రాష్ట్రంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది,ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. వారు బుధవారం తీవ్రస్థాయిలో ఆందోళన సాగించారు.వివిధ జిల్లాలో రాస్తారోకోలు నిర్వహించారు. అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు నిరవధికంగా కొనసాగుతున్నాయి. 24 గంటల పాటు అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

ఎస్మా ప్రయోగాలేవీ అంగన్వాడీలని కదపలేవని వారు స్పష్టం చేశారు. ఆందోళన నెల దాటిన సందర్భాన్ని గుర్తు చేస్తూ వినూత్నంగా 30వ నెంబర్ ఆకారంలో కూర్చొని తమ డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీలసమ్మె చేస్తున్నారు మరోవైపు సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఇంటి అడ్రస్‌లను సూపర్వైజర్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇంటి అడ్రస్ చెప్పేందుకు అంగన్వాడీలు నిరాకరిస్తున్నారు.

చంద్రబాబుకు భారీగా ఊరట

## మూడు కేసుల్లో ముందస్తు బెయిలు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు హైకోర్టులో బుధవారం భారీ ఊరట లభించింది. మూడు కేసుల్లో ఒకే సారి హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. ఉచిత ఇసుక పాలసీ ముసుగులో చంద్రబాబు తన వర్గీయులకు భారీగా ప్రయోజనం చేకూర్చారన్నది సిఐడి ఆరోపణ,అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డులోను ఆయన అవకతవకకు పాల్పడ్డారని, మద్యం వ్యవహారాల్లో ఆయన గుర్తించదగిన నేరాలు చేసారని సిఐడి అభియోగం.ఈ మూడు అంశాలకు సంబంధించి సిఐడి ఆయన వేర్వేరు ≫2

## టిడిపికి, ఎంపి పదవికి కేశినేని రాజీనామా



బుధవారం సిఎం జగన్‌తో భేటీ అయిన కేశినేని నాని

వైఎస్సార్సీలో చేరే అవకాశం

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి కేశినేని శ్రీనివాస్(నాని) తెలుగుదేశం పార్టీ రాజీనామా చేసారు.ఆయన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసారు.తన రాజీనామాను ఆమోదించాలని ఆయన లోక్‌సభ స్పీకరు ఓంబిర్లాను కోరారు.పార్టీకి రాజీనామా చేసిన కేశినేని నాని ఆ పత్రాన్ని టిడిపి అధినేత చంద్రబాబుకు పంపించారు. పార్టీలో తనకు కల్పించిన అవకాశాలకుగాను కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేస్తున్నానని రాజీనామా లేఖలో ఆయన వివ రించారు. ఈ ఉదయం సీఎం జగన్‌ను నాని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ≫2

వార్త

సంకల్ప బలం ఉన్నవారు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతారు.

- గేథే

# రైతు భరోసాను సవరించండి!

**రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారుల కు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు.**



పులిరాజు

అప్పటి తెలంగాణ ప్రభుత్వం 10 మే 2018లో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద ఒక పంటకు ఒక ఎకరానికి ఐదువేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా 10వేల రూపాయలుగా నేరుగా రైతు ఖాతాలోకి నగదును అందించే ప్రక్రియను 'రైతుబంధు' పేరుతో ప్రారంభించారు. దీనిని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా' పేరుతో ఒక ఎకరాకు 15వేల రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం జనవరి 6వ తేదీవరకు 25 లక్షల మంది రైతుల ఖాతాలో ఎకరాకు 7500 రూపాయల చొప్పున వేసింది. తెలంగాణ రాష్ట్రం భౌగోళిక విస్తీర్ణం సుమారు 2,76,94,787 ఎకరాలు. వ్యవసాయ యోగ్యమైన భూమి సుమారు 1,67,65,311 ఎకరాలు ప్రస్తుతం సాగుచేస్తున్న భూమి 1,35,89,842 ఎకరాలు. 2023 వానాకాలం సీజన్ కింద రాష్ట్ర ప్రభుత్వం 68,94,486 మంది రైతులకు 7,62,474 కోట్ల రూపాయలను రైతుబంధు కింద పట్టాదారులకు పంపిణీ చేసింది. ఇప్పటివరకు రైతుబంధు పథకాన్ని 10 దఫాలుగా గత ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి 73,81,704 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది. అంటే దాదాపు గత రాష్ట్ర బడ్జెట్లో రైతుబంధు పథకం కింద ఒక సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలను కేటాయించింది. గత వానాకాలం సీజన్‌లో 7624.74 కోట్ల రూపాయలు రైతుబంధు కింద పంపిణీ చేసింది. అంటే ఒక కోటి 52 లక్షల ఎకరాలకు పంపిణీ చేసినట్లు లెక్క. సుమారు ప్రతి యాసంగికి, వానాకాలానికి కేవలం ఆరు లక్షల ఎకరాల సాగుభూమి పెరిగింది అన్నమాట. కానీ వాస్తవానికి వానాకాలంలో సుమారు ఒక కోటి 35 లక్షల ఎకరాల భూమిని సాగు చేస్తే అందులో సగం మాత్రమే యాసంగిలోసాగు చేస్తారు. అంటే దాదాపు సగం భూమికి సాగు చేయకుండా రైతుబంధు ఇస్తున్నారు. సుమారు 3,750 కోట్ల రూపాయల ప్రతి యాసంగి సీజన్లో కోల్పోతున్నాం. వానాకాలంలో కూడా దాదాపుగా ఒక కోటి 30లక్షల ఎకరాల భూమిని మాత్రమే సాగు చేస్తున్నారు. అంటే దాదాపుగా 33లక్షల ఎకరాల సాగు చేయని భూమికి కూడా రైతుబంధును అంటే సుమారు 3,300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు ఆకాశాన్ని అంటాయి. లక్షల ఎకరాలను పట్టణ ప్రాంత వాసులు కొనుక్కొని చుట్టూ కాంపౌండ్ వాలు పెట్టుకొని అందులో పంటలు పండించకుండా, బంజరు భూములకు కూడా రైతుబంధు తీసుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అదే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరు మీద సంవత్సరానికి లక్ష ఎకరాలు వ్యవసాయభూమి వ్యవసాయ తరపున మారుతుంది. ఆ భూములను ఫ్లాట్ల రూపంలో అమ్మి కూడా రైతుబంధును పొందుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత భూములు పట్టణ ప్రాంతానికి చెందిన ధనవంతులు కొనుగోలు చేస్తున్నారు. ఇందు



లో పెద్ద పెద్ద వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు (గతంలో ఒక మాజీ మంత్రి ఒకసభలో మాట్లాడుతూ నాకు 600 ఎకరాల భూమి ఉంది అని సభాముఖంగా ప్రకటించాడు. ఒక పార్టీ అని కాదు అన్ని పార్టీల నాయకులకు వందల ఎకరాల భూములు ఉన్నాయి. వీరందరూ కూడా రైతుబంధును పొందుతున్నారు) ఐఎఎస్, ఐపిఎస్ ఉన్నతాధికారులు, సినీ ప్రముఖులు, ఇన్‌కమ్ ట్యాక్స్ కడుతున్న వ్యాపారస్తులు కూడా రైతుల రూపంలో రైతుబంధు తీసుకున్నవారిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఐదువేల ఎకరాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నియమించింది. వీరి ద్వారా పంటలు సాగు చేస్తున్న భూమిని సర్వే చేపించి రైతుబంధు ఇస్తే బాగుంటుందని అదే విధంగా 10 ఎకరాల లోపు వాస్తవ సాగుదారులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులలో రైతుసంఘాల చర్చజరుగుతుంది. ఐదు ఎకరాల నుండి 10ఎకరాల లోపు భూమి విస్తీర్ణం 30,94, 854.59, పట్టదారుల సంఖ్య 4,65,298 మంది. 10 ఎకరాల నుండి 20 ఎకరాలలోపు ఉన్న విస్తీర్ణం 11,09,304. 63. పట్టాదారుల సంఖ్య 84.606 అదే విధంగా 20 ఎకరాలపైన ఉన్న భూవిస్తీర్ణం 3,87,864.26 పట్టాదారుల సంఖ్య 14,046 ( పై వివరాలు 2020 శాసనమండలిలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వెల్లడించారు) ఐదు ఎకరాలలోపు ఉన్న పట్టదారులకు 'రైతు భరోసా' ఇస్తే సంవత్సరానికి సుమారు 2300 కోట్ల రూపాయలు మిగులుతాయి. లేదా 10ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే ఇస్తే సుమారు ప్రతిసంవత్సరం (15 లక్షల ఎకరాల డబ్బుల) సుమారు 750 కోట్ల రూపాయల మిగులుతాయి. కేవలం యాసంగి, వానాకాలం సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతుబంధు ఇస్తే దాదాపు నాలుగువేల నుండి 4,500కోట్ల రూపాయలు మిగులుతాయి. పై విషయాలన్నీ రాష్ట్రప్రభుత్వానికి తెలియని అంశాలుకావు. ఒకసారి ఆలోచించవలసిందిగా రాష్ట్ర రైతాంగం విజ్ఞప్తి చేస్తుంది. రైతు భరోసా పథకాన్ని సవరించి నిజమైన సాగుదారులకు మాత్రమే పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 15వేల చొప్పున అందించగలిగితే అటు కౌలు రైతులకు ఇటు వాస్తవ సాగుదారులకు ఉపయోగకరంగా ఉండడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంపైన ఆర్థికపరమైన భారం తగ్గుతుంది. ఈ పథకం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు నయా భూస్వాములకు రాష్ట్ర ఖజానాను దోచిపెట్టే స్కీముగా మారిపోతుందని రైతులు, రైతు సంఘాలు ప్రతిపక్షాలు అంటున్నాయి. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వారికి గత రైతుబంధుతో ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ముఖ్యంగా పట్టణాలలో నగరాల్లో నివసించే పట్టేదారు కౌలుకు ఇస్తే ఒక ఎకరాకు 20వేల చొప్పున కౌలుదారు ఇస్తాడు. అదే విధంగా రైతు భరోసా 15వేల రూపాయలు అంటే ఒక సంవత్సరానికి ఒక ఎకరానికి 35వేల రూపాయలు లబ్ధి పొందుతారు. రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారుల కు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు. ♦

## తెలుగు వెలగాలి..

దేశభాషలందు తెలుగులెస్స.. కన్నడ ప్రభువైన శ్రీకృష్ణదేవరాయలు ఆరు శతాబ్దాల క్రితం తెలుగు భాషకు అగ్రాసనం ఇస్తూ అన్నమాటలివి. నాటి నుంచి నేటి వరకు తెలుగు భాష గురించి మాట్లాడే ఏ వేదిక మీద చూసినా మొదటగా వినిపించే మాటలు కూడా ఇవే. కొత్త సంవత్సరం మొదలు కాగానే 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగిన రెండవ అంతర్జాతీయ మహాసభలలో కూడా అడుగడుగునా, ప్రతినోటా ఇవేమాటలు ప్రతిధ్వనించాయి. గోదావరీ తీరం, రాజరాజనరేంద్రుని రాజధానిలో మూడు రోజులు ఎంతో అట్టహాసంగా ఈ సభలు జరగడం అన్ని తెలుగు హృదయాలను ఎంతో పులకింప చేసిందంటే అతిశయోక్తికాదు. తెలుగు భాషలోని అన్ని ప్రక్రియలను ప్రదర్శించేలా ఈ సభలు జరగడం ఒక విశేషమైతే, తెలుగు నుడికారానికి గుడికట్టేలా సాహిత్య సమావేశాలు జరగడం మరో విశేషం.తెలుగు సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరం లో ఇంతటి భారీ స్థాయిలో తెలుగుసభలు జరగడం ఇదే మొదటిసారి అయినా,ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అనితర సాధ్యంగా జరగడం చెప్పుకోదగిన మరో విశేషం.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలోని కొన్ని వందల మంది భాషాప్రతినిధులు,పండితులు,కవులు, కళాకారులు, ఆధ్యాత్మిక వేత్తలు ఈ సభలకు హాజరై తమ వాణిని వినిపించారు.పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, తెలుగు రాష్ట్రాల మంత్రులు, న్యాయమూర్తులు కూడా పాల్గొని తమ సందేశాలు వినిపించారు. ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శనలు, అలరించిన తెలుగురుచులు సరేసరి. కానీ తెలుగుకు ఇలాంటి సభలలో కనిపించే ఆదరణ వాటి వెలుపల ప్రభుత్వ సంస్థలలో గాని, విద్యా సంస్థలలోగాని ఎంత కనిపిస్తున్నదన్నదే సందేహం. గతం లోను కొన్నిసార్లు ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా ఉన్న హైదరాబాద్‌లో 1975లో మొదటిసారి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఈ సభల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఒక తపాల బిళ్లను కూడా విడుదల చేసింది. అప్పట్లో ఆ సభలు భాషాపరంగా, సంస్కృతి పరంగా ఎంతో ప్రభావితం చేశాయి. తర్వాత 1981 వరకు మళ్లీ అటువంటి సభల ఊసేలేదు. రెండవ ప్రపంచ తెలుగు సభలు ఆ సంవత్సరంలో జరిగిన తర్వాత మళ్లీ 1990 దాకా పెద్ద విరామం. ఆ తర్వాత నాల్గవ సభలు 2012లో గాని మళ్లీ జరగలేదు. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' అనే తెలుగు స్ఫూర్తిని చాటే అద్భుతమైన గీతం మొదటిసారి మొదటి సభలలోనే వినిపించింది. తెలుగు గడ్డపై జరిగిన ఆ సభల తర్వాత రెండో సభలు కౌలాలంపూర్‌లోను, మూడవ సభలు మారిషస్‌లోను జరగడంతో తెలుగు భాషాభిమానులకు ఆ వార్తలు తెలిసాయి తప్ప, వాటిలో పాల్గొన్న వారు అతి తక్కువ. ఆ తర్వాత నాల్గవ సభలు తిరుపతిలోను, ఐదవ సభలు 2017లో మళ్లీ హైదరాబాద్‌లోను జరిగాయి. ఆ తర్వాత మళ్లీ కదలిక తగ్గింది. ఆ దశలో ఆంధ్ర సారస్వత పరిషత్ 'అంతర్జాతీయ తెలుగు మహాసభలు' పేరుతో 2022లో భీమవరంలోను, తర్వా త రెండేళ్లకు ఇప్పుడు రాజమహేంద్రవరంలోను నిర్వహించింది. ప్రభుత్వం గాని, పరిషత్ వంటి భారీ సంస్థలు గాని ఇంత విరామంతో నిర్వహించడం వల్ల ఆ వేదికలపై చేసే తీర్మానాలు గాని, తీసుకొనే నిర్ణయాలు గాని ఆ సభల వరకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం వినబడుతోంది. అధికారభాషా సంఘం చట్టం 1966లోనే రూపొందించినా 1974లోగాని తెలుగు అధికార భాషా సంఘం అనేది ఏర్పాటు కాలేదు. తెలుగు భాషాభివృద్ధి కోసమే ఏర్పడిన ఈ సంస్థ కొంత కృషి చేసినట్లు కనిపించినా, ప్రభుత్వ కార్యాలయాలలో వినిపించే, కనిపించే తెలుగు 30 శాతం కంటె ఉండదేమో! ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం గాని, సారస్వత పరిషత్ వంటి సంస్థలు గాని నిర్ణీత కాలానికి ఒకసారి తప్పనిసరిగా ప్రపంచ స్థాయి సభలు నిర్వహిస్తేనే ఏదైనా ప్రయోజనం కనిపించవచ్చు. అంతేకాదు, ఆ సభలలో చేసిన తీర్మానాలు, నిర్ణయాలు ప్రభుత్వపరంగా గాని,ఇతర సాంస్కృతిక సంస్థలతో కలిసి గాని అమలుజరిగే బాధ్యత కూడా తీసుకోవాలి. ప్రతి ప్రధాన పట్టణం, నగరాల్లో ఈ సభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యార్థులందరు ప్రాథమిక దశ నుంచి తెలుగు తప్పనిసరిగా చదివేట్లు చర్యలు తీసుకొంటేనే భాష పదికాలాల పాటు వర్ధిల్లుతుంది. యునెస్కో చెప్పినట్లు అంతరించిపోయే భాషల్లోకి తెలుగు చేరకుండా ఉండాలంటే ప్రతి అడుగులోను తెలుగు నుడికారం వినిపించేలా రెండు తెలుగుప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే సభలు జరపడంవల్ల తగిన ప్రయోజనం సిద్ధిస్తుంది. రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అద్వితీయంగా జరిగిన మాట నిజమేఅయినా, సారస్వత పరిషత్ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలలో సభలునిర్వహించడానికి ప్రయత్నిస్తే తెలుగు వెలుగులు దశదిశలా ప్రసరిస్తాయి. ప్రాచీన తెలుగు కళారూపాలను పునరుద్ధరించడం, ప్రజలలో వ్యాప్తి చెందేలా చర్యలు తీసుకోవడం కూడా అవసరం.ఇందుకు ప్రభుత్వం కూడా పూనుకోవాలి.ఇతర దేశాలలోని తెలుగువారుకూడా మాతృభాషను మరువకుండా యధాశక్తి కృషి చేయడం అవసరం.కొంత కృషి జరుగుతోంది. ఇంకా జరగాలి. అన్నిటికంటె, ఎన్ని భాషలు నేర్చుకున్నా తెలుగు వారందరు తల్లిభాషలోనే మాట్లాడు తామనే ప్రతిజ్ఞ చేయాలి. తెలుగు మరింతగా వికసించాలంటే అదే ప్రధానం.

> విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దే అసలైన విద్య.



రవీంద్రనాథ్ ఠాగూర్

> సంస్కారం సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



జాన్సన్

## ప్రజావాక్కు



### ఒక్కసారి ఆలోచించండి!

**ఉచిత** పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడం అటుంచి, వారి బతుకులు మరింత భారమవుతున్నాయి. ఈ పథకాలు వికలాంగులకు, వృద్ధులకు,పేద రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు, స్కూల్, కాలేజీల ఫీజులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఏరాజకీయ నాయకుడు ప్రయత్నించడం లేదు. ఎంత సేపుతమ ఓటుబ్యాంకును పెంచుకోవడానికే ప్రయత్నిస్తున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశంలో ఎక్కడ చూసినా ఏదో ఒక సమస్య. ఆందోళన, అలజడి వీటి గురించి ఆలోచించని నాయకులు అధికారం కోసం ఉపన్యాసాలు మాత్రం ఇస్తుంటారు. ప్రజలకు కావలసింది ఉపన్యాసాలు కాదు. మనిషికి అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి వీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి. సాధ్యమైనంతవరకు నిత్యవసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### నీటి వృధాని అరికట్టాలి

**ప్రతిరోజు** ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరు పది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది.పండుగలు,పబ్బాల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది.గతకొన్ని సంవత్సరాలుగా అతివృష్టివర్షాలకుహైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులు ఇతర రిజర్వాయర్లోకి నీరు సమృద్ధిగా ఉండడం వలన నీటి మట్టం పెరిగిందని అందరికీ తెలిసిన విషయమే. ఫలితంగా నీటిమట్టం పెరిగి ఇళ్లల్లోని బోరుబావుల్లోనీరు సమృద్ధిగా ఉంటున్నది.గత టిఆర్‌ఎస్ ప్రభుత్వం జిహెచ్‌ఎంసి పరిధిలోని అందరికీ ఉచితంగా నెలకు 20వేల లీటర్ల నీరు సరఫరా పథకం ప్రవేశపెట్టింది.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

### టెస్టులు నిర్వహించాలి

**కేరళలో** కరోనావైరస్ కొత్త సబ్‌వేరియంట్ జెఎన్-1 కేసులు వెలుగు చూశాయి. భారత్‌సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్‌ని గుర్తించినట్లు కేంద్రఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి. కొత్త కేసులపై నిఘా ఉంచాలి.ఆర్‌టిసీఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలి. అందులో జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ప్రజలు గుణపాఠం చెప్పినా..

**రాష్ట్రవిభజన** జరిగిన తొమ్మిది సంవత్సరాల తరువాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. వచ్చిన వెంటనే పేద ప్రజలకు సేవ చేయడంలో వేగాన్ని కనబరిచింది. రెండు గ్యారంటీలను అమలు చేసింది. మిగిలిన గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులను సేకరించింది. వారంరోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంది. అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడానికి కృషిచేస్తుంది. అందుకు వందరోజుల సమయం ఉంది.అయితే బిఆర్‌ఎస్,బిజెపిలు ఇప్పటికిప్పుడు ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరాలంటున్నారు. ఈగ్యారంటీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదేపనిగా విమర్శిస్తున్నారు. అవును మరి అలాచేయకపోతే అవి ప్రతిపక్షలెందుకు అవుతాయి.

-మిథునం, హైదరాబాద్

### అందరూ ఆచరించాలి

అయోధ్య శ్రీరామజన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో 22జనవరి 2024వ తేదీన నూతన విగ్రహప్రాణప్రతిష్ఠ గావింపబడుతున్నందుకు ప్రపంచంలోని శ్రీరామ భక్తులే కాదు ప్రతి హిందువు ఎంతోసంతోషిస్తున్నాడు. ఆనాడు ప్రతి ఊర్లోని దేవాలయంలో భజనలు,కీర్తనలు, హారతులు, పూజలు చేసుకోవాలని, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయాలని, భక్తితో నిండిన హృదయాలతో ఆ దినమంతా గడపాలని కొందరు భక్తులు సూచించారు. తు.చ తప్పకుండా ఆచరిస్తే యావత్ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానాన్ని చేరుకోదా?

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురంజిల్లా

### అర్హత ఉన్నవారికి ఉద్యోగాలివ్వాలి

**ఆంధ్రప్రదేశ** రాష్ట్రంలో డిఎస్సీ 98అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలివ్వాలని కోరుతూ పలువురు అభ్యర్థులు అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందచేశారు. ఎన్నిసార్లు వినతులిచ్చినా ప్రయోజనం లేకపోయింది. గతంలో డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారికి 4,072 మందికి మినిమమ్ టైమ్‌స్కేల్ ఉద్యోగాలు ఇచ్చారు.అయితే డిఎస్సీ 98లో అర్హతకలిగిన వారు మరో2,363 మంది ఉన్నారు. గతంలో రిజర్వేషన్లు పాటించకుండా మెరిట్ ప్రాతిపదికన అధికశాతం ఒసి అభ్యర్థులకు మాత్రమే కేటాయించారు. దీనివల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'వికసిత భారత్' ప్రజల ఆకాంక్ష

డాక్టర్ తిరునహరి శేషు

స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77 సంవత్సరాలలో భారత దేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశంగా పిలవటానికి అలవాటుపడిపోయినాం. కానీ ప్రపంచంలోనే ఆదర్శవంతమైన సంస్కృతి సంప్రదాయాలు సుదీర్ఘమైన నాగరికత అతిపెద్ద ప్రజాస్వామ్య మార్కెట్ వ్యవస్థగల భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం తన సంకల్పంగా తీసుకొని రాబోయే 25 సంవత్సరాలు అంటే 2047 నాటికి వికసిత భారత్ స్వప్నం సహకారం కావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. 143కోట్ల జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల భారతదేశంలో మానవ సహజ వనరుల లభ్యత పుష్కలంగా ఉన్నా భారతదేశం ఎందుకు ఆశించిన స్థాయిలో అభివృద్ధివైపు పయనించలేదనే సందేహాలు, దశాబ్దాలుగా వ్యక్తం అవుతూనే ఉన్నాయి. చర్చ జరుగుతూనే ఉన్నది. భారత ఆర్థికవ్యవస్థ ఒక దశాబ్ద కాలంలో పదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థవైపు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో దేశ ప్రజలకివికసిత భారత్‌పై నమ్మకాలు కలుగుతున్నాయి. 2030 నాటికి జర్మనీ జపాన్‌లను అధిగమించి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆసియా పసిఫిక్ రీజియన్‌లో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని భారత్ వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంది. కరోనా ఆర్థిక తిరోగమనం లాంటి విపత్కర పరిస్థితులను అధిగమించి ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలబడింది. కాబట్టి 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి నీతి ఆయోగ్ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు ట్రిలియన్ డాలర్ల భారత ఆర్థిక వ్యవస్థను 2030 నాటికి 6.7 2040 నాటికి 16.1, 2047 నాటికి 29 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలని భారత ప్రభుత్వం ఆశిస్తుంది. సమ్మిళిత వృద్ధి సామాజిక ప్రగతి పర్యావరణంతో కూడిన సుస్థిరాభివృద్ధి సుపరిపాలనతో ఎనిమిదినుండి తొమ్మిదిశాతం వార్షిక వృద్ధిరేటుని సాధించగలిగితే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవటం అసాధ్యమేమి కాదని ప్రభుత్వం భావిస్తుంది.వికసిత భారత్ సహకారాన్ని చేరుకోవాలంటే దేశంలో గత శక్తి ప్రణాళిక ద్వారా



బలమైన అవస్థాపన నిర్మాణంతోపాటు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంలో నూతనఆవిష్కరణలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగటం తద్వారా వ్యవసాయ తయారీ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం ప్రస్తుతం ఉన్న తన నాలుగుశాతం వాటాను 10 శాతానికి పెంచుకోవడం తోపాటు దేశ ప్రగతికి అవరోధాలుగా నిలబడుతున్న నిరుద్యోగం పేదరికం ధరలపెరుగుదల రూపాయి విలువ పతనం అసమానతలను అదుపు చేయగలగాలి. 25 సంవత్సరాల దీర్ఘకాలిక లక్ష్యంతో వీటిని సాధించడం అసాధ్యం ఏమీ కాదు. భారత్ విశ్వగురువుగా ప్రపంచంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అడుగులు వేయడానికి కొవిడ్ లాంటి సంక్షోభ సమయంలో ఆర్థిక మాంద్య సమయంలో భారత్ వ్యవహరించిన తీరు రష్యా,ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఇజ్రాయిల్ హమాస్‌పై దాడులు చేసిన సమయంలో భారత్ అవలంబిస్తున్న తటస్థ విధానం ప్రపంచ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల వలన ప్రపంచ వాణిజ్యంలో ఎదుగుదల సహాయపడిందనే చెప్పాలి. భారతదేశం మిడిల్ ఇన్‌కంట్రాప్ నుండి బయటపడి డిజిటల్ ఎకానమీకి ప్రాధాన్యతనిస్తూ దేశంలో ఉన్న 40 శాతం యువశక్తిని ఉత్పాదకంగా ఉపయోగించుకోగలిగితే భారత్ తన లక్ష్యాన్ని సాధించే అవకాశం లేకపోలేదు.భారతదేశం అవలంబిస్తున్న విదేశాంగ విధానం కూడా ప్రపంచంలో భారత దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత బలంగా నిలబెడుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో అమెరికా, ఫ్రాన్స్,జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్ యూఎఈలు భారత్‌కి వ్యూహాత్మకమైన వ్యాపార భాగస్వాములుగా మారిన తరుణంలో అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్‌కి కలిసొస్తోందననే చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా భారత వ్యతిరేక శక్తులుగా చైనా, పాక్‌లే మిగిలిపోయాయి.భారత్ వ్యూహాత్మకంగా ఎదుగుతుందని ప్రపంచ ఆర్థికవ్యవస్థలో క్రియాశీలకంగా మారిందని చైనా స్టేట్ మీడియా ఏజెన్సీ అయిన గ్లోబల్ టైమ్స్ భారత ప్రగతిపై కథనాన్ని ప్రచురించిందంటే భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతిపథం వైపుకి వడివడిగా అడుగులువేస్తుందని చైనా కూడా ఒప్పుకున్నట్లుగానే భావించాలి. విజన్ ఇండియా 2047 కి భారత్ చేరుకోవాలంటే బలమైన రాజకీయ సంకల్పం ప్రజల సహకారం కూడా కావాలి.ప్రజలలో సాధించాలనే తపన (డిజైర్ టు డెవలప్) ఉండటంవల్లనే పాశ్చాత్యదేశాలు ప్రగతి పథంవైపు పయనించాయని ఆర్థికవేత్త హెగెన్ అభిప్రాయబడినారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్ష ప్రభుత్వం సంకల్పంనెరవేరాలని భారత దేశం దాల్ సరస్సులో వికసించిన కమలం లాగా వికసించాలని ఆశిద్దాం. ♦

# ఇండో-ఇజ్రాయెల్ సంబంధాలు బలపడేనా?

డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రతిష్ట విస్తరించింది. రాబోయే ప్రపంచ దేశాల సంబంధాలన్నీ ఆసియా ఖండంలోనే నిర్ణయించబడతాయి. భారతదేశమేకాగా వివిధ దేశాల వాణిజ్యం, వ్యాపారం ఆర్థికం సంబంధాలన్నింటికి పరిష్కార నిర్ణయాలను తీర్చుటలో ముందుంటదనేది వాస్తవం. ప్రపంచ దేశాలు శాంతి సమాధానం, నిరీక్షణలన్నియు నిర్ణయాలకు భారత్‌వైపు చూస్తున్నాయి. వివిధ రకాలైన అంతర్జాతీయ రవాణాలో ఏర్పడిన ప్రతిబంధకాల పరిష్కారం అది ఆయిల్ రవాణా, వస్తువుల చేరవేత, ఎగుమతులు, దిగుమతుల అంశాలు ఆటంకం లేకుండా జరుగుటకు ఆయా దేశాలు భారత్‌వైపు చూస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో విధించిన రిస్ట్రిక్షన్ గాని, ఇజ్రాయెలు-హమాస్ యుద్ధంలో ఎర్రసముద్రము-సూయజ్ కాలువ రవాణా వద్ద తూర్పు-పశ్చిమ దేశాల ఫ్రీ-రవాణాను నడిపించుటకు ఆయా దేశాలు చివరకు పశ్చిమ దేశాలు కూడా భారత్ మధ్యవర్తిత్వాన్ని కోరుకుంటూన్నాయి. యుద్ధం వలన నిలిచిపోయిన, ఆగిపోయిన నౌకాయానం పునరుద్ధరించుటలో భారత్‌ను సహాయం కోరుట ఆ భారత్‌పై పెట్టుకొన్న నమ్మకాన్ని సూచించుతున్నాయి. భారత్ సంభాషణ దౌత్యాన్ని విజయంను ప్రపంచం గుర్తించింది. ఎర్రసముద్రంలో వస్తురవాణ నౌకలను నిలిపివేయడం వలన ఇరువైపు దేశాలు ఇబ్బందులను ఎదుర్కొవటమేకాక ఆహార వస్తువు కొరతను ఎదుర్కొంటున్నాయి. ఆ విషయాలలో భారత్‌ను మధ్యవర్తిత్వాన్ని వహించి డెడ్‌లాక్‌ను తొలగించమని కోరుతున్నాయి. ఆసియా ఖండంలోని దేశాలలోనే రాబోయే ప్రపంచ దేశాల నడక నిర్ణయించబడతాయి. నేరా నీతిశాస్త్రజ్ఞున్ని హెన్స్ మార్గంలో మాటలు నెరవేరుట జరుగుతున్న ఆసియా దేశమైన రష్యాకాని మధ్యఆసియా దేశాల సమస్యలు కానీ ఇండో-చైనా సమస్యలన్నింటికి పరిష్కారాన్ని భారత్ చూపగలదని ఆశించుతున్నాయి. ఆ క్రమంలోనే ప్రపంచ దేశాలకు ఇజ్రాయేలు దేశం అంటే భయముంది. ఇజ్రాయెల్ దేశం అటు యుద్ధంలోనైన, పరిష్కార నిర్ణయాలు చేయుటలోనైన ఇజ్రాయేలు ఎప్పుడు ఓడిపోదు. అటులనే భారత్ కూడా వివిధ దేశాల మధ్య సమస్య పరిష్కరించుటలో భారత్ విఫలము కాలేదు. అందుకే ఎర్రసముద్రంలో నిలిచిపోయిన సరుకుల రవాణా ఓడల కదలికలను పునరుద్ధరించేందుకు సహకరించాలని భారత్‌ను కోరాయి. అందుకు భారత్ అంగీకరించిన ప్రధాని మోడీ నాయకత్వంలోయుద్ధనౌకను పంపి ఆడెడ్‌లాక్‌ను తొలగించాలంటే భారత్ శక్తిని ప్రపంచ దౌత్యంలో ఎంతపెంచుకోంది అర్థం చేసుకొనవచ్చు. ఇజ్రాయేల్ దేశ పాలకులు యూదులు అన్నింటికి సమర్థులు వారిపై జరిగిన హమాస్ దాడిని తిప్పి కొట్టడంలో హమాస్,హిజ్బుల్లా ఉగ్రవాదులను అణచివేయుటతో చాకచక్యంగా వ్యవహరించుట ఇజ్రాయెల్‌ని మాతృత్వదేశంతో భారత్ ప్రధాని ఆధర్యంలో ఎన్నోనూతన చొరవ తీసుకొన్నాయి. విజయవంతంగా నడుస్తున్నాయి.ప్రధాని మోడీ, ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు మధ్య పరస్పర అవగాహన, సంబంధాలు ఉగ్రవాదులను అరికట్టుటలో ఎంతగాను ఉపయోగపడుతున్నాయి. ప్రధాని మోడీ ఉగ్రవాదనిర్మూలన ప్రతిపాదలు అటు అమెరికా, ఐక్యరాజ్య సమితి అన్నిదేశాలు కూడా అంగీకరించే దిశగా పనిచేస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు ఇజ్రాయెల్ చుట్టు ఉన్న ఉగ్రవాద సంస్థలు హమాస్,హుజ్బుల్లాలు,జాషే మహ్మద్, తాలిబన్, ఐఎఎస్‌ఇలుకు లింకులున్నాయి అందువలనే ఈ ఉగ్రవాద సంస్థలు ముఖ్యంగా హమాస్‌ను ఇజ్రాయెల్‌లకు రాబోయే కాలంలో కూడా తనపై దాడులు చేయకుండా నాశనం చేయాలని ఇజ్రాయెల్ ఐ.డి.ఎఫ్. ఇజ్రాయేలు డిఫెన్స్ సర్వీసెస్‌టార్గెట్ పెట్టుకొన్నాయి. అందుకు మోస్సాద్ అంతర్జాతీయ ఒపీనియ కూడగడుతుంది. హమాస్‌కు అరబ్బు దేశాలు సహయపడి టన్నెల్ మార్గాలునిర్మించి దాని ద్వారా ఇజ్రాయెల్ దేశమే లేకుండా చేయాలని హమాస్ ఉద్దేశం. అందుకు ప్రోత్సాహం రష్యా ఆయుధాలలో ఇరాన్‌కు తోడ్పుతుంది. భారత్ ఇజ్రాయెల్‌లో సాంకేతిక, కంప్యూటర్ సంబంధాలు పెట్టుకుని ఆ టెక్నాజీ సహాయంతోనే పెగానిస్ మిస్స్, ఆయుధ సామాగ్రితో తనను తాను ఉగ్రవాదం నుంచి దూరం చేసేందుకు ప్రధాన మంత్రి సలహాదారు అజీత్ రావత్ ఇజ్రాయెల్‌ను దర్శించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విదేశీ గడ్డపై కుట్ర కూడా అణచివేయులకు ప్రణాళికబద్ధంగాపోతుంది.ముఖ్యంగా ఖలిస్తాన్ ప్రత్యేకవాదులు నాలుగు దశాబ్దాల తరువాత తిరిగి వేచి ఇండియాను దెబ్బతీసున్నారు. ముఖ్యంగా ఇండియా పరువు విదేశీ గడ్డపై పాడుచేయుటకుపొంచి ఉన్నాయి. వాటిని తరిమికొట్టాలి. భారత్ విధానాలు గతంలో వలె ఆచితూచి వేయడం కాదు. నిర్ణయాలు త్వరతగతిన తీసుకొని కౌంటర్ ఇచ్చుతున్నది. ఇజ్రాయెల్ డిఫెన్సన టెక్నాలజీని పొందుకోడానికి టెల్‌అవీవ్‌తో ఒప్పందాలను రెండు దేశాలు కుదుర్చుకున్నాయి. భారత ప్రధాని ఆహ్వానంతో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు వారి బృందం 2022 రిపబ్లిక్ డేకి ఇండియా వచ్చారు. ప్రధాని రాకతో భారత్ ఇజ్రాయెలీల మధ్య వ్యవసాయా రిసెర్చ్ - డెవలప్‌మెంట్‌పై పలు ఒప్పందాలు కుదిరాయి.డిఫెన్స్, ఎలక్ట్రానిక్ రంగంలోకూడా రెండు దేశాల మధ్య ఆయుధ టెక్నాలజీ మార్పులు జరిగాయి. అంతకు ముందు 2014-15 నుంచి ఇజ్రాయెలు సాంకేతిక రంగంలో సూక్ష్మ సాంకేతిక, ఒప్పందాలు, టెలికమ్ సెక్టార్‌లో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. రక్షణ మంత్రి 2014-15లో ఇజ్రాయెల్ సందర్శించి పలు పెట్టుబడి ఇక్విప్‌మెంట్ సరఫరా మనకు తగిన సమయాలలో మద్దతుగా నిలబడి తమ సేవలు దేశ రక్షణకు ఉపయోగించాలి. అదే రీతి ఇజ్రాయెల్ ప్రధానితన శక్తిని ఉగ్రవాదాన్ని ఆసియా ఆ దేశాలలో అరికట్టాలని ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ప్రధాని మోడీ 2022 చివరలో టెల్‌ఆవీవ్ సందర్శించి ఆ దేశంలో ఒప్పందాలు చేసుకొన్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు ఖండించాయి. ఇలాంటి సంఘటన జరుగకుండా ఇజ్రాయెల్‌కు మద్దతులో ఇండియా హద్దులలో నిఘానుపెంచింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతోమొదట ఇజ్రాయెలు(దాడులకు గురైన దేశం)కు మద్దతు ప్రకటించి ఆ తరువాత ఉపసంహరించుకొని పాలస్తీయులకు మద్దతుని మార్చుకుంది. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంను అన్నిదేశాలు ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య యుద్ధం ముగింపును కోరుకుంటుంది.ఏది ఏమైనా భారత్ ప్రధాని మోడీ నాయకత్వాన ఇజ్రాయెల్‌లో సంబంధాలు బలపడ్డాయి. ♦

# అయోధ్య ఆహ్వానాన్ని తిరస్కరించిన కాంగ్రెస్

## బిజెపి, ఆరెస్సెస్‌పై మండిపడిన నేతలు





**న్యూఢిల్లీ, జనవరి 10:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి వెళ్లాలా వద్దా అని డైలమాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చివరికి తేల్చేసింది. రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి వెళ్లేది లేదని స్పష్టం చేసింది. ఈ అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని బిజెపి, ఆరెస్సెస్‌లు తమ సొంత కార్యక్రమంగా భావిస్తున్నారని మండిపడింది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ దేశంలోని ప్రముఖులు, రాజకీయ నేతలు, సాధువులు, క్రీడాకారులు, సినీ హీరోహీరోయిన్లు సహా 7 వేల మందికి ఆహ్వానాలు పంపించింది. అయితే అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేతలకు కూడా ఆ ఆహ్వాన పత్రికలను అందించింది. ఈ నేపథ్యంలోనే రామమందిర ప్రారంభోత్సావానికి హాజరు కావడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. అయోధ్యలో జనవరి 22వ తేదీన రామమందిర ప్రారంభోత్సవానికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గేతో పాటు ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్‌రంజన్ చౌదరిలకు ఆహ్వానం అందించింది. అయితే వీరు రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలా వద్దా అనే విషయంపై ఇన్ని రోజులు తర్జన భర్జన పడ్డారు. తాజాగా ఆ పార్టీ ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. ఈ సందర్భంగా బిజెపి, ఆరెస్సెస్‌లపై తీవ్ర విమర్శలు చేసింది.

బిజెపి, దాని రాజకీయ గురువు అయిన ఆరెస్సెస్ అయోధ్య రామమందిర ప్రారంభోత్సావాన్ని ఒక రాజకీయ ప్రాజెక్టుగా చూస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇక ఈ రామాలయ ప్రారంభోత్సవం బిజెపి, ఆరెస్సెస్ ఈవెంట్ అని హస్తం పార్టీ అభివర్ణించింది. ఈసందర్భంగా అయోధ్య ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్న మల్లిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరి ముగ్గురు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావడాన్ని తిరస్కరించినట్లు హస్తం పార్టీ తెలిపింది. మన దేశంలో మతం అనేది వ్యక్తిగత విషయమని, కానీ ఆరెస్సెస్, బిజెపిలు చాలా కాలంగా అయోధ్యలోని రామాలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా మార్చేశాయని దుయ్యబట్టింది. ఇంకా పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకోని అయోధ్య రామమందిరాన్ని ప్రారంభించి దాని నుంచి రాజకీయంగా లబ్ధిపొందాలని బిజెపి చూస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మండిపడ్డారు. 2019 సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి శ్రీరాముడిని పూజించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను గౌరవిస్తూ మలిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరిలు స్పష్టంగా ఆరెస్సెస్, బిజెపి ఈవెంట్ ఆహ్వానాన్ని తిరస్కరించారని తెలిపారు.



## కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు

**న్యూఢిల్లీ, జనవరి 10:** వన్‌నేషన్‌వన్ ఎలక్షన్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్యానెల్‌కు ప్రజలనుంచి ఐదువేలకుపైగా సూచనలు అందినట్లు ప్రకటించారు. ఏకకాలంలో అన్ని ఎన్నికలు నిర్వహణకు సంబంధించి కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంది. అందుకోసం రాష్ట్రాలవారీగాకూడా ప్రజాభిప్రాయసేకరణచేసిన కమిటీకి ప్రస్తుతం ఐదువేలకుపైగా సిఫారసులు అందినట్లు తేలింది. ఈనెల 15వ తేదీవరకూ అందిన సిఫారసులను మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటామని కోవింద్‌కమిటీ వెల్లడించింది.

గత ఏడాది సెప్టెంబరులో రూపొందించిన ఈ కమిటీ ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అభిప్రాయసేకరణ జరుపుతోంది. ఇప్పటికే రాజకీయ పార్టీలకు కూడా లేఖలురాసింది. పరస్పరం అంగీకారయోగ్యమైన తేదీన సమావేశం నిర్వహించేందుకు లేఖరాసినట్లు కమిటీ ప్రకటించింది. స్పందనరాకపోవడంతోమరోసారి లేఖరాసింది. మొత్తం ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్రపార్టీలు, ఏడు రిజిస్టరు అయిన గుర్తింపులేని పార్టీలకు కూడా లేఖలు రాసినట్లు తేలింది. ఇప్పటి వరకూ లాకమిషన్ సిఫారసులు,అభిప్రాయాలను మాత్రమే తీసుకున్న కమిటీ మరోసారి లాకమిషన్‌ను హాజరుకావాలని కోరింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు కమిటీ అధ్యయనంచేస్తోంది. రాజ్యాంగంలోని వెసులుబాటును ఆసరా చేసుకోవడంతోపాటు చట్టపరమైన ఉన్న సదుపాయాలను కూడా ఇందుకోసం వినియోగించి అవసరమైతే రాజ్యాంగ సవరణకు నిర్దిష్టమైన సవరణలుచేసేందుకు స్పష్టమైన హామీలు ఇవ్వాలని కేంద్రం కోరింది. ప్రజల ప్రాతినిధ్య చట్టం 1950, ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం కూడా ఇందుకు వెసులుబాట్లను పరిశీలిస్తోంది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు రాజ్యాంగ సవరణ అనేది ఏరూపంలో ఏవిధానంలో చేయాలో అన్నది స్పష్టంగాసూచించాలని కమిటీ లాకమిషన్‌ను కోరింది.

# ప్రాణం తీసిన బొగ్గుల కుంపటి

## కుటుంబంలో ఐదుగురు చిన్నారుల దుర్మరణం!



**లక్నో, జనవరి 10:** మన జీవితంలో కొన్ని సంఘటనలు మనం అనుకోకుండా యాదృచ్ఛికంగా జరిగిపోతాయి. కొన్ని మంచి జ్ఞాపకాలను మిలిగిస్తే కొన్ని భరించలేని బాధకు దుఃఖానికి కారణం అవుతాయి. ఒక బొగ్గుల కంపెనీ ఐదురుగు ప్రాణాలు తీస్తుందని ఊహించని కుటుంబం చేసిన పని ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఆ రోజంతా పిల్లలతో సంతోషంగా గడిపిన కుటుంబం ఊహకందని దారుణ విషాద ఘటనతో షాక్‌కు గురైంది. బొగ్గుల కుంపటి కాలయముడై ఐదుగురి చిన్నారుల ప్రాణాలకు యమపాశమైంది. అసలే చలికాలం కావడంతో ఎముకలు కొరికేస్తున్న చలిలో చలి బాధ నుంచి కాపాడుకోవడం కోసం ఒక కుటుంబం చేసిన పని అయిదుగురి ప్రాణాలను హరించింది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన దారుణ సంఘటన స్థానికులను కన్నీటి పర్యంతం చేసింది. చలి నుంచి ఉపశమనం కోసం ఇంట్లో ఏర్పాటు చేసుకున్న బొగ్గుల కుంపటి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చిన్నారుల ప్రాణాలను హరించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అమ్రోహా జిల్లాకు చెందిన కుటుంబం చలిని తట్టుకోలేక రాత్రి పడుకునే ముందు ఇంట్లో వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటిని ఏర్పాటు చేసుకుంది. ఇంటి తలుపులు, కిటికీలు మూసివేసి కుటుంబ సభ్యులంతా గాఢనిద్రలోకి మునిగిపోయారు. కాసేపటికీ బొగ్గుల కుంపటి నుంచి దట్టమైన పొగలు ఇల్లంతా వ్యాపించాయి. అసలు ఏం జరుగుతుందో అర్థం చేసుకుని ఇంటి తలుపు తీసి బయటకు వచ్చేలోపే ఇంట్లో పడుకుని నిద్ర పోతున్న ఐదుగురు చిన్నారులు ఊపిరాడక మృత్యువాత పడ్డారు. వేడిగా ఉండడం కోసం పెట్టుకున్న బొగ్గుల కుంపటి ఐదుగురి ప్రాణాలు హరించడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది.

ఐదుగురు చిన్నారులు నిద్రలోనే విగతజీవులుగా మారటం అక్కడి వారందరినీ ఆవేదనకు గురిచేసింది. చిన్న బొగ్గుల కుంపటి వల్ల జరిగిన దారుణ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా అయింది. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. అందుకే చలిగా ఉందని వేడి కోసం మంటలు వేసుకునేవారు, కుంపట్లు పెట్టుకునే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించబడింది.

# బిల్కిన్ బానో కేసు దోషుల్లో 9 మంది మిస్సింగ్



**గాంధీనగర్, జనవరి 10:** బిల్కిన్‌బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల హత్య కేసులో 11 మంది దోషుల శిక్షాకాలం తగ్గింపుని రద్దు చేస్తూ జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానీ, ఈ తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల్లో 9 మంది అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కేసులోని దోషులంతా దాహోద్ జిల్లాలోని రాంధిక్‌పుర్, సింగ్వాడ్ గ్రామాలకు చెందిన వారు. గోధ్రా అల్లర్ల నాటి వరకు బిల్కిస్ బానో కుటుంబం కూడా రాంధిక్‌పుర్‌లో నివసించేది. గత ఆదివారం వరకు వీరంతా ఊర్లోనే కనిపించినట్లు స్థానికులు తెలిపారు. సుప్రీంతీర్పు వెలువడ్డాక ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. వారం క్రితమే తమ కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు దోషుల్లో ఒకడైన గోవింద్‌నాయ్ తండ్రి మీడియాకు తెలిపారు. ఈ వార్తలపై దాహోద్ ఎస్పీ స్పందిస్తూ దోషుల లొంగుబాటుపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని వెల్లడిం చారు. అయితే వారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానించలేమని తెలిపారు. కొందరు తమ బంధువుల ఇళ్లకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. తమకు ఇంకా సుప్రీం కోర్టు తీర్పు కాపీ అందలేదన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల స్వగ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. 2002 గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది.

బిల్కిస్‌బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. అయిదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు దీన్ని సమర్థించింది. దోషులు 15 ఏళ్లు కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన కోర్టు గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబటింది. వారి విడుదల చెల్లదని తీర్పు వెలువరించింది.



## ఫీల్డింగ్‌చేస్తూ బాల్ తగిలి వెటరన్‌క్రికెటర్ మృతి

**ముంబయి, జనవరి 10:** మైదానంలో వెటరన్ క్రికెటర్ ఫీల్డింగ్‌చేస్తుండగా పక్కనే ఉన్న మరో పిచ్‌నుంచి బంతి ఎగిరివచ్చి తలను తాకడంతో ప్రాణాలుకోల్పోయాడు. ముంబయిలోని మాతుంగా దాద్కర్‌మైదానంలో జరిగిన ఈసంఘటన అందరినికలిచివేసింది. దార్‌పార్టీకాలనీ స్పోర్టింగ్‌క్లబ్ గ్రౌండ్‌లో జయేష్ సవాలా ఫీల్డింగ్‌చేస్తుండగా బంతి ఆతని చెవి వెనుకకు తగిలిందని అక్కడే ఉన్న పలువురు తెలిపారు. కిందపడిపోయిన ఆతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే జయేశ్‌చనిపోయాడని వైద్యులుప్రకటించారు. కుచి వీసా ఓస్వాల్ వికాస్ లెజెండ్ కప్‌లోభాగంగా 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్నవారికోసం టి20 టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. స్థలాభావంతో ఒకే మైదానంలో పక్కపక్కనే ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లు సాధారణంగా నిర్వహిస్తారు.

ఈ టోర్నీలోను అదేవిధంగా జరి గాయి. మ్యాచ్‌ల సమయంలో ఆటగాళ్లకు గాయాలయిన సందర్భాలున్నా ప్రాణాపాయం జరగడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనగా పోలీసులు కేసు నమోదుచేసారు. మృతదేహాన్ని స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకోసం తరలించారు. అయితే ఎటువంటి కుట్రలేదని పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

# ఎన్నికల షెడ్యూలుకు ముందే మోడీ సుడిగాలి పర్యటనలు




**న్యూఢిల్లీ, జనవరి 10:** రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ ఈసారి తన వ్యూహాలను మరింతపదునుపెడుతోంది. బిజెపికి ప్రధానమంత్రి ప్రచార అంబాసిడర్‌కావడంతో ఈసారి మొత్తం రాష్ట్రాలన్నింటినీ చుట్టివచ్చే ప్రణాళికను బిజెపి సిద్ధంచేసింది. ఇప్పటికే మోడీ, తమిళనాడు, లక్షద్వీప్, గుజరాత్, కేరళ రాష్ట్రాలు పర్యటించగా ఈనెల 13వ తేదీ మహారాష్ట్ర, బీహార్‌లలో పర్యటించనున్నారు. అలాగే 13వ తేదీ తర్వాత జార్ఖండ్‌లో కూడా పర్యటించేవిధంగా బిజెపి రూట్‌మ్యాప్ సిద్ధంచేస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, సదస్సులు సమావేశాలతోపాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా జరిగే సభల్లో మోడీ తన ఎన్నికల ప్రచారం కూడా నిర్వహిస్తారని తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఇపుడు బిజెపి ప్రణాళిక కూడా కార్యాచరణకు వస్తోంది. ఫిబ్రవరి ఐదో తేదీలోపు అన్ని రాష్ట్రాలను ఒక విడత తన పర్యటనలు పూర్తిచేయాలని మోడీ కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని చిన్నరాష్ట్రాలు కూడా ఆయన పర్యటనలో ఉన్నాయి. ఇటీవలే రాజస్థాన్‌ను కూడా పర్యటించారు. అక్కడ డిజిపి ఐజిపిల సదస్సులో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో చర్చలుజరిపారు. ఇకపై ఆయన జరిపే పర్యటనల్లో రోడ్‌షో లేదా బహిరంగసభలను కూడా నిర్వహించాలనిచూస్తున్నారు. ఇప్పటికే వైబ్రంట్ గుజరాత్ పేరిట జరుగుతున్న ఇన్వెస్టర్ల సదస్సులో గుజరాత్‌లో పాల్గొన్నారు. మహారాష్ట్ర పర్యటనలో ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను ప్రారంభిస్తారు. నాశిక్‌లో జాతీయ యువజనోత్సవాలను ప్రారంభిస్తారు. నాశిక్‌లోనే ఆయన రోడ్‌షో కూడా ఉంటుంది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్, బెట్టియా, బీహార్‌లలో కూడా 13వ తేదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 22వ తేదీ అయోధ్య పర్యటనలో రామమందిరంలో విగ్రహాప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొంటారు. పనిలోపనిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా ఈరాష్ట్రాల్లో పర్యటించి సంస్థాగత సమావేశాలు నిర్వహిస్తారు.

షా ఆరు రాష్ట్రాల్లో పర్యటన చేయనున్నారు. ఉత్తరాన ఉన్న జమ్మునుంచి మొదలుపెట్టి ఈశాన్యంలో ఉన్న మేఘాలయలోకూడా పర్యటిస్తారు. తొమ్మిదవ తేదీ జమ్ములో ఎన్నికల సన్నద్ధతపై చర్చలుజరుపుతారు. త్రిపురలో ఈనెల 11వ తేదీ, 12వ తేదీ గుజరాత్‌లోమూడురోజుల పర్యటనకు వస్తున్నారు. ఇక జనవరి 18వ తేదీ పంజాబ్, 19,20 తేదీల్లో అస్సాం మేఘాలయల్లో పర్యటిస్తారు.

# సిబిఐ, ఇడి, ఐటిలకు ఎలాంటి సమాచారం ఇవ్వొద్దు

## జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ ఆదేశాలు

**రాంచి, జనవరి 10:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇడి పదే పదే తనకు సమన్లు జారీ చేస్తున్న వేళ జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ సంచలన ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు ఎలాంటి సమాచారాన్ని అడిగినా ఇవ్వకూడదని జార్ఖండ్ ప్రభుత్వంలోని అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు అడిగే ప్రశ్నలను క్యాబినెట్ సెక్రటరీ లేదా విజిలెన్స్ శాఖకు రిపోర్ట్ చేయాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని జార్ఖండ్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. ఈ క్రమంలోనే జార్ఖండ్ సిఎం ప్రధాన కార్యదర్శి వందనాదడేల్ ఒక లేఖను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ఇచ్చే నోటీసులకు నేరుగా అధికారులు సమాధానం ఇవ్వరాదని, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ లేఖలో పేర్కొన్నారు. అలా ఇస్తే సమాచారం అసంపూర్ణంగా ఉండే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే యాంటీ కరప్షన్ బ్యూరో ఉందని ఆ ఏజెన్సీ తమ శాఖకు నేరుగా రిపోర్టు చేస్తుందని వందనా దడేల్ పేర్కొన్నారు.ఒకవేళ ఎవరైనా అధికారికి ఇడి, సిబిఐ, ఐటి నుంచి లేఖ వస్తే వాళ్లు తమ ఉన్నతాధికారులను సంప్రదించాలని ఆ లేఖలో వెల్లడించారు. అయితే ఇప్పటికే జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌కు ఇడి అధికారులు 7 సార్లు సమన్లు జారీ చేశారు. అయితే ఆ సమన్లను పట్టించుకోని హేమంత్ సోరెన్ విచారణకు హాజరు కాలేదు. జార్ఖండ్‌లో ప్రస్తుతం హేమంత్‌సోరెన్‌నేతృత్వంలోని జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్ పార్టీ మేజర్ భాగస్వామిగా కొనసాగుతోంది.



# నాసా మానవసహిత జాబిల్లి యాత్ర వాయిదా

## పెరిగ్రీన్ ఎఫెక్ట్

**వాషింగ్టన్, జనవరి 10:** దాదాపు 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి ల్యాండర్‌ను పంపాలని అమెరికా చేసిన ప్రయోగం విఫలమైన విషయం విదితమే. ఇంధన లీకేజీ కారణంగా పెరిగ్రిన్ వ్యోమనౌక ప్రయోగాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఈ వైఫల్యంతో నాసా భవిష్యత్తులో చేపట్టే జాబిల్లి యాత్రలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ యేడాదివివర్లో చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరిగేందుకు నలుగురు వ్యోమగాములను పంపాలని భావించిన నాసా, దాన్ని 2025కు వాయిదా వేసింది. ఈ యేడాది చివర్లో ఆర్టెమిస్-2 యాత్రను నిర్వహిస్తామని నాసాగతంలో ప్రకటించిన విషయం విదితమే.

ఇందులో నలుగురు వ్యోమగాములను జాబిల్లి ఉపరితలానికి 9వేల కిలోమీటర్ల దూరం లోని కక్ష్యలోకి పంపించనున్నారు. తాజా పరిణామాలతో ఈ ప్రయోగాన్ని వచ్చేయేడాది సెప్టెంబరుకు వాయిదా వేసినట్లు అమెరికా అంతరిక్ష సంస్థ తెలిపింది. 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి మనుషులను పంపించే ఆర్టెమిస్-3 యాత్ర 2026కు వాయిదా వేసింది. ఈ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములను చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి పంపించాలని నాసా సన్నాహాలు చేస్తోంది. ప్రైవేటు కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ అభివృద్ధిచేసిన పెరిగ్రిన్ ల్యాండర్‌ను గత సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి ప్రయోగించిన విషయం విదితమే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ఇంధనాన్ని కోల్పోవడం వల్లే ఈ సమస్య ఎదురైనట్లు గుర్తించిన శాస్త్రవేత్తలు ప్రయోగాన్ని విరమించుకున్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే ఆర్టెమిస్ యాత్రలకు నాసా ప్రైవేటు కంపెనీలపై ఆధారపడింది. తాజాగా విఫలమైన పెరిగ్రిన్ ల్యాండర్‌లో జాబిల్లి ఉపరితలాన్ని శోధించే అనేక సైన్స్ పరికరాలున్నాయి. ఆర్టెమిస్ యాత్రలో వెళ్లే వ్యోమగాములు దిగాల్సిన ప్రదేశాన్ని నిర్దేశించడం కూడా దీని ప్రయోగ లక్ష్యాల్లో ఒకటి. ఈ ప్రయోగం విఫలం కావడం వల్లే నాసా తదుపరి యాత్రలను ఆలస్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా, వచ్చే నెలలో మరో ప్రైవేటు కంపెనీ అభవృద్ధి చేసిన ల్యాండర్‌ను నాసా ప్రయోగించనుంది.

# భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌తోనే మాల్దీవుల్లో గెలుపు

## పిపిఎంపిఎన్సీ సంకీర్ణంపై ఇయూ ఎన్నికల మిషన్ నివేదిక



**మాలే, జనవరి 10:** మాల్దీవుల అధికార ప్రొగ్రెసివ్‌పార్టీ, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపుకోసం దేశం మొత్తం భారత్ వ్యతికరేక సెంటిమెంట్‌ను ప్రచారం చేసినట్లు యూరోపియన్ యూనియన్ ఎన్నికల సర్వే మిషన్ ప్రకటించింది.ఐరోపా ఎన్నికల పరిశీలక మిషన్ ఈసమగ్ర నివేదికను విడుదల చేసింది. సెప్టెంబరు తొమ్మిది 30వ తేదీల్లో రెండు విడతలుగా అధ్యక్ష ఎన్నికలు జరిగాయని తేల్చింది. హిందూ మహాసముద్రంలోని ఈద్వీపకల్ప దేశంలో ఈయూ ఈఓఎంలు ప్రత్యేకించి పిపిఎం, పిఎన్‌సి సంకీర్ణకూటమి చేసిన ప్రచారాలను విశ్లేషించింది. తమ దేశంపై భారత్ ప్రభావం ఎక్కువ పడుతున్న దన్న భయంతో ఎన్నికల్లో భారత్ వ్యతిరేకప్రచారం ఎక్కువచేసినట్లు తేల్చింది. దేశంలో భారతీయ మిలిటరీ సిబ్బంది ఉనికిని ఈ కూటమి జీర్ణించుకోలేకపోయింది. అలాగే నిధులసమీకరణ, ఆర్థిక అసమానతలతో ఈసంకీర్ణకూటమి వ్యవహరించిందని, కొంత మీడియా కూడా పాక్షికంగా ఏకపక్షంగా వ్యవహరించినట్లు ఈ పరిశీలక మిషన్ వెల్లడించింది. భారత్‌కు వ్యతిరేక ప్రచారానికి ఈ రెండు పార్టీలు కూడా విశేష కృషిచేసినట్లు ఈయూ మిషన్ వెల్లడించింది. ప్రభుత్వహామీలు ఇప్పటికీ నెరవేకర్చలేదని కొంత, పిపిఎం ప్రభుత్వాన్ని అణిచివేస్తున్నారన్న విషప్రచారం మరికొంత భారత్‌ను అవమానపరిచేందుకు దోహదంచేసాయి. అవినీతి, విదేశీ జోక్యం పెరిగిందని, అంతేకాకుండా భారత మిలిటరీ తమ దేశంలో పదేపదే రావడాన్ని తమ దేశ సార్వభౌమత్వంపై భారత్ పట్టుపెంచుతోందన్న విమర్శలతో భారత్‌వ్యతిరేకప్రచారం మరింతగా చేసారు. 11 వారాల సుదీర్ఘపరిశీలనతో జాతీయ స్థాయి సంస్థల ఆహ్వానంమేరకు ఆదేశంలో పర్యటించి అధ్యయన నివేదికను రూపొందించి విడుదలచేసారు. అలాగే కించపరిచే భాషా ప్రయోగం జరిగిందని కూడా ఈయూ గుర్తించింది. వారి ప్రచారం మొత్తం భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌పైనే ఉందని, ప్రత్యేకించి మిలిటరీ సిబ్బంది తమ దేశంలో ఉండటంపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టి ప్రచారం చేసాయని ఈయూ మిషన్ ఆరోపించింది. అప్పటివరకూ ఉన్న అధ్యక్షుడు ఇబ్రహీం సోలేహ్ మరోసారి ఎన్నికయ్యేందుకు కసరత్తులు చేసినా 54శాతం ఓట్లతో పిపిఎం పిఎన్‌సి సంకీర్ణం ఆయనున్న ఓడించింది. ఈయూ పార్లమెంట్ సభ్యుడు నాచో శాంచెజ్ ఆమోర్ మాట్లాడుతూ ఈ అధ్యక్ష ఎన్నిక సాంకేతికంగా పటిష్టంగా జరిగినట్లు భావించాలని, ఎన్నికల కమిషన్ అదే తీరులో పనిచేసిందన్నారు. ఈయూ పరిశీలక మిషన్ 20 సిఫారసులు కూడాచేసింది. మాల్దీవుల్లో భవిష్యత్ ఎన్నికలు మరింత పారదర్శకంగా జరగాలంటే నిజనిర్ధారణ జరగాలని సమాచార లోపం ఉండకూడదని, మహిళలను నాయకత్వ స్థాయిల్లోకి మరింతగాపెంచాలని, రాజకీయంగాను మహిళలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈయూ పరిశీలక కమిటీ వెల్లడించింది.

# అజయ్‌మిశ్రాపై హత్యకేసు అప్పీలును కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, జనవరి 10:** కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాపై దాఖలయిన హత్యకేసుకు సంబంధించి యుపి ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలును కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. 2004 సంవత్సరంలో అజయ్ మిశ్రాపై ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ యుపి ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్‌ఖేరి జిల్లాలో ప్రభాత్‌గుప్తా అనే వ్యక్తి హత్యకు గురవడంతో కేంద్ర మంత్రి అజియ్‌మిశ్రాపై కేసు నమోదయింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, పంకజ్ మిథల్‌లు మాట్లాడుతూ లక్నోబెంచ్ హైకోర్టు, విచారణకోర్టులు గుర్తించిన వాస్తవాలు నిజనిర్ధారణ అంశాలను కాదనలేమని ప్రకటించారు. సీనియర్ కౌన్సెల్ కపిల్ సిబాల్ పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. హైకోర్టు బెంచ్, దిగువకోర్టులు ఇచ్చిన తీర్పులలో జోక్యంచేసుకునే ఆధారాలు లేవని, అందువల్ల ప్రభుత్వం దాఖలుచేసిన స్పెషల్ లీవ్‌పిటిషన్లను డిస్మిస్‌చేస్తున్నట్లు ప్రకటించింది. విచారణచేసిన దిగువకోర్టు అజయ్‌మిశ్రాను 2004లో కొట్టివేస్తూ తీర్పుచెప్పింది. అయితే రాష్ట్రప్రభుత్వం ఈ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్‌చేసింది. హైకోర్టుసైతం డిస్మిస్‌చేసింది. దీనిపై రాజీవ్‌గుప్తా అనే మృతుడి కుటుంబీకుడు 2023 మేనెలలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. హైకోర్టు సైతం తనతీర్పులో దిగువ కోర్టు జారీచేసిన ఉత్తర్వుల్లో ఎలాంటి లోపాలు లేవని నిర్ధారించింది.

## రైల్వే బోర్డు కొత్తకార్యదర్శి బాధ్యతలు స్వీకారం

**న్యూఢిల్లీ, జనవరి 10:** భారతీయ రైల్వే పర్సనల్ సర్వీస్ విభాగం 1987వ బ్యాచ్ అధికారి అరుణా నాయర్ రైల్వే బోర్డుకార్యదర్శిగా నియమితులయ్యారు. ఈనెల ఆరవ తేదీనే ఆమె బాధ్యతలు స్వీకరించారు. అలాగేఆపరేషన్స్, వాణిజ్యవృద్ధి విభాగం సభ్యురాలిగా సీమాకుమార్ బాధ్యతలు స్వీకరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ

నిట్ నెం.214/EE PRIAKP/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 06.01.2024

అనకాపల్లి జిల్లాలో వివిధ గ్రాంట్లు క్రింద 1 పని అంచనా విలువ : రూ.11.50 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్ లభించు తేది: 17.01.2024, ఉ.11.00గం. నుండి 24.01.2024, మ.3.30గం. వరకు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో పొందవచ్చును.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్ఐ డివిజన్, అనకాపల్లి.

DIPR.No. 12389/CL/Advt/1/1/2022-23 తేది: 10.01.2024

11-1Pg6exHMNWJQEo/p:Layout 1 1/1/02 10:15 AM Page 1





# శ్రీకాళహస్తిలో అయోధ్యరాముని అక్షింతల పంపిణి

## -ఇంటింటికి పంపిణి చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి

**శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ధార్మిక కార్యక్రమాలకు పెట్టిందిపేరుగా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున ప్రతి నెల ఒక్కొక్క ఉత్సవాల్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోనూ, చుట్టుపక్కల గ్రామాల్లో ఒక్కొక్క గ్రామానికి మూడు నాలుగు రామమందిరాలున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా 20 రోజుల పాటు సంబరాలు జరపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలోనే సీతారాముల కళ్యాణాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం భారీ ఎత్తున నిర్వహించే సంప్రదాయం కూడా ఉంది.

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి సారధ్యంలో:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో అయోధ్యరాముని అక్షింతలు పంపిణి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పదిహేను రోజులుగా శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గంలో అయోధ్యరాముని అక్షింతల పంపిణి కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు చేరాలనే లక్ష్యంతో బిజెపి ప్రముఖులతో కమిటీలను ఏర్పాటు చేసారు. జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి సారధ్యంలో కమిటీలు పని చేసే విధంగా రూపొందించారు.శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి రోజూ అక్షింతలు ఒక్కొక్క వార్డుకు చేర్చుతున్నారు. దాంతో వార్డుల్లో కాషాయా జెండాలు దర్శనమిస్తున్నాయి. జనం నుంచి కూడా మంచి స్పందన వస్తుంది.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సుమారు వంద సంవత్సరాలకు పూర్వం నాటి శ్రీరామమందిరాలు బంగారు తో రూపొందించిన సీతారాముల చిత్రపటాలున్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని వార్డు వార్డులో కూడా సీతారాముల మందిరాలు వెలసి ఉన్నాయి. అంతేకాక శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాళెంలో సీత కోసం రాములు అడవుల వెంబడి వచ్చినపుడు ఇక్కడ శివాలయం నిర్మాణాన్ని చేపట్టి లింగాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి.ఇటీవల ప్రభుత్వం 150 గ్రామాల్లో శ్రీరామ మందిరాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసారు.

**22న దీపాలతో అర్చన:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శ్రీరాముని అక్షింతల పంపిణికి సంబంధించి కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ఇంటింటికి అక్షింతలు పంపిణి చేసామన్నారు.సీతారాముల కృపా కటాక్షాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం సస్యశ్యామలం కావాలని శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం రామరాజ్యంగా వెలుగొందాలని కోరుకుంటున్నామన్నారు.ఈ దివ్యక్షేత్రంలోని ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఇందుకు సీతారాముల ఆశీస్సులుండాలనే లక్ష్యంతోపంపిణి చేస్తున్నామన్నారు.శ్రీరాముని ఆశీర్వాదంతో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు ఇంటిలోని పూజా మందిరంలో ఈ నెల 22 వరకు పూజించి ఆరోజు శిరస్సు పై చల్లుకొని ఆశీర్వాదం తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఆరోజు ఇంటి దగ్గర ప్రమిదలను ఏర్పాటు చేసి దీపాలు వెలిగించి శ్రీరాముని పూజించాలని పిలుపు నిచ్చారు. ఆ రోజు పండగ వాతావరణం కల్పించాలని శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం దీపాల వెలుగుతో దేదీప్యమానంగా వెలిగిపోవాలన్నారు.



# జగనన్నతోనే నా రాజకీయ ప్రయాణం

## శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**విజయవాడ,జనవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌ను అనుసరించే తాను రాజకీయాల్లో కొనసాగుతునా ్ననని శింగనమల ఎమ్మెల్యే పద్మావతి స్పష్టం చేసారు.సామాజిక మాధ్యమాల్లో తనపై దుష్ప ్రచారాన్ని చేస్తున్నారన్నారు.తాను వైకాంగ్రెస్‌పార్టీలోనే ఉనా ్ననన్నారు.ఆమె మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లోకి ప్రవేశించే సమయంలో తానేదో భారీ స్థాయిలో భవిష్యత్తు ఊహించి రాలేదని ప్రజలకుసేవ చేసేందుకు కచ్చితంగా జగనన్నలాంటి నాయకుడితోనే కలిసి పనిచేయాలని కోరుకున్నట్లు చెప్పారు. జగనన్న తనను సొంత చెల్లెలు మాదిరిగా చూసుకున్నారని తెలిపారు. జగనన్న ఆదేశిస్తే ఎలాంటి పదవి లేకున్నా పార్టీ కోసం పని చేస్తానన్నారు., తన సీటును వదులుకునేందుకు సైతం సిద్ధమేనని ప్రకటించారు.దేశ చరిత్రలో గుర్తుండిపోయేలా ఎస్సీలకు సీఎం జగన్ మేలు చేశారిన గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలూ జగనన్న పరిపాలన పట్ల ఎంతో సంతేషంగా ఉన్నాయని చెప్పారు. ఊపిరి ఉన్నంత వరకు వైఎస్సార్ సీపీలోనే పనిచేస్తానని తెలిపారు. తనను జగనన్నకు దూరం చేయాలనికుట్రలు చేస్తే ఏ స్థాయి వ్యక్తికైనా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయలతో దిగజారిపోతున్నారని విమర్శించారు. తాను అధికారుల పనితీరుపై ఎఫ్‌బీ లైవ్‌లో మాట్లాడితే, వక్రీకరించి ప్రచారం చేసారన్నారు. తాను ఏం మాట్లాడింది రికార్డు అయి ఉంటుందని, అది చూస్తే వాస్తవాలు తెలుస్తాయనా ్నరు.సీఎం జగన్ తన దగ ్గర ఆ అంశాల గురించి ప్రసా ్తవించ లేదన్నారు. నియోజకవర్గలో అభివృద్ధి పనుల గురించి అడిగారని తెలిపారు.ఆయనకు అన్ని వివరించానన్నారు.

# తిరుమల సమాచారం



## సెలవులో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

### - ఇన్‌ఛార్జి ఇఒగా వీరబ్రహ్మాంకు బాధ్యతలు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం కార్యనిర్వహణాధికారి, అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి దీర్ఘకాలిక శెలవుపై వెళ్ళారు. ఆయన వ్యక్తిగత కారణాలతో 16రోజులు పాటు సెలవు పెట్టి అమెరికా వెళుతున్నారనేది సమాచారం. బుధవారం తన విధుల నుండి ఆయన సెలవుపై వెళ్ళారు. ఆ స్థానంలో ఇన్‌ఛార్జి ఇఒగా టిటిడి జెఇఒ వీరబ్రహ్మాంకు బాధ్యతలు అప్ప గించారు. 2019లో విధుల్లో చేరిన ధర్మారెడ్డి ఎక్కువ రోజులు సెలవుపెట్టడం ఇదే తొలిసారి. టిటిడి కార్యకలాపాలు, దర్శనాలు, ఇతరత్రా కార్యక్రమాలు ఇన్‌ఛార్జి ఇఒ గా వీరబ్రహ్మాం పర్యవేక్షిస్తారు.

## అన్నప్రసాదానికి మిల్లర్ల నుంచే నాణ్యమైన బియ్యం

### - కొనుగోలుకు కార్యాచరణ సిద్ధంచేస్తున్న టిటిడి



**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు ...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో రుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదాల తయారీకి టిటిడి నాణ్యమైన బియ్యంను రైస్‌మిల్లర్ల నుంచే నేరుగా కొనుగోలుచేయనుంది. ఇందుకు అవసరమైన కార్యాచరణ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాలోచనచేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణారాష్ట్రాలకు చెందిన రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమావేశమయ్యారు. అయితే కార్యాచరణలో కొంత జాప్యం జరుగుతోంది. అన్నప్రసాదం భవనంలో రోజువారీ అవసరాలకు అనుగుణంగా 12 టన్నులపైగా బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఒకేసారి 4వేలమంది భక్తులు భోజనం స్వీకరించేలా ఏర్పాట్లు ఉన్నాయి. అయితే ఎంతో రుచిగా శుచిగా అన్నప్రాదాలు తయారు చేస్తున్నా చిన్నపాటి ఫిర్యాదులు వస్తున్నాయి.ఈ నేపథ్యంలో అన్నప్రసాదం కోసం నాణ్యమైన బియ్యంను రైస్‌మిల్లర్ల నుంచే కొనుగోలుచేయడానికి చూస్తున్నారు. తిరుమలేశుని దర్శనానికి ప్రతిరోజూ దేశవిదేశాల నుంచి లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. భక్తులు ఆకలి అనేది తెలియకుండా ఎప్పటికప్పుడు రుచికరంగా నాణ్యమైన అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. దాతల విరాళాలతో అన్నప్రసాద వితరణ యజ్ఞాన్ని టిటిడి నాలుగుదశాబ్ధాలుగా నిరాఘాటంగా కొనసాగిస్తోంది. సాధారణ రోజుల్లో లక్షమంది వరకు భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. పర్వదినాలు, ప్రత్యేక రద్దీ రోజుల్లో లక్షన్నరమంది వరకు కూడా అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ఆహారపదార్థాలను దాతలైన రైతులనుంచి కొనుగోలుచేసేదిశగా అడుగులు వేశారు. 2013వ సంవత్సరం నుండి 2019 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని రైస్‌మిల్లర్ల అసోసియేషన్ నుంచి నాణ్యమైన సోనామసూర బియ్యం టిటిడి కొనుగోలుచేసింది. 2019లో ధర్మకర్తలమండలి మార్పుతో అప్పటి పాలకమండలి ఆదేశాలతో టెండర్‌ద్వారా బియ్యం కొనుగోలుచేస్తున్నారు. టెండర్ ప్రక్రియద్వారా కొనుగోలుచేయడం ద్వారా వ్యాపారులు మిల్లర్ల నుంచి కొనుగోలుచేసి టిటిడికి సరఫరా చేస్తున్నారు. టిటిడి వర్గాల సమాచారం మేరకు టెండర్‌ద్వారా కిలో 38రూపాయలకు వ్యాపారస్థులు బియ్యం సరఫరా చేస్తున్నారు.

# పాండిచ్చేరి నుంచి బాపట్లకు మద్యం తరలింపు

## - తడ వద్ద స్వాధీనం చేసుకున్న పోలీసులు - ఒకరి అరెస్ట్

**తడ, జనవరి 10 ప్రభాతవార్త** పాండిచ్చేరిలో తక్కువ ధరకు కొనుగోలు చేసి తమిళనాడు మీదుగా ఆంధ్రాకు తరలివస్తున్న ఖరీదైన మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆంధ్రా, తమిళ నాడు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మండలం భీములవారిపాలెం ఎన్నికల తనిఖీ కేంద్రంలో ఈ మద్యం పట్టుబడింది. 15 రోజుల క్రితం సరిహద్దుల్లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేసి తమిళనాడుకు వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా తిరుపతి ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు, నాయుడుపేట డిఎస్పీ ఎం. రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం రాత్రి నుంచి వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ మద్యం బండారం బయటపడింది. బుధ వారం తడ పోలీసుస్టేషన్‌లో డిఎస్పీ ఎం.రాజగోపాల్‌రెడ్డి మీడియా సమావేశంలో పట్టు బడిన మద్యం గురించి వివరిం చారు. ట్రైనింగ్ డిఎస్పీ పి.సింధు ప్రియ, సూళ్లూరు పేట సిఐ ఎం. మధుబాబు, తడ ఎస్ఐ జె.పి. శ్రీనివాసరెడ్డి, వారి సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా నాలుగు కేసులలో ఉన్న 114 ఫుల్, 10 క్వార్టర్ బాటిళ్లు పట్టుబడ్డాయి. ఇందులో రాయల్ స్టాగ్ డీలక్స్ విస్కీ 69 ఫుల్ బాటిళ్లు, మాన్షన్ హౌస్ ఫ్రెంచ్ బ్రాందీ 37 ఫుల్ బాటిళ్లు, బ్లెండర్స్ ప్రైడ్ రేర్ ప్రీమియం విస్కీ 8 ఫుల్ బాటిళ్లు, నంబర్ వన్ మెక్‌డవల్స్ గోల్డ్ ఇండియన్ విస్కీ 10బాటిళ్లు ఉన్నాయి. జూపూడి బెటేశ్వరరావు అనే నిందితుడిని ఈ కేసులో తరలిస్తున్నట్లు అనుమానించి పట్టుకున్నారు.



# చంద్రబాబును ఓడించడం మంత్రి పెద్దిరెడ్డి వల్ల కాదు

## - టిడిపి అధికారప్రతినిధి సుధాకర్‌రెడ్డి



**తిరుపతి,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం పనిచేసే టిడిపి అధినేత చంద్రబాబునాయుడును కుప్పంలో ఓడించడం మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి తరంకాదని టిడిపి అధికారప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో ఓడిపోతామన్న భయంతోనే రాజంపేట లోక్‌సభ స్థానానికి పోటీచేయాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కుప్పంలో ఓడిపోతామన్న భయంతో చంద్రబాబు రెండు చోట్ల పోటీచేస్తారని చెప్పడంలో అర్థంలేదన్నారు. బాబు కుప్పంలో వరుసగా ఏడుసార్లు గెలిచి ఓటమి ఎరుగని ధీరుడని ఎన్‌బి చెప్పారు. చంద్రబాబు తిరిగి గెలిస్తే పెద్దిరెడ్డి రాజకీయ సన్యాసానికి సిద్దం కావాలని సవాల్ విసిరారు. ఈ సారి ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఉన్న 14 నియోజకవర్గాల్లో టిడిపి గెలిచి పూర్వ వైభవం సాధిస్తామని చెప్పారు.

1983,1994లో 14సీట్లు గెలిచిన విషయం ఆయన గుర్తుచేశారు. వైసిపి పనితీరు బాగాలేకపోవడం వల్లే అభ్యర్థుల మార్పునకు తహతహ లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన మంత్రులు కె.నారాయణస్వామి, ఆర్‌కె రోజాకు టిక్కెట్లుఇచ్చే ధైర్యం చేయలేక పోతున్నారని అన్నారు. హిందూపురంలో బాలకృష్ణ ఈసారి భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో వైసిపి పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని, విద్యుత్‌ఛార్జీలు పెంచడం, సర్‌ఛార్జీల పేరుతో పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలపై భారం మంచిదికాదన్నారు. అలాగే ఇంటింటికి రేషన్ సరఫరా, ఫెన్షన్లు, వైసిపి నేతల అరాచకాలపై ప్రజలు మండిపడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇవన్నీ జగన్‌కు వ్యతిరేకమేనని అన్నారు.

# బిసిలకు సిఎం జగన్ వెన్నుదన్ను: సజ్జల



విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి: బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అగ్రవర్ణాలతో పోటీ పడేలా చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితపన పడుతున్నారని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న స్కీమ్‌ల నుంచి అత్యధికంగా లబ్ధి పొందుతున్నది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలేనని చెప్పారు. తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన రజకుల ఆత్మీయ సమావేశంలో సజ్జల పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ స్కీమ్‌లను పరిశీలిస్తే నాలుగున్నరేళ్ల కాలంలో 18 లక్షల రజక కుటుంబాలకు డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాల్లో 5600కోట్ల రూపాయలు వేశాం. నాన్ డీబీటీలను కూడా కలుపుకుంటే 17 వేల కోట్ల రూపాయలు రజక కుటుంబాలకు ఇచ్చాం. ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త సగర్వంగా చెప్పుకోవచ్చు. దేశంలో బీసీలు సీఎంలుగాఉన్నా ఏపీలో ఇచ్చినన్ని నామినేటెడ్ పదవులు బీసీలకు ఇవ్వలేదనే వాస్తవాన్ని గమనించాలి. రాజకీయ పార్టీలు ఆయా వర్గాలను కేవలం ఓటు బ్యాంకులు గానే చూశాయి. గతంలో రజకులకు చంద్రబాబు కేవలం ఐరన్ బాక్సులు ఇచ్చి మభ్యపెట్టాడు. బీసీల సమస్యల పరిష్కారం కోసం వెళ్తే అవమానించారు. మళ్లీ ఇప్పుడు మాత్రం జయహో బీసీ అంటూ సభలు పెట్టి ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు. బీసీలు ముమ్మాటికి చంద్రబాబును నమ్మేస్థితిలో లేరన్నారు.

# ప్రభుత్వ ధృవీకరణ పత్రాలపై సిఎం ఛాయా చిత్రాన్ని వేయడంపై హైకోర్టులో పిటిషన్

## - సిఎస్ సహా పలువురు ప్రభుత్వాధికారులకు హైకోర్టు నోటీసులు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రభుత్వం ఇచ్చే ధృవీకరణ పత్రాలపై సీఎం జగన్ ఛాయా చిత్రాన్ని,నవవత్నాల కార్యక్రమం ముద్రించడంపై హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ప్రభుత్వానికి సర్టిఫికెట్లపై సీఎం బొమ్మలు వేయడాన్ని సవాల్ చేస్తూ అమరావతి బహుజన జేఏసీ ఛైర్మన్ పోతుల బాలకోటయ్యహైకోర్టులో ఫిటిషన్ వేశారు. దీనిపై బుధవారం న్యాయస్థానం విచారణ జరిపింది.పిటీషనర్ తరపున సీనియర్ కౌన్సిల్ వైవి రవి ప్రసాద్, ఉమేష్ చంద్ర వాదనలు వినిపంచారు. కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లపై సీఎం జగన్ బొమ్మ నవరత్నాల కార్యక్రమం ప్రింట్ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సర్టిఫికెట్లపై కేవలం జాతీయ చిహ్నం లేదా రాష్ట్ర ఎంబ్లామ్ మాత్రమే ఉండాలని న్యాయవాదులు వాదలను వినిపించారు. ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో నిబంధనలకుఇది పూర్తి విరుద్ధమని అన్నారు. సర్టిఫికెట్లు తీసుకునే ప్రజలను ప్రభావితం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. వాదనలు విన్న అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గ్రామ వార్డ్ సచివాలయం ప్రిన్సిపుల్ సెక్రటరీ, సోషల్ వెల్ఫేర్‌సెక్రటరీలకు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశించింది.

# కోడిపందాలు, పేకాటలు ఆడితే కఠిన చర్యలు

## ఆంధ్రా సరిహద్దు చెక్‌పోస్టువద్ద రూ.10 లక్షల నగదు పట్టివేత

### - నందిగామ ఏసిపి జనార్ధన నాయుడు

**జగ్గయ్యపేట, జనవరి 10, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ సబ్‌డివిజన్ పరిధిలో ఎక్కడైనా కోడిపందాలు-పేకాటలు-జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి జనార్ధన నాయుడు, జగ్గయ్యపేట సిఐ జానకీరామ్, ఎస్ఐ ఆనంద్‌కుమార్ హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి జనార్ధన నాయుడు మాట్లాడుతూ కోడి పందాలు నిర్వహించేవారు, కోడి కత్తుల తయారీదారులు, పందేల బరిలు, పేకాట ఏర్పాట్లు చేసే వారిని కొందరిని గుర్తించి ఇప్పటికే వారిపై బైండోవర్ కేసులు నమోదుచేశామన్నారు. అసాంఘిక క్రీడలు నిర్వహించే వారిపై గట్టి నిఘా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. పందాల నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కేసులు నమోదుచేస్తామని, యువత సంప్రదాయక క్రీడలైన కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్, బ్యాట్మింటన్‌లకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. కోడి పందాల కేసు నమోదైతే యువత తమ బంగారు భవిష్యత్తును కోల్పోతారని హెచ్చరించారు. కోడి పందాలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను పోలీసులకు అందివ్వాలని, ఇలా అందించే వారి వివరాలను రహస్యంగా ఉంచుతామని అన్నారు. రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద లెక్కల్లేని రూ.10 లక్షల నగదు పట్టివేత రాష్ట్ర సరిహద్దులోని జగ్గయ్యపేట మండలం గరికపాడు హైవే చెక్‌పోస్టు వద్ద వాహనాలను సాధారణ తనిఖీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి వాహనంలో ఎలాంటి లెక్కలులేని రూ.10 లక్షల నగదును చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు సీజ్‌చేసినట్లు సిఐ జానకీరామ్ తెలిపారు. వ్యక్తిపై కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# హిందూపురం, కుప్పంలో వైఎస్సార్సీ గెలవబోతోంది

## ఇక్కడ ఎన్నికలను నేనే పర్యవేక్షిస్తా: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**హిందూపురం, జనవరి 10 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే, ఎంపి స్థానాలతో పాటు కుప్పంలో కూడా వైసిపి తొలిసారి గెలిచి బోణీ కొట్టనుందని రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి, ఆ పార్టీ రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హిందూపురం నియోజకవర్గంలో 6 రోజుల పంచాయతీ సమీక్షల పర్యటనలో భాగంగా మూడవ రోజు లేపాక్షి మండలం మానెంపల్లిలో బుధవారం మీడియా



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్రంలో అభ్యర్థులు, దీపిక, శాంత

సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ పాల్గొన్నారు. మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి తొలిసారి ఇద్దరు బిసి మహిళలను ఇక్కడ బరిలోకి దించి తద్వారా మహిళలకు పెద్దపీట వేశారన్నారు. వీరి గెలుపు కోసం తాను పర్యటిస్తూ గ్రామాల్లో ఏవైనా సమస్యలు వుంటే తెలుసుకుంటూ వీలైతే ఎన్నికలలోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అలాకానిది ఎన్నికల తరువాత పూర్తి చేస్తామన్నారు. ఏపిలో పేదలందరికి లబ్ధి, సమన్యాయం జరుగుతోందన్నారు. హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ చంద్రబాబు బంధువు కనుక ఏదో అభివృద్ధి చేస్తాడని చెప్పి నమ్మి రెండుమార్లు ప్రజలు గెలిపిస్తే వారికి నిరాశే మిగిలిందన్నారు. మానెంపల్లి గ్రామంలో కూడా 18.90 కోట్లతో సంక్షేమపాలన లబ్ది చేకూర్చామన్నారు. హిందూపురంలో 6 రోజుల పాటు మూడు మండలాల పంచాయతీల్లో తిరుగుతున్నానని రెండవ విడత మున్సిపాలిటీలో పర్యటిస్తానన్నారు. ఎన్నికల హామీల్లో 99.5 శాతం పూర్తి చేసిన మేము ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతామని టిడిపికి ఆ పరిస్థితి లేదన్నారు. కుప్పం, హిందూపురం స్థానాల్లో గెలుపు కోసం ప్రత్యేక ప్లాన్ ఏమిలేదన్నారు. అన్ని స్థానాలు మాదిరిగే ఇక్కడ కూడా పనిచేస్తున్నామన్నారు. కుప్పంలో సర్వే ప్రకారంలో వైసిపి గెలవబోతోందని చెప్పారు. అందుకే చంద్రబాబు రెండవ చోట పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అదే జరిగితే అతను ఓటమిని ఒప్పుకున్నట్లేనన్నారు. ప్రస్తుతం వైసిపి టికెట్ల కెటాయింపులో గందరగోళం పరిస్థితులపై స్పందించిన మంత్రి అధికారపార్టీకి ఆ డిమాండ్ మామూలేనన్నారు. చంద్రబాబును తాను మీడియా ముఖంగా ప్రశ్నిస్తున్నానని..ఎందుకు మీరు అభ్యర్థులను ప్రకటించలేదు మీ అజెండా ఏమిటన్నారు. జనసేనలో ఆ పార్టీకి పవన్‌కళ్యాణ్ తప్పా పోటీ చేసేవారు ఎవరు వున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరికతో బలం పుంజుకుంటుందా అన్న ప్రశ్నకు ఏపిలో కాంగ్రెస్ ఎక్కడ వుందని మంత్రి పెద్దిరెడ్డి ఎదురు ప్రశ్న వేశారు. ఒకటి రెండు చోట్ల మా పార్టీ టికెట్లు రానివారు, అసమ్మతివారు ఆ పార్టీలో చేరి వుండవచ్చన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రాలేదని కనీసం పది, పదిహేనేళ్ల ఆ పార్టీ పుంజుకునేందుకు సమయం పట్టవచ్చన్నారు. గతంలో తాను కూడా కాంగ్రెస్‌లో ప్రధాన పదవుల్లో పనిచేశానని తిరుపతిలో సోనియాగాంధీ సభ తన ఆధ్వర్యంలో జరిగిందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ బలంపై ప్రచారం చంద్రబాబు కుట్రలో భాగమేనన్నారు. విజయవాడ ఎంపి కేసినేని వ్యవహారంపై నో కామెంట్ అన్నారు. సీమలో వైసిపి గతంలో మాదిరే అత్యధిక స్థానాల్లో గెలుస్తుందన్నారు. ఆళ్లగడ్డ సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాయలసీమ ద్రోహి జగన్ అనడాన్ని ఊటంకిస్తూ ఉప్పుకారం తినేవాళ్లు ఎవరైనా అలాంటి మాటలు చెబుతారా అన్నారు. కుప్పంలో ఏడుమార్లు గెలిచి అక్కడ హంద్రీనీవా నీరు కూడా ఇవ్వలేదని సిఎం జగన్ ఇచ్చారన్నారు. మున్సిపాలిటీని సైతం రెవెన్యూ డివిజన్, పోలీసు సబ్‌డివిజన్లను తమ ప్రభుత్వమే చేసిందన్నారు. తనను ఎన్నుకున్న కుప్పంనే అభివృద్ధి చేయని చంద్రబాబు రాష్ట్రానికి ఏమి చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో వుందన్నారు. కుప్పం, హిందూపురం కంచుకోటలు కాదు అది డొళ్ల అని అభివర్ణించారు. శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తాజా వివాదంపై మాట్లాడుతూ హంద్రీనీవా నీటి కేటాయింపుల్లో ఉమ్మడి జిల్లాలు అనంత, చిత్తూరు, కడపకు వున్నప్పటికి అనంతలో దుర్భిక్షపరిస్థితుల వల్ల తాము ఏనాడు అభ్యంతరం చెప్పలేదన్నారు. అంతేకాకుండా కుప్పంలో హంద్రీనీవా పనులు చంద్రబాబు తన హయాంలో చేయకపోతే సిఎం జగన్ చేశారని అందుకే నెలరోజుల్లో నీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ఎమ్మెల్యే ఎందుకు అలా మాట్లాడిందో అర్థం కావడంలేదన్నారు. హిందూపురం వైసిపిలో విభేదాలపై మాట్లాడుతూ అలాంటివి ఏమి లేవన్నారు. పోలీసు అధికారి అయిన ఇక్బాల్‌ను ఇక్కడ పార్టీని పికప్ చేస్తాడనుకున్నామని కాని అలా జరగకపోవడంతో అందుకే కొత్త అభ్యర్థిని బరిలోకి దించామన్నారు. వాస్తవానికి ఇక్బాల్ హిందూపురంకు చెందిన వాడుకాదని కర్నూల్‌కు చెందిన వాడని మేమే ఇక్కడ తెచ్చిపెట్టామని గత ఎన్నికల్లో 8 వేల ఓట్లు అదనంగా తెచ్చుకుని వుంటే ఆయన గెలిచి వుండేవాడన్నారు. నవీన్‌నిశ్చల్ పర్యటనకు దూరంగా వుండడంపై మాట్లాడుతూ నిన్నటి రోజు తనను వచ్చి కలిశాడని తనకు పర్సనల్ కారణం వున్నదన్నారు.

# రాముడి పేరుతో రాజకీయ డ్రామా చేస్తున్న బిజెపి!

# ఆరెస్సెస్ చెప్పు చేతల్లో కేంద్ర ప్రభుత్వం

## - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బేబి విమర్శ

**ప్రభాతవార్త-ఏలూరు** మూడు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాముడి పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడతోందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి తీవ్రంగ విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఆర్‌ఎస్‌ఎస్ అదుపు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు అస్పష్టంగా వున్నాయని, అందువల్ల జరగబోయే ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఎవరితో కలిసి వెళ్ళేది త్వరలోనే చెబుతామని పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బిజెపి మతోన్మాధ శక్తులతో పోరాడుతుందని, అటువంటి వారితోనే తమ ప్రయాణం సాగుతుందన్నారు. అంగన్‌వాడీల అణచివేత ధోరణి వల్ల వైసిపి ప్రభుత్వం అధికారం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. బుధవారం నుండి రెండు రోజుల పాటు ఏలూరులో జరుగుతునన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బివి.రాఘవులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేబి మాట్లాడుతూ పార్లమెంట్‌లో భద్రత కల్పించాలని ప్రతిపక్షాలు మాట్లాడుతుండగా కేంద్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నియంత్రృత్వంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధానమంత్రి మోడీగాని, హోం మంత్రి అమిత్ షా గాని పార్లమెంట్ భద్రతపై నోరు మెదపకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే సాగదీస్తే రాజకీయంగా వైసిపి ప్రభుత్వం పతనం ఖాయమని, అధికారాన్ని పళ్ళెంలో పెట్టి ప్రతిపక్షాలను అప్పగించడమేనని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హెచ్చరించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తరహాలోనే రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణచివేసే చర్యలు చేపడుతూ ముందుకు సాగుతోందని విమర్శించారు. అంగన్వాడీల సమ్మె ప్రారంభమై 26 రోజులు తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్మా చట్టం గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ బెదిరింపులకు దిగుతూ ఎస్మా ప్రయోగించడానికి సిద్దపడిందన్నారు. తొలుత అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలకొట్టారని, తర్వాత సచివాలయ సిబ్బందితో నడపాలని చూసారన్నారు.



ఏలూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బివి.రాఘవులు

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 11 జనవరి, 2024




# ఎన్నికల సంఘంపై వైసిపికి పూర్తి విశ్వాసం

## - రాజ్యసభ ఎంపి విజయసాయిరెడ్డి

జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త

రాజ్యాంగ సంస్థ ఎన్నికల సంఘం స్వతంత్రత, వైసిపికి పూర్తి విశ్వాసం ఉందని, ఈ మేరకు తాము సమర్పించిన ఫిర్యాదులను పరిశీలిస్తుందని గట్టిగా నమ్ముతున్నామని ఎంపి, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియాలో బుధవారం ఈ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. ఓటర్ల జాబితాలో నిర్వహణ, గుర్తింపుకార్డులు జారీచేసే అధికారం కేంద్ర ఎన్నికల సంఘం, స్వీప్‌కు మాత్రమే ఉంటుందన్నారు.

**- లక్ష ఎకరాలు సస్యశ్యామలం**

రికార్డు సమయంలో నెల్లూరు బ్యారేజీ పనులు పూర్తిచేసి లక్ష ఎకరాలు సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే దక్కుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. కరోనా కాలంతోపాటు పెన్నాకు పోటెత్తిన వరదల్లోను పనులు కొనసాగించారన్నారు. బ్యారేజి పనులు పూర్తికావడంతో రైతులు ఆనందోత్సాహాలు వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఆయకట్టులో విస్తారంగా పంటలు సాగు సాధ్యం కాబోతుందని అన్నారు. నెల్లూరు, 77 గ్రామాల తాగునీటి సమస్యకు శాశ్వతపరిష్కారం ఏర్పడిందని విజయసాయిరెడ్డి అన్నారు.

# మళ్లీ ప్రసాద్‌రెడ్డికే ..?

## ఏయు వైస్ ఛాన్సలర్‌గా నియామకం - నేడు, రేపో రానున్న ఉత్తర్వులు

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి



ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా మళ్లీ ఆచార్య ప్రసాద్ రెడ్డికే వరించనున్నదని సమాచారం. ఇందుకు సంబంధించిన ఫైళ్లు గవర్నర్ వద్దకు బుధవారం వెళ్లింది. గవర్నర్ ఆమోదం లభించగానే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నది. గత ఏడాది 24తో ఆచార్య ప్రసాద్ రెడ్డి వీసీ పదవీకాలం ముగిసింది. అప్పటి నుంచి రెక్టార్ ఆచార్య సమత ఇన్‌ఛార్జి వీసీగా బాధ్యతలు చేపట్టారు. ఎయు వీసీగా నియామకానికి ప్రభుత్వం సెర్చి కమిటీ నియమించడం. ఆ కమిటీ ముగ్గురు ఆచార్యులు పేర్లు ఎంపిక చేసి ప్రభుత్వానికి అందజేసి దాదాపు నెలరోజులు కావస్తోంది. సెర్చి కమిటీ ఆచార్య ప్రసాద్ రెడ్డి తోపాటు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు ఆచార్య రామ్మోహనరావు, ఆచార్య రమణయ్యను ఎంపిక చేసింది. అయితే మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి ఎయు వీసీగా నాలుగున్నర సంవత్సరాలు పలు కార్యక్రమాలు చేపట్టి యూనివర్శిటీ ఖ్యాతిని దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చారు. అంతేకాకుండా యూనివర్శిటీ పరిపాలనలో తనదైన శైలిలో పాలన అందించి, విద్యాభివృద్ధి కోసం కృషి చేశారు. దీంతో ప్రభుత్వం మళ్లీ వీసీగా ప్రసాద్ రెడ్డికే ఇవ్వడం అన్నివిధాలు మంచిదని భావించి ఎంపికచేసి గవర్నర్ ఆమోదం కోసం ఫైళ్లను పంపించింది. ఇదిలా ఉండగా, ఎయు వీసీగా - మిగతా 8లో

# పరదా మాటున అనధికార అంతస్తు

## - 52 వార్డులో నిబంధనల ఉల్లంఘన- అంతా ప్లానింగ్ కార్యదర్శి కనుసన్నల్లోనే!!!- ఫిర్యాదులు వున్నా పట్టించుకోని వైనం

గోపాలపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:

నిబంధనలను అమలు చేసేలా విధులు నిర్వహించాల్సిన అధికారులు వక్రమార్గాల బాట పడుతున్నారు... దొరికినంత దండుకుని అక్రమాలకు కొమ్ముకాస్తు "జగనన్న" ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు... పారదర్శకతను పాటించాల్సింది పోయి చట్టాలను అనధికార అంతస్తులకు ఊతమిస్తూ దండిగా సంపాదించేస్తున్నారు... ఫిర్యాదులు వున్నా వాటిని బూచిగా చూపుతూ నిర్మాణదారుల నుంచి అధిక మొత్తాలను వసూలు చేస్తున్నారు... ఇదే తరహాలో వ్యవహారం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమయ్యింది. మహా విశాఖ 52 వార్డు, సచివాలయం నంబరు 1086313 పరిధిలో పిఎఫ్ కార్యాలయ ప్రధాన రహదారిని ఆనుకుని వున్న నిర్మాణంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిఎ నంబరు 1086/5152/బి/జెడ్5/ఎంయుటి/2022 నంబరుపై స్టిల్ట్+జి+టు నిర్మాణానికి అనుమతులు తీసుకున్న నిర్మాణదారుడు తాజాగా మరో అనధికార అంతస్తు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సెట్‌బ్యాక్‌లను కనీసం వదలకుండా కట్టిన నిర్మాణదారులు 40 అడుగుల రహదారిలో 3 అడుగు లను ఆక్రమించినట్టు తెలుస్తుంది. ఇదే వ్యవహారంపై స్పందనలో స్థానికులు గతంలో ఫిర్యాదు చేశారు. దీనిపై కూడా స్పందన లేకపోగా ఇప్పుడు మరో అనధికార అంతస్తును నిర్మించేస్తుండడం చర్చనీయాంశంగా మారింది.

**ప్లానింగ్ కార్యదర్శి అండదండలు!!**

ఈ నిర్మాణం విషయంలో స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ప్లానింగ్ కార్యదర్శి చక్రం తిప్పుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను అమలు చేయించాల్సిన సదరు ప్లానింగ్ కార్యదర్శి చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడం వెనుక పెద్ద మొత్తం చేతులు మారినట్టు వినికిడి. ప్రధాన రహదారిని ఆనుకుని బాహాటంగా అనధికార అదనపు అంతస్తు నిర్మాణం కొనసాగుతున్నా తనకేమి తెలియనట్టు వ్యవహరిస్తుండడం ఈ ఆరోపణలకు మరింత ఊతమిస్తోంది. స్థానికులు - మిగతా 8లో



52 వార్డు బిఎ నం. 1086/5152/B/Z5/MUT/ 2022తో అదనపు అంతస్తు నిర్మాణం

# అభివృద్ధి పనులే సమర్ధతకు కొలమానం

## - డిప్యూటీ సీఎం బూడి - దేవరాపల్లి జరిగిన అభివృద్ధి చూసి నివ్వెరపోయిన జడ్పీ ఛైర్మన్ జల్లిపల్లి సుభద్ర



8లో



# ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు వలంటీర్లు

## - ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



8లో

# ఉచిత ఆరోగ్య ప్రదాత జగనన్న : అవంతి



8లో

# ప్రతి గొంతు సీఎం జగన్ లబ్ధిని వివరిస్తుంది : బూడి

## దేవరాపల్లిలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం - పలువురికి రూ.3 వేలకు పెంచిన పింఛన్లు అందజేత



8లో



# మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ



విశాఖసిటీ, జనవరి 10 ప్రభాతవార్త

ఎట్టకేలకు మున్సిపల్ కార్మికులు సమ్మె విరమించారు. బుధవారం ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో గురువారం ఉదయం నుంచి విధుల్లోకి చేరనున్నారు. కొద్దిరోజులుగా సమ్మె చేయడంతో నగరంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో కొంతమేరకు నివాసితులు ఇబ్బందులు పాలయ్యారు. జీవిఎంసీ అధికారులు ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసి ప్రధాన రోడ్లు శుభ్రపరిచారు.

# చంద్రబాబుకు ఘన స్వాగతం

విశాఖసిటీ, జనవరి 10 ప్రభాతవార్త

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రా..కదలిరా సమావేశానికి వెళ్లేందుకు బుధవారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. విశాఖ పార్లమెంటరీ టీడీపీ నాయకులు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు తుని, బొబ్బిలిలో జరిగే రా..కదలిరా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చారు. విశాఖ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి బొబ్బిలి బయలుదేరి వెళ్ళారు. అనంతరం తునిలో జరిగే బహిరంగ సభకు బయలుదేరి వెళతారు. పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేశాయి.



# విఎంఆర్‌డిఏ పిసిపిఐఆర్ యుడిఎ ఛైర్మన్‌గా చొక్కాకుల

జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త



విశాఖ, కాకినాడ పెట్రోలియం కెమికల్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీచైర్మన్‌గా వైసిపి నాయకుడు చొక్కాకుల వెంకటరావును నియమిస్తు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆయన ఈ విషయాన్ని బుధవారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. దీనికి కారకులైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నాకు ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన విశాఖపట్నం, విజయనగరం , అనకాపల్లి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకి, భారీ పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి 2024 సంవత్సరంలో జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి నా శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని తెలియచేసారు.

# పెందుర్తి నుంచి మళ్లీ "అదీప్"కే ఛాన్స్!!!



గోపాలపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:

రానున్న సార్వత్రిక ఎన్నికలలో పెందుర్తి నియోజకవర్గం నుంచి మరలా సిట్టింగ్ వైకాపా ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు పోటీ చేసే అవకాశలే మెండుగా వున్నట్టు తెలుస్తుంది. ఈ మేరకు బుధవారం వైకాపా అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసినట్టు జోరుగా వాఖ్యానాలు వినవస్తున్నాయి. వాస్తవానికి బుధవారం సాయంత్ర్యానికి వైకాపా విడుదల చేస్తుందని భావించిన మూడవ నియోజకవర్గ ఇంఛార్జిల జాబితాలో అదీప్‌రాజ్ నియోమకం ఖరారవుతుందని అంతా భావించారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో జాబితా విడుదల గురువారానికి వాయిదాపడడంతో అదీప్‌రాజ్ నియామక అధికారిక ఉత్తర్వులు మరోరోజు ఆలస్యమయ్యిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా కేంద్రీకరిస్తూ తీసుకుంటున్న ఇంఛార్జిల నియామక ప్రక్రియలో అదీప్‌రాజ్‌కు అనుకూలంగా వున్నట్టు తెలుస్తుంది. అయితే గత కొన్ని రోజులుగా పెందుర్తి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి విషయంలో రకరకాల ఊహాగానాలు వినవచ్చాయి. అనకాపల్లి శాసనసభ్యునిగా, మంత్రిగా పనిచేసిన గుడివాడ అమర్‌నాథ్ పెందుర్తి నుంచి పోటీ చేయనున్నారని, ఈ మేరకు నియోజకవర్గ ఇంఛార్జిగా నియమితులు కానున్నారన్న వాదనలు బలంగా వినిపించాయి. అదేవిధంగా గతంలో పెందుర్తి జెడ్పీటిసి సభ్యునిగా పనిచేసిన కంచిపాటి విశ్వనాధనాయుడును కూడా నియోజకవర్గంలో పనిచేసుకోవాలంటూ వైకాపా అధిష్టానం సూచించిందన్న ప్రచారం జరిగింది. పెందుర్తిలో కాపుల ప్రాబల్యం ఎక్కువగా వుందని, అటు టిడిపి, జనసేన ఉమ్మడి - మిగతా 8లో

# పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ

## - అనకాపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు తొలగింపులు చేస్తూ పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి విషయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొన్నారు. అధికారులు సిబ్బంది శిక్షణ, పోలింగ్ కేంద్రాల పరిస్థితులు, ఓటు హక్కు వినియోగంపై



అవగాహన కల్పించడం, టీవీ పత్రి కల్లో వచ్చిన వార్తలపై తక్షణ స్పందన ఉంటుందన్నారు. తప్పులు చేసిన బూత్‌స్థాయి అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది రాజకీయ పార్టీల నమ్మకం కలిగి ఉండాలన్నారు. పార్టీల ప్రతినిధుల కోరిక మేరకు రెవెన్యూ అధికారులే కాకుండా జీవీఎంసీ, ఎక్సైజ్ అధికారులు సమావేశానికి హాజరవుతారని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.శ్రీనివాసరావు (టీడీపీ), పి.రామ కృష్ణ (వైసీపీ) కె.హరినాథ్ బాబు (ఆప్‌ఆద్మీ), ఎస్‌వివి రామ చంద్రరావు (బీఎస్పీ) ఎన్నికల విభాగం డిటి రవి కుమార్, ఎస్.ఎ తులసీరామ్ పాల్గొన్నారు.

# పరదా మాటున అనధికార అంతస్తు

7వ పేజీ తరువాయి..

పలుమార్లు నిబంధనల ఉల్లంఘన విషయాన్ని, రోడ్డు ఆక్రమణ విషయాన్ని కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చినప్పటికి ఫలితం లేకపోతోందని చెబుతున్నారు.

**జగనన్నకు ఫిర్యాదు**

ఈ వ్యవహారంపై జివిఎంసి అధికారులకు సమాచారమిచ్చినా, ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు చేసేందుకు స్థానికులు సమాయత్తమవుతున్నట్టు తెలుస్తోంది. దీంతోనైనా స్పందన మొదలయి తమ రాకపోకలకు వెసులుబాటు లభించవచ్చున్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పేద మధ్య తరగతి వర్గాలపై విరుచుకుపడే అధికారులు బడాబాబుల అడుగులకు మడుగులొత్తుతూ నిబంధనలకు పాతర వేయడం సరికాదని, పారదర్శకత కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థకు చెడ్డ పేరు తీసుకువస్తున్న ఇటువంటి ప్లానింగ్ కార్యదర్శులపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్లానింగ్ కార్యదర్శి వివరణ**

దీనిపై స్థానిక సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి నిఖిలను వివరణ కోరగా గతంలో స్పందనలో ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమేనన్నారు. అనధికార అంతస్తు పనులను షురూ చేసిన విషయం తాను గమనించానని, వెంటనే పనులను ఆపమని చెప్పామన్నారు. ఉన్నతాధికారులకు సమాచారమిచ్చా అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

# మళ్లీ ప్రసాద్‌రెడ్డికే ..?

7వ పేజీ తరువాయి..

బీసీలకు కేటాయించాల్సిందిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర ప్రయత్నం చేశారు. ఆయనతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి కూడా బీసీలకు కోసం ప్రయత్నం చేసినప్పటికీ సీఎం జగన్ మాత్రం ప్రసాద్ రెడ్డికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఉన్నత విద్యాశాఖ వర్గాలు సమాచారం.

# అభివృద్ధి పనులే సమర్థతకు కొలమానం

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

ప్రజా సేవలో చేసే ప్రతి అభివృద్ధి పని ప్రజాప్రతినిధుల సమర్థతకు కొలమానంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని కాశీపురం గ్రామం రూ.43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవ నాన్ని రూ.2.60 కోట్లతో కాశీపురం సమ్మెద వరకు ఉన్న రహదారి ప్రత్యేక మరమ్మత్తులు చేపట్టారు. దేవరాపల్లి తెనుగుపూడి ఆర్‌అండ్ బి నుంచి మారేపల్లి ఆర్‌అండ్‌బిరోడ్ల వరకు రూ.1.52 కోట్లతో నిర్మించిన తారురోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**అభివృద్ధి పనులపై జిల్లా పరిషత్ చైర్మన్ ఫిదా....**

దేవరాపల్లి కేంద్రంగా కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధిని చూసి విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ జ ల్లిపల్లి సుభద్ర హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన చైర్మన ఆధునీకరించిన బస్ స్టేషన్ వుడా నిధులతో సుందరంగా తీర్చి దిద్దుతున్న పార్క్, సచివాలయం, రైతు భరోసా కేంద్రం అనువైన రోడ్లను, అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న మండల పరిషత్ భవనాన్ని మంత్రి చూపించగా విశాఖపట్నంలో ఉన్నట్టుగానే ఉందని ఆమె తెలిపారు.

**మిచౌంగ్ బాధితులకు పరిహారం అందజేత...**

గత నెలలో మీ తుఫాన్ కారణంగా పశువులకు నష్టపోయిన కె. కోటపాడు మండలం దీక్షితుల అగ్రహారం గ్రామానికి చెందిన పాడి రైతులకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రభుత్వం అందజేసిన 37,500 వేల నష్ట పరిహారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, మండల గ్రామ స్థాయి నాయకులు ప్రజా ప్రతినిధులు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య ప్రదాత జగనన్న : అవంతి

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 1వ వార్డు తగరపువలస బంతాట మైదానంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అందించే వైద్య సేవల శిబిరాల విషయంలో ఎక్కడా ఎలాంటి రాజీ పడవద్దు అని మాజీమంత్రి అవంతి అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, దీని ప్రాముఖ్యమైన లక్ష్యం ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందించాలన్నాదే అని ఇందులో భాగంగా వైద్యులు స్వయంగా ప్రజల చెంతకు వెళ్లి, వారికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేస్తున్నారని ఆరోగ్యశ్రీ మొట్ట మొదటిగా గుర్తుకు వచ్చేది దివంగత ముఖ్యమంత్రి రాజన్న అని, ఆరోగ్యశ్రీ సృష్టికర్త అయితే ఆయన కుమారుడైన జగనన్న ఆరోగ్య ప్రదాత అని ఆయన మస్తిష్కంలో పుట్టిన ఈ జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష కార్యక్రమం వాడవాడలా ప్రతీ వీధికి ప్రతి గడపకు ప్రతీ కుటుంబానికి చేరవై ఈ ఆరోగ్యశ్రీ సురక్ష శిబిరాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అంతేకాక గ్రామ గ్రామన నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని, జగనన్న ప్రవేశ పెట్టిన ఆరోగ్య సురక్షపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంతోపాటు వైద్యశిబిరాలు నిర్వహణతో పాటు శిబిరాలకు ప్రజలను తరలించడంలో సంపూర్ణ బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని జగనన్న పాలన ఆలోచనా విధానంకి విధేయులుగా నడవడమే మన అందరి ప్రామాణికమని మధురవాడ జోన్‌లో అధిక సంఖ్యలో రోజు వారి కూలి చేసుకునే పేద మధ్య తరగతి ప్రజలు ఉన్నారని నేను ఎంఎల్ఏగా ఇక్కడే 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ముఖ్యమంత్రి ఏమి చొరవతో నిర్మాణం చేపట్టి మెరుగైన వైద్యం అందించడం జరిగిందన్నారు. భీమిలీ ప్రజల దీవెనలతో మళ్లీ గెలిచి మరిన్ని మంచి సేవలు అందిస్తానని మాట్లాడారు. అనంతరం వైద్య శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను అవంతి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ సందీప్ బాబు, ప్రభుత్వ అధికారులు వైద్య సిబ్బంది. 1,2, వార్డు శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్నవారు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గొంతు సీఎం జగన్ లబ్ధిని వివరిస్తుంది

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా పొందుకున్న లబ్ధిని ప్రతి గొంతుక ముక్తకంఠంతో వర్ణిస్తూ, గడప గడపకు ఆశీర్వదిస్తున్నారని మండల కేంద్రం సచివాలయం -2 పరిధిలో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోడిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు తెలిపారు. వృద్ధులమైన తామంతా మూడు పూటలా ఒకరి పైన ఆధారపడకుండా కడుపు నిండా తిండి తినడానికి కారణం 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలంటీర్ ఇంటి వద్దనే పెన్షన్ అం దజేయడమేనని, గతంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. ఏనాడుకూడా వివక్షత అన్న పదంకు చోటు ఇవ్వకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందజేయడం జరుగుతుందని ఇంత పెద్ద ఎత్తున గతంలో ఎన్నడూ కూడా కార్యక్రమాలు చేపట్టలేదని, జగనన్న ఎప్పుడూ కూడా తాను చెప్పిన మాటను మరువలేదని డిప్యూటీ సీఎంకు తెలిపారు. రెండవ రోజున ఏకధాటిగా సుమారు ఆరు గంటలు విరామం లేకుండా 970 గృహాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుని నవరత్నాలు ప్రజలకు అందుతున్నాయా లేదా మీ సమస్యలు ఏమిటి ఇక్కడ మంచినీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, ప్రజల ఆరోగ్యం తెలుసుకుంటూ, సమస్యలు తెలుసుకుంటూ ప్రతి గడపకు తిరుగుతూ అడగడం జరిగింది. ఉన్న ప్రతి ఇంటికి లక్షల వరకు లబ్ధి చేకూర్చడం జరిగిందని వెల్లడించారు.

**నూతన రేషన్ కార్డులు అందజేత...**

నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధి దారులకు మంత్రి అందజేశారు. అనంతరం పెంచిన రూ.3వేల పింఛను పలువురికి అందజేశారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెందుర్తి నుంచి మళ్లీ "అదీప్"కే ఛాన్స్!!!

7వ పేజీ తరువాయి..

అభ్యర్థిగా పంచకర్ల రమేష్‌బాబు పోటీ చేస్తారన్న ప్రచార నేపథ్యంలో అదీప్‌రాజ్‌కు ఈ మారు మొండిచేయి ఎదురవుతుందని, కాపుల నుంచి అభ్యర్థిని ఎంపిక చేస్తారన్న ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటు మంత్రి అమర్‌నాథ్, అటు కంచిపాటి విశ్వనాథనాయుడు కాపు వర్గానికే చెందన వారు కావడం ఈ ఊహాగానాలకు బలం చేకూరింది. అయితే చిట్టచివరకు సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నెంరెడ్డి అదీప్‌రాజ్ వైపే వైకాపా అధిష్టానం ఆసక్తి కనబరుస్తున్నట్టు సమాచారం. మొత్తం మీద గురువారం వైకాపా విడుదల చేసే మూడవ ఇంఛార్జి నియామకాల జాబితాలో ఈ విషయం నిర్ధారణ అవుతుందని అదీప్‌రాజ్ అభిమానులు, కార్యకర్తలు బాహాటంగా చెబుతుండడం గమనార్హం.

# 18 లోగా జలజీవన్ మిషన్ గ్రామ జలసంఘం బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలి

**- ఏపియం ఆదినారాయణ**

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

జలజీవన్ మిషన్ పథకంలో ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరు ఇచ్చే పనులకు అవసరమైన గ్రామ జలసంఘం పేరు మీద ఈనెల 18 తేదీలోపు బ్యాంక్‌ల్లో జీరో ఖాతాలను ప్రారంబించి ఆవివరాలను వెంటనే అందించాలని వెలుగు సిసిలకు రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ ఆదేశించారు. బుధవారం మండల వెలుగు కార్యాలయంలో సిసిలతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏపియం ఆదినారాయణ మాట్లాడుతూ కమ్యూనిటీ కాంట్రాక్ట్ పనుల కొరకు 9 మంది మహిళా సంఘం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో 11 మంది కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 9 మందితో బ్యాంక్ ఖాతాలను ప్రారంబించి వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, సిసిలు సూర్యనారాయణ, నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, నానిబాబు, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు వలంటీర్లు

జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా వాల్యుసంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా తమ సేవలు ద్వారా అందించినందుకు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారికి ఆత్మీయతాకానుకలు అందించే కార్యక్రమంను అవంతి ఇంజనీరింగ్‌కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రాబోవు సంక్రాంతి పండుగనుపురష్కరించుకుని కేక్‌ను కట్‌చేసి అవంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుతానికి , ప్రజలకు మధ్య జగనన్న నియమించిన వారధులు వాలంటీర్లు , మీరంతా జగనన్న మానస పుత్రులు, పుత్రికలు అన్నారు. మీపై జగనన్న ఎంత నమ్మకం ఉందంటే పాలన యంత్రాంగంనే మీకు అప్పగించారని, ప్రజలకు ఏం పథకం అందాల్నా మీ సంతకం లేనిదే అందే పరిస్థితి లేదని, మీరు గడపగడపకు వెళ్ళివారిసమస్యలు అడిగి తెల్సుకునిప్రజలకు అందిస్తున్న సేవలు ఎనలేనివని, ప్రభుత్వ అధికారులు నాయకులు మనమంతా కలిసిభాధ్యతతోపనిచేసిప్రజలకు సేవలందిస్తే ఓ సుభిక్షమైన పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ప్రత్యరుథులు అవేమి వాలంటీర్ ఉద్యోఆలు ఇంటింటికి తిరిగి సంచులు మోసుకునే ఉద్యోగం అన్నారుఅదే ప్రత్యరుథులు మాకు మీరు అధికారం ఇస్తే ఇవే గ్రామ, సచివాలయాలు వాలంటీర్లతో మీ వద్దకే సేవలు అందించడం చేస్తామని , అలాగేప్రజలకు ఇలాగే ఉచిత పథకాలు ఇస్తే మనరాష్ట్రం మరో శ్రీలంక అవుతుందన్నారు.అన్ని వర్గాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి సామాజిక న్యాయాన్ని అందించడమే లక్ష్యంగా తీసుకున్న విధానంలో భాగంగాసామాజిక న్యాయశిల్పం-డా.బిఆర్ అంబేడ్కర్ స్మృతుల పేరిట ఈనెల 19న ప్రారంభం కాబోయే 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ పోస్టర్‌ను అవంతి దళిత నాయకులు, మండల వైసిపి నాయకులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం అవంతిశ్రీనివాసరావు, శివనందీస్‌బాబు, శ్రావన్‌కుమార్ చేతుల మీదుగా ప్రభుత్వ పాలన యాంత్రాంగంలో గల వారధులైన వారికిసంక్రాంతి శుభాకాంక్షలుతెలిపి పండుగ కానుకలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన ఆత్మీ విందును విచ్చేసిన వారందరికి వడ్డించారు. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా రీజినల్ యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివనందీష్‌బాబు, భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు శ్రావణ్‌కుమార్, భీమిలి మండలం వైసిపి శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్నవారు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వలంటీరుకు అండగా వైకాపా నేత పత్నిరావు



గాజువాక , జనవరి 10, ప్రభాతవార్త

ఎటువంటి కారణం లేకుండా వలంటీరును సచివాలయం అధికారులు తొలగించడంతో రోడ్డున పడిన వాలంటీర్ రాగ మండల శ్రీదేవికి నగర వైకాపా ప్రధాన కర్యదర్శి సరగడం పత్నిరావు అండగా నిలిచారు.బుధవారం తిరిగి ఆమెను విధులలోకి చేర్పించారు. జీవీయంసీ 60వ వార్డు పవనపుత్ర కాలనీ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా వాలంటీర్ రాగ మండల శ్రీదేవిని ఎటువంటి కారణం చూపకుండా ఆమెను సచివాలయం అధికారులు తొలగించడంతో ఆవేదనకు గురైంది. రెండునెలలుగా జీతం రాకపోవడంతో ఆర్థికంగా ఎంతో ఇబ్బందులు పడుతూ తన ఉద్యోగం తనకు ఇమ్మని సచివాల యం అధికారులు చుట్టు తిరిగింది. దీంతో ఫలితం లేకపోవడంతో ఈ విషయాన్ని నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందిస్తూ సచివాలయం అధికారులు, జోనల్ కమిషనర్ దృష్టికి దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ఆమెను తిరిగి విధులలో తీసుకుంటామని జోనల్ కమీషనర్ హామీ ఇవ్వడంతో తోటి సచివాలయం సిబ్బంది పత్నిరావుకు అభినందనలు తెలిపారు. ఇది జగన్మోహన్‌రరెడ్డి ప్రభుత్వం అని, మహిళలకు అన్యాయం జరిగితే సహించేది లేదని పత్నిరావు అన్నారు. సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకున్న జెడ్సీకి కృతజ్ఞతలను తెలిపారు.

# పోరాడితే పోయేది 'బానిస సంకెళ్లే'..!




కొయ్యూరు, జనవరి10, ప్రభాతవార్త

తమపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినా, తమను ఏమాత్రం పట్టించుకోకపోయినా తాము మాత్రం ఆందోళనను మరింత ఉధృతంచేస్తామని, వెనకాడేదిలేదని, పోరాడితే పోయేది బానిససంకెళ్ల మాత్రమేనని అంగనవాడియూనియన్ నేతలు భీష్మించారు. ఈమేరకు 30రోజైన బుధవారం మండలకేంద్రంలో సాగుతున్న అంగనవాడికార్యకర్తలు, హెల్పర్ల దీక్షాశిబిరంవద్దకు గొలుగొండ ప్రాజెక్టునుండి ఎం.భ్రమరాంబిక, యూనియన్‌జిల్లా కార్యదర్శి ఎం.మంగతాయారు. ఆర్.సత్య విచ్చేసి, పోరాటపంథా, పట్టుదల గూర్చి అంగనవాడికార్యకర్తలకు, హెల్పర్లకు నూరిపోసారు. ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడినా ఏ ఒక్కరూ అదరవద్దు, బెదరవద్దనీ, ఎవరూ దీక్షను విరమించుకోవద్దని కోరారు. రూ.500 ఉన్న వేతనాన్ని ఈరోజు రూ.13వేలకు సాధించామంటే గతపోరాటాల ఫలితమేనని, ఇప్పుడు కూడా రూ.26వేలు సాధించుతీరుదామని ధీమా వ్యక్తంచేసి ఉత్తేజపరిచారు. తమను ఉద్యోగాల నుంచి తొలగించినా, మరలా తమను నియమించక తప్పదని, కఈఆవున ఎవరూ ఆందోళన చెందవద్దని ధైర్యం నూరిపోసారు. కార్యక్రమంలో సిఐటియునేత ఎస్.సూరిబాబు, కొయ్యూరు ప్రాజెక్టుఅంగనవాడి వర్కర్ల,హెల్పర్ల యూనియన్‌నేతలు జి.అచ్చియమ్మ, ఎల్.ముత్యాలమ్మ, పివిరమణమ్మ, ఎల్.రత్నకుమారి, జిపిరమ్యలత, కె.రాజేశ్వరి, ఎ.అమ్మాజి, ఎం.వెంకటలక్ష్మి, ఎస్.సంతోషం, జె.భారతి, కె.నూకరత్నం, పి.సత్యవేణి, డి.దేవి పాల్గొనగా, విఒఎలు కె.మల్లేశ్వరరావు, కె.రామన్నదొర, కె,పాపారావు, రూపావతి మద్దతు ప్రకటించారు.

# యువతతో 'ఆటలు'..పక్కదోవపట్టించే 'మాటలు'..!

**- 'ఆడుదాం..ఆంధ్రా'క్రీడలపై జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ సెటైర్**

కొయ్యూరు, జనవరి10, ప్రభాతవార్త



అధికారానికి రాకముందు జాబ్‌క్యాలండర్ అంటూ, ఉపాధిఅవకాశాలు అంటూ యువతకు హామీలు గుప్పించిన సిఎంజగన్, అధికారంలోనికి వచ్చాక యువతను ఏమాత్రం పట్టించుకోలేదని, దీనితో ఆగ్రహంతో ఉన్న యువతను పక్కదోవ పట్టించుకునేందుకు 'ఆడుదాం..ఆంధ్ర'పేరుతో క్రీడల ఆటలు ఆడుతూ, మాటలతో మభ్యపెడుతున్నారని టిడిపినేత, జిసిసిమాజిచైర్మన్ ఎంవివిప్రసాద్ సెటైర్ విసిరారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-ఐదేళ్లలో ఒక్క జాబ్‌తీయలేదని, మెగాడిఎస్సీ లేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యంగా గిరిజనప్రాంతంలో చట్టవ్యతిరేకపాలన సాగుతోందన్నారు. గిరిజనహక్కులను వైసిపిప్రభుత్వం ఒక్కొక్కటిగా హరిస్తోందన్నారు. ఉద్యోగాలులేక, ఉపాధిలేక యువత ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఉద్యమబాట పట్టేస్తితిలో ఉన్నారని, ఇది గమనించిన ప్రభుత్వం 'ఆడుదాం..ఆంధ్ర'అంటూ యువతను మభ్యపెడుతూ, వారి జీవితాలతో ఆటలాడుతోందన్నారు. ఆదివాసీ ద్రోహి జగన్ రానున్న ఎన్నికల్లో ఆదివాసీఓట్లు ఎలా అడుగుతారని? ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గిరిజనులంతా సంఘటితంగా వైసిపికి బుద్ధిచెప్పాలన్నారు. ప్రస్తుతం యువతకు ఉపాధి అవకాశాలకోసం వలసలు వెళ్లిపోతున్న దౌర్భాగ్యపరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబుతోనే యువతకు అలాగే రాష్ట్రభవిష్యత్‌కు గ్యారంటీ ఉంటుందని అన్నారు. సంపూర్ణ మద్యపాననిషేధం అన్న సిఎంజగన్ ఇప్పుడు ఏ మొహంపెట్టుకుని ప్రజలముందుకు వెళ్తారని ఎంవివిప్రసాద్ ఎద్దేవాచేసారు.

# కోరాపుట్ - బైగూడ కొత్తగా వేసిన డబుల్ లైన్‌ను సీఆర్ఎస్ తనిఖీ



విశాఖసిటీ, జనవరి 10 ప్రభాతవార్త

కోరాపుట్ - సింగపూర్ రోడ్డు డబ్లింగ్ ప్రాజెక్టుకు కోసం దామన్‌జోడి -బైగూడ స్టేషన్ల మధ్య నూతనంగా నిర్మించిన 14.6 కిలోమీటర్ల డబుల్‌లైన్‌ను సౌత్ ఈస్టర్న్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్ మిశ్రా క్షుణ్ణంగా పరిశీలించారు. వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజరు సౌరబ్ ప్రసాద్ , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.శ్రీనివాసరావు, చీఫ్ ఇంజనీర్ కె.ధనుంజయరావు, రైల్వే సేఫ్టీ కమిషనర్‌తో పాటు ఛీఫ్ బ్రిడ్జి ఇంజనీర్ వివిస్‌కె రాజ్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. నూతనంగా నిర్మించబడిన విభాగం 60 కిలోల పట్టాలతో వేయబడింది. ప్రధాన చిన్న వంతెనలు పంపులు 25టి యాక్సిల్‌లోడ్‌కు అనుగుణంగా నిర్మించబడ్డాయి. తనిఖీ విజయవంతంగా పూర్తయిందని స్పీడ్ ట్రయిల్స్ విజయవంతంగా నిర్వహించ బడుతుందని పూర్తి స్థాయిలో చేయబడింది. కోరాపుట్ - రాయగడ లైను డబ్లింగ్ ప్రాజెక్టులో భాగం నిర్మాణ సంస్థ సివిల్ ఇంజనీరింగ్ సిగ్నల్ అండ్ టెలికామ్, ఎలక్ట్రికల్ విభాగాలు వాల్తేరు డివిజన్ దగ్గర సమన్వయంతో కార్యకలాపాలు నిర్వహించనున్నారు.

# నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

**- రూ. 7,100 నగదు స్వాధీనం**

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం పాతవెలగలపాలెం గ్రామశివారున బుధవారం మద్యాహ్నం పేకాట స్థావరంపై జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావు సిబ్బందితో దాడులను నిర్వహించారు. ఈదాడుల్లో ఇద్దరు వెలగలపాలెం, వీరభద్రపురం, దోనెలపాలెం గ్రామాలకు చెందిన నలుగురుని పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద రూ.7100 నగదు, పేకముక్కలను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రాజ్‌కుమార్, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు ఆడకుండా ముందస్తులో భాగంగా రెండు కేసుల్లో ఐదుగురు పట్టుకుని బైండోవర్ చేసి మండల మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చామని ఎస్ఐ అన్నారు.

# అంగన్వాడీ దీక్షల్లో వర్కరుకు తీవ్ర అస్వస్థత



రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలం టూ రాజవొమ్మంగిలో అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టి దీక్షలు 30 రోజుకు చేరాయి. 30 రోజుకు బుధవారం దీక్షకు వచ్చిన లాగరాయి అంగన్‌వాడీ సెంటర్ .2 వర్కరు మంగయ్యమ్మ ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ప్రక్కనే ఉన్న ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో చెట్టు నీడ ప్రాంతానికి తరలించారు. వర్కరు మంగయ్యమ్మకు జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల, సిఐటియు నాయకులు పుట్టా రామరాజులు మాట్లాడటం జరిగింది. ఆందోళన చెందవద్దని అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో నీకు యూనియన్ అండగా ఉంటుందని నిర్మల బరోసాని ఇచ్చారు. పుట్టా రామరాజు, నిర్మల, చిన్ని కుమారి, వెంకటలక్ష్మి, హెల్పరు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల దినసరి వేతనం పెంచాలి

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త



ఉపాధిహామీ వేతనదారులకు దినసరి కనీస వేతనం రూ.272 కల్పించాలని రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. బుధవారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ వేతనదారులు నూరుశాతం పనిదినాలు పూర్తి అవ్వడానికి కృషి చేయాలన్నారు. ఆదార్ సీడింగ్ పూర్తి కావాలన్నారు. కొత్తగా గుర్తించిన పనులకు ఎస్టిమేట్లు వేసి ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏలు సుబ్బారెడ్డి, పెంటన్నదొర, రాజబాబు, లక్ష్మమ్మ, లోవకుమారి, శ్రీనివాస్, దుర్గాశ్రీను, రాజబాబు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పదోతరగతి పరీక్షలకు 469 మంది విద్యార్థులు సిద్ధం

**మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర**



రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల 10 ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈఏడాది పదోతరగతి చదువుతున్న 469 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలను వ్రాయడానికి సిద్ధంగా ఉన్నారని మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు, రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి 99 మంది, లాగరాయి జెడ్‌పి హైస్కూల్ 21 మంది, జెడ్డంగి 30 మంది ఉన్నారన్నారు. రాజవొమ్మంగి ఎపిఆర్ బాలికోన్నత పాఠశాల నుండి 82 మంది, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఉన్నత పాఠశాల 43 మంది, బాలికల ఉన్నత పాఠశాల 15 మంది, బోర్నగూడెం బాలురు ఉన్నత పాఠశాల61 మంది, జెడ్డంగి బాలికోన్నత పాఠశాల నుండి 30 మంది, సింగంపల్లి బాలికోన్నత పాఠశాల 38 మంది, అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల నుండి 20 మంది విద్యార్థినులు పరీక్షలను వ్రాయనున్నారన్నారు. నాలుగు పరీక్షాకేంద్రాల్లో పరీక్షలు యదావిదిగా వ్రాయాల్సి ఉందని యంఇఓ 2 తూము సూరయ్యరెడ్డి అన్నారు.

# ఇవియంల ద్వారా ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాలు

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో బుధవారం జెడ్డంగి, చెరుకుంపాలెం, ఉర్లాకులపాడు గ్రామాల్లో ఓటర్లకు ఓటుహక్కును ఇవియంలు ద్వారా ఎలా వినియోగించుకోవాలనే అంశంపై సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి అవగాహన కల్పించారు. జెడ్డంగి వాల్మీకినగర్‌లో కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఇవియంలు ద్వారా ఓటుహక్కు వేయడంపై సీనియర్ అసిస్టెంట్ శాంతికుమారి గురువారం అవగాహన కల్పించారు. ప్రతీ విద్యార్థి ఓటు హక్కు అవశ్యకతను తెలుసుకుని గ్రామాల్లో తెలుపాలని డిప్యూటీ తహాశీల్దార్ అల్లు సత్యనారాయణ సూచించారు. సింగంపల్లి, వట్టిగడ్డ, తంటికొండ, దూసరపాము గ్రామాల్లో ఓటుహక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన సదస్సులు జరిగాయి, ఈకార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ, త్రినాద్, సొసైటీ మెంబరు కనిగిరి పరంజ్యోతిరాజు, ఉపసర్పంచ్, జిల్లా వైకాపా బిసిసెల్ అధ్యక్షులు అధికారి సత్యనారాయణ, భారతి, సరస్వతి, మహాలక్ష్మి, బియల్‌ఓలు పాల్గొన్నారు.

# వేసవిలో అగ్నిప్రమాదాలకు గురికాకుండా అడవులను కాపాడాలి

**సబ్‌డిఎఫ్ఓ శ్రీరామారావు**



రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

వేసవిలో అడవులను అగ్నిప్రమా దాల బారి నుండి కాపాడటంపై ప్రత్యేక దృష్టి సారించాలని అడ్డతీగల సబ్‌డిఎఫ్ఓ శ్రీరామారావు అటవీ సిబ్బందికిసూచించారు. తొమ్మిదో తేదీన రాజవొమ్మంగి రేంజ్ కార్యా లయం వద్ద రేంజర్ సెహన్‌షా అధ్యక్షతన అటవీ సిబ్బందికి సమావేశం జరిగింది. ఈసందర్భంగా సబ్‌డిఎఫ్ మాట్లాడుతూ అడవులలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. వన్యప్రాణాల సంరక్షణ కూడా చూడాలన్నారు. వన్యప్రాణాలు వేట కోసం విద్యుత్ వైర్లు పెడితే ముందుగా సెక్షన్ ఆఫీసరు, రేంజర్‌కు తెలుపాలన్నారు. అనంతరం ప్రభాతవార్తతో సబ్‌డిఎఫ్ఓ మాట్లాడుతూ ఇటీవల ఎల్లవరంలో బయటకు వచ్చి చిరుతపులి పిల్లతో కలిసి సంచరిస్తున్నట్లు గురింగుర్తించామన్నారు. దారితప్పడం, కుక్కలు వేట కోసం బయటకు వస్తాయన్నారు. వన్యప్రాణాలు సంరక్షణ 1972 సం.చట్టం వలన నేడు చాలా ఉపయోగకరమన్నారు. వన్యప్రాణాలు గుర్తింపుకు మారేడుమిల్లి, రంపచోడవరం, ఇందుకూరుపేట సమీప అటవీప్రాంతాల్లో కెమోరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సూదికొండ అటవీప్రాంతంలో 1963 సం.కు చెందిన 5 హెక్టార్లు టేకు, రాజవొమ్మంగిలో 55 హెక్టార్లులో టేకు వనాలు పక్వదశలో ఉన్నాయన్నారు. వీటిని నరికి రాజమండ్రి అటవీ వేలం కేంద్రాలకు తరలిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రేంజర్ సెహన్‌షా సెక్షన్ ఆఫీసర్లు సుబ్బయ్యమ్మ, అర్జున్, రాము, బాలాజీ, రైటర్‌మధు, బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# కా.బన్నిన మల్లయ్య సేవలు చిరస్మరణీయం

**17వ వర్ధంతిలో సిపిఐ నేతలు బాలేపల్లి వెంకటరమణ**

కొయ్యూరు, జనవరి10, ప్రభాతవార్త

కా.బన్నిన మల్లయ్య పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని అనకాపల్లిజిల్లా సిపిఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, కార్యవర్గసభ్యులు గురుబాబు, గొలుగొండమండల కార్యదర్శి మేకాభాస్కరావు అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని అంతాడ పంచాయితీ, కొత్తపల్లిలో కా.బన్నినమల్లయ్య 17వ వర్ధంతిని మండల సిపిఐకార్యదర్శి ఇరువాడదేవుడు అధ్యక్షతన నిర్వహించారు. కా.బన్నిన మల్లయ్య స్మారకస్థూపంవద్ద పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన స్మారకసభలో వక్తలు మాట్లాడుతూ-మల్లయ్య ఆధ్వర్యంలో పార్టీ బాగా బలోపేతమైందన్నారు. అనకాపల్లిజిల్లా ఎఐఎస్ఎఫ్ కార్యదర్శి రాధాకృష్ణ, అల్లూరిజిల్లా సిపిఐ కార్యవర్గసభ్యులు ఉల్లిసత్యనారాయణ, గిరిజనసమాఖ్య జిల్లా అధ్యక్షులు దర్శిసతీష్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లాఅధ్యక్షులు వియ్యపునానాజి, స్థానిక సర్పంచ్ సుర్లచంద్రరావు, నేతలు గండేపల్లినూకరాజు, మల్లయ్య కుటుంబసభ్యులు, అభిమానులు పాల్గొని కా.బన్నిననూకరాజు, వెలుసూరి లక్ష్మణరావు చిత్రపటాలకు కూడా నివాళులర్పించడం జరిగింది.



# సిఎం సహాయ నిధి నుంచి మూడు లక్షల చెక్కు పంపిణీ



గొలుగొండ జనవరి 10, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మూడు ఏళ్ల క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి సియం సహాయ నిధినుండి మూడు లక్షల చెక్కును నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ తనక్యాంపు కార్యాలయంలో అందజేసారు. నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం పంచాయితీ శివారు జానకిరామపురం గ్రామానికి చెందిన సుర్ల రవి మూడేళ్ళ క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు వైసిపి కార్యకర్త కావడం,కుటుబానికి దిక్కుగా ఉన్న వ్యక్తి అకాలంగా చనిపోవడంలో ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేసారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధినుండి 3లక్షల చెక్క రావడంలో ఎమ్మెల్యే చేతులు మీదిగా మృతిడి బార్యకు అందజేసారు. మృతుడు రవికి బార్య ఇద్దరు అడపిల్లలు ఏడా,3ఏళ్ళ వయస్సు కల్గి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు, స్ధానికి సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మీ,యూత్ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు,పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సచివాలయాల కన్వీనర్ కోరుప్రోలు ఫణిశాంతారాం, రాయపురెడ్డి రామకృష్ణ,రాయపురెడ్డి నానిబాబులు తదితరులు పాల్గొన్నారు.

# జీ తెలుగు సంక్రాంతి సంబరాలు

ఆరిలోవ,, జనవరి 10, ప్రభాతవార్త

బుల్లితెర తారలు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. యాంకర్ రవి, వర్షిణి నటుడు రాజశేఖర్, జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహాంతో కోలాహాలంగా సాగతుందని, రకరాల వంటలు, పండి వంటలు, స ంప్రదాయాన్ని , సంస్కృతిని ఇనుమడించేలా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన అతిపెద్ద ధాలీని తయారు చేసిందన్నారు. రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్ గా వ్యవహారించగా జీ తెలుగు నటీనటులతో పాటు, నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారన్నారు. 'సలార్' సినిమాలో నటించిన బాల నటులు చేసిన స్కిట్లు, చేసిన అల్లరి వినోదాన్ని పంచుతుందని ఈ సంక్రాతి వేడుకలో హానుమాలన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుందన్నారు. ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగ జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు.

# క్రీడానైపుణ్యాన్ని వెలికితీసేందుకే 'ఆడుదాం..ఆంధ్రా'

## మండల స్థాయి పోటీలను ప్రారంభించిన ఎంపిపి బడుగు రమేష్

కొయ్యూరు, జనవరి10, ప్రభాతవార్త



గ్రామాల్లోని యువతలో దాగిఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికితీసి, ప్రపంచానికి పరిచయం చేసేందుకే సిఎంజగన్ 'ఆడుదాం..ఆంధ్ర' పేరుతో క్రీడాపోటీలను నిర్వహించతలపెట్టినట్టు ఎంపిపి బడుగురమేష్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పోలీసుగ్రౌండ్‌లో మండల స్థాయి క్రీడాపోటీలను ఆయన తహాశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఒ లాలంసీతయ్య, మండల వైసిపిఅధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- క్రీడలతో యువతకు పరోక్షంగా ఉపాధి అవకాశాలతోపాటు ప్రత్యక్షంగా కీర్తి ప్రతిష్ఠలు చేకూరుతాయన్నారు. తమలో క్రీడానైపుణ్యం ఉన్నప్పటికీ దానిని ప్రదర్శించేందుకు ఎటువంటి వేదిక లభించక ఎంతోమంది క్రీడాకారులు మారుమూల గ్రామాల్లో మగ్గిపోతున్నారని, అటువంటి వారికి ఈ ఆడుదాం..ఆంధ్ర ఒకమంచి అవకాశమని ఎంపిపి రమేష్ అభిప్రాయపడ్డారు. కాగా బుధవారం మండలంలోని వివిధ గ్రామసచివాలయాల పరిధినుండి వచ్చిన క్రీడాకారులకు క్రికెట్, ఖోఖో, వాలీబాల్, షటిల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపినేత గాడిసత్యనారాయణ, చీడిపాలెంసర్పంచ్ సోమన్నదొర, పలువురు పంచాయితీకార్యదర్శులు, సిబ్బంది, పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

# కళామతల్లి ముద్దుబిడ్డ 'కొరియోగ్రాఫర్ కిముడుశ్రీను'

## నివాళులర్పించిన గ్రామపెద్దలు, పలువురు కళాకారులు



కొయ్యూరు, జనవరి10, ప్రభాతవార్త

కొరియోగ్రాఫర్, ఈవెంట్‌మేనేజర్ కళామతల్లి ముద్దుబిడ్డ అనీ, అతని మరణం కళాలోకానికి తీరనిలోటని పలువురు గ్రామపెద్దలు,తోటి కళాకారులు అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని మర్రిపాలెంలో దివంగత కొరియోగ్రాఫర్ కిముడుశ్రీను పెద్దఖర్మను ఘనంగా నిర్వహించారు. పలువురు కిముడుశ్రీను చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా గ్రామపెద్ద, వైసిపినేత, నృత్యకళాకారుల గౌరవఅధ్యక్షులు సురేష్‌పట్నాయక్, సీనియర్ కొరియోగ్రాఫర్ భరత్, తోటికళాకారులైన అధ్యక్షులు సరమండసాయికిరణ్, ఉపాధ్యక్షులు పల్టాసింగి అశ్వినికుమార్, సమిరెడ్డిరాము, కొయ్యూరు జోనల్ ఇన్‌ఛార్జి పవన్‌కుమార్, తదితర కళాకారులు మాట్లాడుతూ-కొరియోగ్రాఫర్‌గా ఉత్తమప్రతిభ కనబర్చిన శ్రీను, ఈవెంట్‌మేనేజర్‌గా పలువురికి ఉపాధిఅవకాశాలు కల్పించారని కొనియాడారు. అలాగే శ్రీను కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సంధర్భంగా కిముడుశ్రీను జ్ఞాపకార్థం కళాకారుల కుటుంబమంతా సుమారు 400వందల బాక్సులు అందజేసారు.

# నేవీ చిల్డ్రన్ స్కూల్‌లో వార్షిక అథ్లెటిక్ మీట్





విశాఖసిటీ, జనవరి 10 ప్రభాతవార్త

నేవీ చిల్డ్రన్ స్కూల్, నౌసేనాబాగ్ , సెకండరీ వింగ్, ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ది ఫిట్‌నెస్ ఫెస్టివల్ -రాస్,రంగ్,తరంగ్ అనే వార్షిక అథ్లెటిక్ మీట్‌ను నిర్వహించారు. అథ్లెటిక్ లో విద్యార్థులు తమ ప్రతిభను చూపేందుకు ఉత్సాహం చూపించారు. అథ్లెటిక్ ఎక్సలెన్స్ యొక్క ముఖ్యమైన వేడుకలో ముఖ్యఅతిథిగా రియల్ అడ్మెనెల్సన్ డిసౌజా, ఎన్ఎమ్ సీఎస్ఓ (టెక్)హెచ్,క్యూ.ఈ.ఎన్.సి ,ఫైలాన్ డిసౌజా పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అత్యంత ఉత్సహంగా ప్రారంభించారు. విద్యార్థులు అనేక క్రీడలు, కార్యకలాపాలలో పాల్గొన్నారు.

# పాడేరు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ బిఎ,బికాం,బిఎస్సీ కోర్సుల్లో అడ్మిషన్లు

## 31వ తేదీలోగా అడ్మిషన్లను విద్యార్థులు పొందాలి

పాడేరు,జనవరి10,ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం-128 ద్వారా డిగ్రీ బిఎ,బికాం,బిఎస్సీ కోర్సులలో అడ్మిషన్లు పొందేందుకు ఈనెల 31వ తేదీ వరకూ విద్యార్థులకు అవకాశం ఉందని అధ్యాయన కేంద్రం కో ఆర్డినేటర్ ఎ,మురళీధర్‌రావు పేర్కొన్నారు. ఈ అడ్మిషన్లు ప్రకృయ ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు.అలాగే వెబ్‌సైట్‌లో విద్యార్థుల యొక్క సమాచారం నమోదు చేసి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని అధ్యాయన కేంద్రంలో వెరిఫికేషన్ చేయించుకుని అడ్మిషన్ ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. ఈ అడ్మిషన్లకు ఇంటర్ పాసైన విద్యార్థులు,ఐటిఐ,డిప్లోమా,పాలిటెక్నిక్,ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు అర్హులన్నారు. అడ్మిషన్లకు కావలసిన జెరాక్సులు ఎస్ఎస్‌సి,ఇంటర్, కులధృవీకరణ,ఆధార్,రెండు పాస్ ఫోటోలు, రెండు సెట్‌లు అధ్యాయన కేంద్రంలో అందజేయాలన్నారు. పరీక్షాఫీజు ద్వితీయతృతీయ సంవత్సరం విద్యార్థులు సెమిస్టర్ 3,5 పరీక్షా ఫీజు చెల్లించడానికి ఈనెల 15వ తేదీ వరకూ గడువు ఉందని ఆయన తెలిపారు.కావునా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం 9490458695,7382929728,9494372020 సెల్ నెంబర్లకు విద్యార్థులు సంప్రదించాలని అధ్యాయన కేంద్రం కో ఆర్డినేటర్ మురళీధర్‌రావు సూచించారు.

# పాడేరులో కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

పాడేరు,జనవరి10,ప్రభాతవార్త



అంగన్‌వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మె దీక్షలు బుధవారంతో 30వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ధీక్షా శిబిరంలో అంగన్‌వాడీలు జగనన్న సంక్రాంతి కానుకగా అక్కా చెల్లమ్మలకు ఎస్మా, షోకాజ్ తాంబులాలు కానుకగా ఇచ్చారంటూ నినాదాలు చేస్తూ తక్షణమే అంగన్‌వాడీలు సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేసారు. ఈ ధీక్షా శిబిరంలో సిఐటియు. అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్రా పోటీలు

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమోన్నత పాఠశాలల్లో బుధవారం ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి పోటీలు జరిగాయి. రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్, షటిల్ పోటీలు, ఆశ్రమోన్నత పాఠశాలలో వాలీబాల్, కబాడీ పోటీలు జరిగాయి. మండలంలో గల 16 సచివాలయాల నుండి 16 వాలీబాల్ టీమ్‌లు, 16 క్రికెట్ టీమ్‌లు పోటీ పడ్డాయి, వాలీబాల్‌లో దూసరపాము, రాజవొమ్మంగి.2, వంచంగి, కింద్ర, రాజవొమ్మంగి..1చ జెడ్డంగి, చికిలింత, లోదొడ్డి జట్లు గురువారం పోటీకి తలపడతాయని యంపిడిఓ విజయరంగారావు అన్నారు. క్రికెట్‌లో రాజవొమ్మంగి.1, లబ్బర్తి, శరబవరం, వాతంగి, జెడ్డంగి, అమీనాబాద్, చెరుకుంపాలెం, వంచంగి జట్ల మద్య పోటీ జరుగనుంది. కబాడీలో రాజవొమ్మంగి..2, షటిల్‌లో చెరుకుంపాలెం టీమ్ గెలుపొందిందని యంపిడిఓ వెల్లడించారు. మండలంలో అన్ని గ్రామాలు నుండి 600 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్‌రాజు, మండల వైస్ యంపిపిలు చప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, యంఒటి చెక్కా రమేష్, వైసిపి నేతలు జుర్రా జాన్‌బాబు, కనిగిరి వీరబాబు, క్రీడాకారులు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు పిఇటీలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు జీతాలు పెంచుతూ జీవో ఇచ్చే వరకూ సమ్మె ఆగదు



## యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

అంగన్వాడీలకు జీతాలు పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసే వరకూ సమ్మ ఆగే ప్రశక్తి లేదని అంగన్‌వర్కర్లు, హెల్పర్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల అన్నారు. రాజవొమ్మంగిలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ అద్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో చేస్తున్న సమ్మె 30వ రోజుకు చేరింది. స్థానిక ఆర్అండ్‌బి అతిధి గృహం ఎదురుగా దీక్షా శిబిరం వద్ద అంగన్‌వాడీలు రౌండ్ సర్కిల్‌లో నిరసన తెలిపారు. 30 రోజులకు సూచిస్తూ అంకెల్లో కూర్చొన్నారు. 30 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమని నిర్మల అన్నారు. ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పుట్టా రామరాజు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, రమణ, రమణి, మంగ, సుందరమ్మ, రత్నం, మేరీ, రాధ, భవాని, రాజేశ్వరి, లక్ష్మి, వీరయ్యమ్మ, వీరలక్ష్మి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# సీఎస్ఓగా బాధ్యతలు స్వీకరించిన రియల్ అడ్మ్ ఎం.మురళీమోహన్ రాజు



విశాఖసిటీ, జనవరి 10 ప్రభాతవార్త

హెచ్,క్యూ,ఈ,ఎన్,సీ లో సీ.ఎస్.ఓ (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్) గా రియల్ అడ్మ్ ఎం.మురళీ మోహన్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. కోరుకొండలోని సైనిక్ ,ఎన్‌డీఏ పూర్వ విద్యార్థి గా ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం నుండి వచ్చిన రియల్ అడ్మ్ ఎమ్ఎమ్ఎమ్ రాజీ 1990 లో నియమితులయ్యారు. రష్యాలో ఐఎన్ఎస్ తబార్‌ను ప్రారంభించడంతో పాటు వివిధ కీలక పాత్రల్లో సేవలందిస్తూ విశిష్టలాజిస్టిక్స్ వృత్తిని కలిగి ఉన్నారు. వెస్ట్రన్ ఫ్లీట్ ,ఐఎన్ఎస్ వింధ్యగిరి, ఐఎన్ఎస్ విరాట్, ఐఎన్ఎస్ తారాగిరి అండ్ ఐఎన్ఎస్ ఢిల్లీ లో నౌసినా మెడల్‌ను దక్కించుకున్నారు.ముంబైలోని నేవల్‌పే కార్యాలయాంలోనూ , వైజాగ్‌లోని మెటీరియల్స్ ఆర్గనైజేషన్‌కు నాయకత్వం వహించారు. ఈ నియమకానికి ముందు నావల్ హెచ్‌క్యూలలో కమోడోర్ (ప్రొక్యూర్‌మెంట్)గా పనిచేశారు.

# ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు చేపట్టాలి

జగదాంబ, జనవరి10, ప్రభాతవార్త



విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్‌గా పనిచేసిన రాయవలస తిరుమలరావు, ఊరు, పేరులేని ఒక కంపెనీ అధినేత కొర్లకృష్ణ అనే వ్యక్తి సహాయంతో ఉత్తరాంధ్రలో చాలా మందిని మోసం చేస్తున్నారని డాక్టర్ అశోక్‌కుమార్ ఆరోపించారు. బుధవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖప్నటం కో ఆపరేటివ్ బ్యాంక్‌లో 60 కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయని కస్టమర్లను నమ్మించి కొర్లకృష్ణ మోసాలు చేసేందుకు అవకాశం కల్పించాడని ఆరోపించారు. అర్ధరూపాయి వడ్డీకి కోట్లరూపాయలు ఇసా్తమని నమ్మిస్తు తప్పుడు అగ్రిమెంట్లు చేసి ఫ్రాంక్లిన్ చార్జిలు పేరుతో లక్షల్లో డబ్బులు వసూలుచేస్తున్నాడని ఆరోపించారు. తిరుమలరావు బ్యాంకులో తనకున్న పదవినిదుర్వినియోగం చేస్తున్నాడని హైదరాబాద్‌లో ఐడిబిఐ మహిళా బ్యాంకు మేనేజర్ పేరును వాడుతూ మోసంచేస్తున్నాడని ఆరోపించారు.మహిళలతో ఫోన్లు చేయిస్తూ ఈ విధమైన మోసాల చేస్తు లక్షల రూపాయలు ఇంతవరకు మోసంచేసారని ఆరోపించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, విశాఖపట్నంలోని ప్రజలకు , వ్యాపారవేత్తలకు ఈ రకమైన మోసగాళ్ళు, వైట్‌కాలర్ నేరస్తుల గురించి అవగాహన కల్పించడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు డాక్టర్ అశోక్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సిబిసిఐడి దర్యాప్తు చేయాలని కోరారు. ఈ విషయమై ఆర్బీఐకి కూడా ఫిర్యాదుచేయనున్నామన్నారు. విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకుఈ కేసుకు సంబంధించి విచారణ జరిపి మేనేజర్‌ను తక్షణమే తొలగించి, భాధితులకు ఆయనడబ్బును తిరిగి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని భాధితుల తరుపున డాక్టర్ గొలగాని అశోక్‌కుమార్ యాదవ్ విజ్ఞప్తిచేసారు.

# కార్మికులకు అండగా టిడీపీ

అగనంపూడి, జనవరి 10 ప్రభాతవార్త



జీవిఎంసీ పరిధిలో గల 85వ వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ఆటో కార్మికులు సింగిడి సింహాచలం సమక్షంలో టిఎన్‌టియుసి బస్సు యాత్రలో భాగంగా రాష్ట్ర టిఎన్‌టియుసి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు అనగంపూడి ఆటో కార్మికులని కలిసి వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘురామరాజు మాట్లాడుతూ కార్మికులు సమస్యలను అధిష్టానం వారి దృష్టిలో పెట్టి పరిష్కరించడానికి మార్గం చూపడానికికే రాష్ట్రమంతా ఈ బస్సు యాత్ర చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి గంతకోరు ఆప్పారావు, టిఎన్‌టీయుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు, మాజీ టిఎన్‌టీయుసి అధ్యక్షులు విల్లా రామ్మోహన్‌కుమార్,విరోతి శివాజీ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి కొర్రాయినాగార్జున , 85,79 ప్రధాన కార్యదర్శిలు విందుల రాజు, బొబ్బరి సూర్య, మహిళా అధ్యక్షురాలు కనక భవాని, సుబ్బరాజు, తలారిశ్రీనివాసరావు, ముచ్చురాజు, గొల్లవిల్లి, వెంకట్రావు, ఎలమంచిలి రమణ ,సతీష్ అటోకార్మికుల నాయకులుగంధం నందగోపాల్ పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగులకు వెంటనే వేతన సవరణ చేయాలని వాక్అవుట్

జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త



ఇన్స్యూరెన్స్ కార్పొరే షన్ ఎంప్లాయిస్ యూని యన్ ఎల్ఐసి క్లాస్1 ఎంప్లాయిస్ ఫెడరేషన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్స్యూరెన్స్ ఫీల్డ్ వర్కర్స్ ఆఫ్ ఇండియా జాయింట్ ఫ్రంట్ ఆద్వర్యంలో ఎల్ఐసి ఉద్యోగులకు వెంటనే వేతన సవరణ చర్చలు ప్రారంభించాలని కోరుతూ బుధవారం ఎల్ఐసి భవనం ముందు ఒక గంట వాక్ అవుట్ సమ్మెలో ఉద్యోగులు పాల్గొన్నారు. 2022 ఆగస్టు నుండి రావాల్సిన వేజ్‌రివిజన్ వెంటనే చేయాలని ఉద్యోగులు డిమాండ్‌చేసారు. ఎన్‌పిఎస్‌లో ఉన్న ఉద్యోగులకు యాజమాన్య షేర్ 10 శాతం నుండి 14 శాతం చేయాలని, రిక్రూట్‌మెంట్‌చేయాలని ఉద్యోగులు డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల నాయకుల కా.జి.వరప్రసాద్, వై.వెంకటరావు, కె.మోహనరావు, మూర్తి తదితరులు ప్రసింగించారు.

# బాదంపప్పు ఆరోగ్యకరమైన ట్విస్ట్‌తో హార్వెస్ట్ సీజన్

జగదాంబ, జనవరి10, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా విభిన్న సాంప్రదాయాలతో జరిపే హార్వెస్ట్ ఫెస్టివల్ వంటకాల్లో పోషకాహార బాదం తరచుగా మంచి ఆరోగ్యం యొక్క బహుమతిగా పరిగణించబడుతుందని ఫిట్‌నెస్ నిపుణులు సెలబ్రిటీ మాస్టర్ ఇన్‌స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా, మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజినల్‌హెడ్ రితికా సమద్దర్, ఇంటిగ్రేటివ్ న్యూ ట్రిషనిస్ట్ హెల్త్‌కోచ్, డాక్టర్‌రోహిణి పాటిల్ చెప్పారు.బాదంపప్పులో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయన్నారు. బాదంపప్పు జింక్ యొక్క మూలం, ఇది పెరుగుదల, అభివృద్ధిరోగనిరోధక పనితీరు నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న పోషకం అన్నారు. వాటిలో ప్రోటీన్ విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్‌కూడా పుష్కలంగా ఉన్నాయని,గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడం టైప్2 డయాబెటిస్‌ను నిర్వహించడం వరకు ఒకరి ఆహారంలో బాదంపప్పులను చేర్చడం వల్ల కలిగే బహుళప్రయోజనాలను పరిశోధన స్థిరంగా హైలైట్‌చేస్తుందన్నారు. బాదంపప్పులో అనేక పోషకాలు పలు విధాలుగా లభిస్తాయన్నారు.

# గాజువాకలో 12వ తేదీన 'పట్టాల పండుగ'

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో 40 ఏళ్లనాటి సమస్యల పరిష్కారం .. గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి



గాజువాక జనవరి10, ప్రభాతవార్త

ఏపీలో 5గురు ముఖ్యమంత్రులు మారిన, 40ఏళ్ళుగా గా పరిష్కారం కాని గాజువాకలోని ధీర్ఘకాలిక సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రరెడ్డి చొరవతో పరిష్కరించగలిగామని ఇది ముఖ్యమంత్రి జగన్ గొప్పతనం అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం గాజువాక టి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పరిష్కరారం కాని హౌస్ కమిటీ సమస్య, ఏపిఐసి, కొత్త కర్ణవానిపాలెం నిర్వాసితుల సమస్యను ముఖ్యమంత్రి జగన్ చొరవతో పరిష్కరించామని, ఈ నెల 12వ తేదీ శుక్రవారం నిర్వాసితులకు, హౌస్ కమిటీలోని అర్హులకు పట్టాలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. బిసి రోడ్డు శివాలయం ఎదురుగా ఉన్న ఖాలీ స్థలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి చేతుల మీదుగా అర్హులకు పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇంతవరకు గాజువాక ఎమ్మెల్యేలుగా ఉన్న ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో గాజువాక వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. తాను ఈ సమస్యలను పరిష్కరించేందుకు ఆహర్నిషలు కృషి చేసానని, తన కృషి ఫలించిందని అన్నారు. హౌస్ కమిటీ సమస్యలో ఉన్న భూములకు విముక్తి కల్గిస్తూ నివాసితులకు సుమారు 7200మందికి పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే పాత కర్ణవానిపాలెంలోని 119మంది నిర్వాసితులకు, ఏపిఐసి నిర్వాసితులకు కొంతమందికి పట్టాలను అందజేయనున్నట్లు తెలిపారు. దీనివలన సుధీర్ఘకాలం ఎదురుచూస్తున్న బాధితులకు ఊరట లభించనున్నదని, తనహాయంలో ఈ సమస్యలు పరిష్కారం కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి గాజువాక ప్రజల తరుపున ధన్యవాదాలు, కృతజ్ఞతలను తెలుపుతున్నామని తెలియజేసారు. నియోజకవర్గం వైకాపా కార్పొరేటర్లు, డైరెక్టర్లు, నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు, అర్హులు పాల్గొని పట్టాల పండుగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే నాగిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, మాజీ డిసిఎంఎస్ పల్లా చినతల్లి, నాయకులు మార్డపూడి పరదేశి తదితరులు పాల్గొన్నారు.


SBI | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కొత్తకోట బ్రాంచ్ (కోడ్ - 02748), అనకాపల్లి జిల్లా

**స్వాధీనత ప్రకటన**

రూల్-8(1) (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (కోడ్ - 02748) అనకాపల్లి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరియు హామీదారు(లు): 1. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ దుర్గ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : గొర్లి కృపారావు,** గరువు వీధి, రావి కమతం మండలం, కొత్తకోట, అనకాపల్లి జిల్లా. **2. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ దుర్గ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : గొర్లి కృపారావు,** ఆపరేషన్ కాలనీ, ఎస్.నెం.145-2, గరువు వీధి, రావి కమతం మండలం, కొత్తకోట, అనకాపల్లి జిల్లా **(క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం.40982789735)** వారు **తేది.26.10.2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.24,29,657/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై తొమ్మిది వేల ఆరు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది:27-10-2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.30-10-2023న డిమాండ్ నోటీసు** రిజిష్టర్డు పోస్ట్ ద్వారా జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు మిగిలిన బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్థిని **తేది.08-01-2024న నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు హామీదారులు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.26.10.2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.24,29,657/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై తొమ్మిది వేల ఆరు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది:27-10-2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్స్ మరియుఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (కోడ్ - 02748), అనకాపల్లి జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**చరాస్తి వివరములు**

**పార్ట్-1:** హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్ మరియు రావలసిన బకాయిలు.

**స్థిరాస్తి వివరములు**

**పార్ట్-2: (రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ తేది.28.09.2020, డాక్యుమెంట్ నెం.4256/2020 ప్రకారం):** విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం సబ్ రిజిష్ట్రీ, రావికమతం మండలం, కొత్తకోట గ్రామ పంచాయితీ, కొత్తకోట రెవెన్యూ గ్రామం, 16వ వార్డు, 21వ బ్లాక్, ఆపరేషన్ కాలనీ, కొత్తకోట గ్రామ సర్వే నెం.145-2 లోని 404 చ॥గ॥లు లేదా 337.44 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం ఆస్తి రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ తేది.28.09.2020, డాక్యుమెంట్ నెం.4256/2020 ప్రకారం గొర్లి కృపారావు, తండ్రి : నారాయణ గారి పేరున కలదు. **హద్దులు : స్థలం కొలతలు : తూర్పు** : 33 అ॥లు లేదా 10.065 మీ॥లు, **దక్షిణం** : 110 అ॥లు లేదా 33.550 మీ॥లు, **పడమర** : 33 అ॥లు లేదా 10.065 మీ॥లు, **ఉత్తరం:** 110 అ॥లు లేదా 33.550 మీ॥లు, **హద్దులు : తూర్పు** : గొర్లి అప్పలనాయుడు గారి ఇంటి స్థలం, **దక్షిణం** : దాతలు గొర్లి చిరంజీవి మరియు ఇతరుల మిగిలిన స్థలం, **పడమర** : దాతలు గొర్లి చిరంజీవి మరియు ఇతరుల మిగిలిన స్థలం, **ఉత్తరం:** 15 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది : 08-01-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : కొత్తకోట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్



APGVB we are with you!

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
రీజనల్ కార్యాలయం, MRO ఆఫీస్ దగ్గర, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం
ఇ-మెయిల్ : rmvisakhapatnam@apgvbank.in

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (నెం.54, 2002) క్రింద బ్యాంకుకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

**SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి /ఆస్తులను **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన కేసులలో తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అది అను పద్ధతి"** పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వెబ్‌పోర్టల్ **(https://www.bankeauctions.com)** వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారము ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకము నిర్వహించబడును

**సుజాతనగర్ బ్రాంచి కోడ్ : 3399, విశాఖపట్నం. ఫోన్ నెం.83310 43844**

ఋణగ్రహీతల పేర్లు : శ్రీ చార్లెస్ రిక్సన్ జోసెఫ్, తండ్రి. జోసెఫ్ మరియు శ్రీమతి సంధ్య కౌర్, భర్త. చార్లెస్ రిక్సన్ జోసెఫ్
హెచ్.ఎల్. ఖాతా నెం.**73160846106**
డిమాండ్ నోటీసు తేది : **04.07.2022** స్వాధీనత ప్రకటన తేది : **20.10.2022**
బకాయి మొత్తం : **తేది.04.07.2022 నాటికి రూ.20,11,353/- (అక్షరాల ఇరవై లక్షల పదకొండు వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.05.07.2022** నుండి తదుపరి వడ్డీ కాంట్రాక్షువల్ రేటు ప్రకారం మరియు ఇతర అయిన ఖర్చులు మొ॥వి

| స్థిరాస్తి వివరములు | | |
|---|---|---|
| విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్.ఆర్.ఓ పరిధిలోని, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని, చినముషిడివాడ గ్రామం యొక్క పాత సర్వే నెం.165 (సర్వే నెం. 165/6 మినహా) మరియు కొత్త సర్వే నెం.161 ప్రకారం, పట్టా నెం.532, ప్లాట్ నెం.2, 2ఎ మరియు 3 తో ఉన్న క్రాంతి నగర్ లోని మొత్తం విస్తీర్ణం 588 చ॥గ॥లులోని 74.24 చ॥గ॥లు లేదా 62.074 చ॥మీ॥లు విస్తీర్ణం గల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల **"బాలాజీ ఎన్‌క్లేవ్"** నందు క్రింది అంతస్తులోని ప్లింత్ ఏరియా 1250 చ॥అ॥లతో ఉన్న నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-1 (కామన్ ఏరియాలతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలదు. **మొత్తం స్థలం హద్దులు : తూర్పు** : 20' అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : బ్రిక్స్ ఫ్యాక్టరీ గోడ, **ఉత్తరం** : ఇతరుల స్థలం, **దక్షిణం** : గోసుల వెంకట కృష్ణం నాయుడు కొనుగోలు చేసిన ఇంటితో కూడిన స్థలం. **కొలతలు : తూర్పు వైపున** : 97'6" లేదా 29.71 మీ॥లు, **పడమర వైపున** : 97'6" లేదా 29.71 మీ॥లు, **ఉత్తరం వైపున** : 54' లేదా 16.45 మీ॥లు, **దక్షిణం వైపున** : 54' లేదా 16.45 మీ॥లు. **"బాలాజీ ఎన్‌క్లేవ్" యొక్క క్రింది అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-1 యొక్క హద్దులు : తూర్పు** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **పడమర** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, **దక్షిణం** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్. | రిజర్వు ధర రూ.29,07,000/- | ఇ-వేలం తేది & సమయం |
| | ధరావతు రూ.2,90,700/- | తేది.31.01.2024 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు |
| | బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- | |

ధరావత్తు NEFT/ RTGS ద్వారా ఖాతా నెం : **95243033873, IFSC Code: APGV0003387** నకు చెల్లించవలెను.
చెక్కులు / డిమాండ్ డ్రాఫ్ట్‌లు స్వీకరించబడవని దయచేసి గమనించవలెను.

**బయానా, డాక్యుమెంట్లు దాఖలు చేయుటకు చివరి తేది మరియు సమయము : తేది.30.01.2024 సాయంత్రం 4.00 గం॥ల వరకు**

**నియమ నిబంధనలు**

1) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మేరకు ఈ ఆస్తులకి ఎట్టి తాకట్టు ఋణ భారములు లేవు. అయిననూ వేలము వేయుచున్న ఆస్తి / ఆస్తుల టైటిల్ మరియు ఆస్తికి చెందిన క్లెయిములు / హక్కులు / బకాయిలకు సంబంధించి బిడ్లు దాఖలకు ముందుగా తమ సొంత ఆసక్తిపై వ్యక్తిగత విచారణలు చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటన ఏ విధముగానూ బ్యాంకు తరుపు ఎట్టి ప్రాతినిధ్యము లేక బాధ్యతనూ సూచింపనేరదు. బ్యాంకునకు తెలిసిన మరియు తెలియని అన్ని ప్రస్తుతము ఉన్న మరియు భవిష్యత్తులోని తాకట్టు ఋణభారములతో ఆస్తులు విక్రయించబడుచున్నది. ఏవిధమైన మూడవ పార్టీ క్లెయిములు / హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి / సెక్యూర్డ్ క్రెడిటారు ఏ విధముగానూ బాధ్యులు కాజాలరు.
2) **ఆస్తులు ఖచ్చితంగా "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అది అను పద్ధతి" అను ప్రాతిపదికన" వేలం వేయబడును.**
3) బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తులు మరియు నిర్దేశములు గురించి తనఖీ చేసి మరియు తమను సంతృప్తి పరచుకొనుట బిడ్డర్ల బాధ్యత. బయానా, డాక్యుమెంట్లు దాఖలు చేయు చివరి తేదీ వరకు బ్యాంకు పనిదినములలో **ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు** సైట్ల వద్ద ఆస్తులను తనఖీ చేసుకొనుటకు ఆసక్తి గల బిడ్డర్లు అనుమతించబడుదురు.
4) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా వెబ్ పోర్టల్ : https://www.bankeauctions.com ద్వారా ఆసక్తి గల బిడ్డర్లు తమ బయానా వివరాలు దాఖలు చేయవలెను. (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌లు https://www.bankeauctions.com తో తమ పేరు నమోదు చేసుకొనుట ద్వారా ఉచితముగా పొందవచ్చును.
5) అధీకృత అధికారి గారు బిడ్ ధర అనుమతించిన వెంటనే, విజేత అయిన బిడ్డరు వేలం పూర్తి అయిన రోజున, ధరావత్తు సరిచూచుకొని అమ్మకం ధరకు 25% విలువ అగునట్లు సొమ్ము చెల్లించవలెను. మిగిలిన 75% సొమ్మును అధీకృత అధికారి గారు వ్రాతపూర్వకంగా అనుమతించిన తేదీ లోగా లేదా అమ్మకం తేదీ నుండి 15 రోజులలోగా పూర్తిగా చెల్లించవలెను.
6) లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ కల్పించుకొనుట, డేటా అప్‌లోడింగ్, బిడ్‌దాఖలు, ఇ-బిడ్డింగ్ విధానంపై శిక్షణలలో సహాయము పొందగోరు ఆసక్తి గల బిడ్డర్లు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సి-104, సెక్టార్-2, నోయిడా-201301 (యుపి), హెల్ప్‌లైన్ నెం. 91-120-4888888** లేదా **పి.ధరణీకృష్ణ, మొబైల్ : +91-9948182222,** హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : **support@bankeauctions.com, dharani.p@c1india.com** వారిని సంప్రదించగలరు మరియు ఏదేని ఆస్తికి చెందిన విచారణకు **అధీకృత అధికారి, శ్రీ పి. భరణి కుమార్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.94901 53756 మరియు ఇ-మెయిల్ : rmvisakhapatnam@apgvbank.in** పనిదినములలో కార్యాలయ పనివేళలో సంప్రదించండి.
7) తమ బిడ్డర్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com పై లభించు ఇ-వేలము నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరబడియున్నారు.
8) **బ్యాంక్ వారు ఎలాంటి కారణం లేకుండానే ఇ-వేలం వాయిదా లేదా రద్దు చేసే హక్కు కలదు.**

**ఆస్తులు తనిఖీ మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 92466 11933, 99486 74546**

**తేది : 10.01.2024, ప్రదేశం : విశాఖపట్నం** **సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

## సంబరాల్లో మునిగి తేలిన వైకాపా నాయకులు....



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త
వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా నక్కపల్లి వైకాపా కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో రాజాం ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కంబాల జోగులు కేక్ కట్ చేసి కార్యకర్తలు అందరికి పంపిణీ చేశారు. ఎంపీపీ ఎన్నికల రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యురాలు తుమ్మ కల్పన, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, వీసం రాజు, గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు ఉన్నారు.

## నరసింహమూర్తి త్వరగా కోలుకోవాలని కోరుతూ ఉపమాక వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు...

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై విశాఖ పట్నం ఎంబి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి త్వరగా కోలుకొని అందరి మధ్యకి రావాలని కోరుతూ వైకాపా శ్రేణులు బుధవారం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మొక్కుకున్న 101 కొబ్బరి కాయలు కొట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాష్ట్ర బీసీ నాయకులు గొర్ల బాబురావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహ మూర్తి, వైకాపా జిల్లా కార్యదర్శి లోడగల చంద్రావు, పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, సూరకాసుల గోవిందు తదితరుల ఆధ్వర్యంలో పూజా కార్యక్ర మం నిర్వహించారు. నరసింహమూర్తి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. వైకాపా సర్పంచులు పల్లా చిన్నబ్బాయి, గొర్ల నాగఅప్పలరాజు, అల్లు రమణ, కర్రీ చిన్నబ్బాయి, దేవరపు సత్తి బాబు, మెరుగు కొర్లయ్య, ఎరుపల్లి ముసలయ్య, కరణం ఈశ్వరరావు, ఎరుపల్లి నాగేష్, నల్లల రామ కృష్ణ, సిద్ధ బత్తుల నూక తాత, సత్తిబాబు, వియ్యపు శ్రీను, కర్రీ శ్రీను, ఎంపీటీసీలు పార్టీ నాయకులు దేవుళ్ళు, కొల్లాటి బుజ్జి, బచ్చల రాజు, బాబ్జి, ప్రకాష్, మొల్లి శ్రీను, నూకరాజు, మన బాల తాతారావు ఉన్నారు.

## రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించాలి



చోడవరం, జనవరి 10, ప్రభాతవార్త
విజయవాడలో షుగర్ డైరెక్టర్, కెన్ కమిషనర్ వి.వెంకటరావుని కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ శాసన సభ్యులు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సంబంధించిన విషయాలపై కమిషనర్‌తో చర్చించి రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించాలని కోరారు.

## ఓచర్ పేమెంట్ కార్మికులను ఎన్ఎంఆర్‌లుగా గుర్తించండి
### కేన్ కమీషనర్‌ను కోరిన గోవాడ యూనియన్ నాయకులు

చోడవరం, జనవరి 10, ప్రభాతవార్త



గోవాడ షుగర్స్‌లో పనిచేస్తున్న ఓచర్ పేమెంట్ కార్మికులను ఎన్ఎంఆర్‌లుగా గుర్తించాలని గోవాడ సుగర్స్ గుర్తింపు యూనియన్ నాయకులు కెవివి భాస్కరరావు, తదితరులు కోరారు. బుధవారం ఉదయం విజయవాడలో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ధర్మశ్రీతో కలిసి కేన్ కమీషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు భాస్కరరావు మాట్లాడుతూ గతంలో గోవాడ షుగర్స్‌లో పనిచేసే కార్మికులు మృతి చెందితే వారి వంశీకులు నుంచి ఒకరికి వారు చేస్తున్న ఉద్యోగం బట్టి సీజనల్ పర్మినెంట్ కార్మికుడిగా, ఎన్ఎంఆర్ కార్మికుడు అయితే అదే విధంగా నిర్మించేవారు. కానీ ఏ ఉద్యోగస్తుడు మరణించిన ఓచర్ పేమెంట్ కార్మికులుగా నియమిస్తున్నారని, అలా ఎంతో కాలంగా పనిచేస్తున్నారని, వారిని ఎన్ఎంఆర్‌లుగా గుర్తించాలని, కోరామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మూడెడ్ల శంకర్, ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు వేపాడ వెంకట్, పెంటారావు, కరెడ్ల సత్య తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర క్రీడ పోటీలు ప్రారంభం

యలమంచిలి, జనవరి 10, ప్రభాతవార్త
యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను ఎంపీపీ బోదుపు గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవింద్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోవటంలో సహజమని మంచి ప్రతిభను కనబరచాలని క్రీడాకారులను కోరారు. నేటి నుండి ప్రారంభమయ్యే మండల స్థాయి పోటీలకు యలమంచిలి క్రీడా మైదానంలో జరగడం పాల్గొనే క్రీడాకారులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఎంపీడీవో అప్పలనాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## యలమంచిలి మండలం మెస్సయ్య పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నిక




యలమంచిలి, జనవరి 10, ప్రభాతవార్త
యలమంచిలి మండలం ఎర్రవరంలో బుధవారం జరిగిన వైఎంపిఎఫ్ సేవకుల సమావేశంలో 2024-2026సం.కు గాను నూతన కార్యవర్గమును సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో చైర్మన్‌గా రైట్ రెవ.డా.ఏఎస్ బెర్క్ మెన్, అధ్యక్షులుగా రెవ సిహెచ్.రాజు, ఉపాధ్యక్షులుగా రెవ బి.నోవాహు రాజు, కార్యదర్శిగా రెవ కె.కింగ్ సాల్మన్, సహాయ కార్యదర్శిగా పాస్టర్ సి.శాంతరాజు కోశాధికారిగా పాస్టర్ వై.జాన్ విక్టర్, సహాయ కోశాధికారిగా పాస్టర్ జె.జోషిపాల్, ముఖ్య సలహాదారులుగా రెవ. ఎం. ఉదయ్ కుమార్, రెవ. కె కృపారావు, సలహాదారులుగా సిహెచ్ జీవ శేఖర్, సిహెచ్. జేసుదాను, ఎన్.సాలెం రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘం అభివృద్ధికి మనం అందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 30 మంది సభ్యులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం మన జన్మ ధన్యం



పాయకరావుపేట, జనవరి 10, ప్రభాతవార్త
అయోధ్య రాముల వారి పవిత్ర అక్షింతల పంపిణీ కార్యక్రమంలో మనం అందరం పాల్గొనడం మన జన్మ ధన్యం అయ్యిందని మంగవరం పంచాయితీ సర్పంచ్ శాంతకుమారి అన్నారు. బుధవారం మంగవరం పంచాయితీలోని దూరు వీధి గ్రామంలో గల నాగలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అయోధ్య శ్రీ రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్షింతల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు జనవరి 22న సాయంత్రం ఇంటివద్ద దీపాలు వెలిగించి శ్రీ సీతారాముల వారి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మరో దీపావళి జరుపుకోవాలని పంచాయితీ ప్రజలకు ఆమె పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పంచాయితీలోని 9 గ్రామాల ప్రతి నిధులకు అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, సమర సత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాంగి ప్రభాకర్, వంతల లక్ష్మి నారాయణ, వార్డు సభ్యులు పాంగి లక్ష్మి, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు మజ్జి పార్వతమ్మ, సుభద్ర, మజ్జి వరలక్ష్మి, కిల్లో అచ్చమ్మ పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో నిరుద్యోగ యువతకు అన్యాయం
### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, జనవరి 10, ప్రభాతవార్త
వైసిపి పాలనలో నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్య చంద్ర ఆరోపించారు. బుధవారం నర్సీపట్నం ఎన్టీఆర్ హాల్‌లో నియోజకవర్గ నాయకుల సమావేశం జరిగింది. సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రతీ ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ తీస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడంలో స్థానిక శాసనసభ్యులు విఫలమయ్యారు అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందన్నారు. నిరుద్యోగ యువత గళం వినిపించేందుకు మరోవారం రోజుల్లో నర్సీపట్నంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అన్ రాక్ పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించడం విస్మరించారు. స్థానిక ఎమ్మెల్యే విమర్శలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తప్పా అభివృద్ధిపై దృష్టిసారించలేదన్నారు. మీ వెన్నంటే ఉన్న నాయకులు జనసేన, టీడీపీలో టచ్‌లో ఉన్నారన్నారు. తమ పార్టీలో అసంతృప్తి ఉంటే మీకెందుకని ప్రశ్నించారు. నర్సీపట్నంలో రెండు గ్రూపులు ఉన్నాయని, గొలుగొండ మండలంలో రెండు గ్రూపులు, నాతవరం మండలంలో రెండు గ్రూపులు, మాకవరపాలెం మండలంలో రెండు గ్రూపులు ఉన్నాయన్నారు. తనపై ఎన్నో కుట్రలు పన్నుతు న్నారని, మీ వంటి నాయకులకు తాను భయపడేది లేదన్నారు. ప్రజల కోసం జైలుకు వెళ్లటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు విసుగుచెంది ఉన్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కూటమి విజయం సాధిస్తుందన్నారు. వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. జనసైనికులందరూ బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ మెంబర్లు వినపోతుల నాగు, కొత్తకోట రామశేఖర్, నాతవరం మండల అధ్యక్షులు వెంకటరమణ, నర్సీపట్నం రూరల్ నాయకులు రంగ, నాయుడు, కిరణ్, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, గొలుగొండ మండల సీనియర్ నాయకులు సుబ్బారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగద్గురుపీఠం ఆధ్వర్యంలో 63వ గురుపూజా ఉత్సవాలు



విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త
ప్రతి సం.వలెనే జనవరి 11,12,13 తేదీలలో 63వ మాస్టర్ సీ.వీ.వీ గురుపూజా ఉత్సవాలను ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని జగద్గురుపీఠం కార్యనిర్వాహక సభ్యులు చింతలపాటి సత్యదేవ్, అజ్జరపు శ్రీనివాస్ తెలిపారు. జిల్లా పరిషత్ సమీపంలో గల ఆంకోసా ఫంక్షన్ హాలులో మూడు రోజులపాటు జగద్గురుపీఠం జరుపనున్న ఈ ఉత్సవాలలో సుమారు రెండువేల మంది సాధకులు దేశం నలుమూలలనుండి పాల్గొంటున్నారని వీరు చెప్పారు. 1962వ సం.లో ప్రప్రథమంగా ఈ గురుపూజలను జగద్గురుపీఠం వ్యవస్థాపకులైన మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె.) గుంటూరులో ప్రారంభించారన్నారు. 1984వ సం.వరకు ఆయన నేతృత్వంలో విశాఖపట్నం, సింహాచలం ఈ ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. 1985 నుండి 2022 సం. వరకు జగద్గురుపీఠం భౌగోళిక అధ్యక్షునిగా బాధ్యతలను నిర్వర్తించిన మాస్టర్ పార్వతీకుమార్ నేతృత్వంలో ఇవి జరిగాయి. ఆయన తదనంతరం 2023 సం. నుండి జగద్గురుపీఠం జాతీయ కార్యనిర్వాహక బృందం ఈ ఉత్సవాలను అదే రీతిలో, క్రమబద్ధంగా నిర్వహిస్తుంది. జనవరి 11,12,13 తేదీలలో జగద్గురుపీఠం ఆధ్వర్యంలో భారతీయ సంప్రదాయ పరిరక్షణకు, ఆధునిక యుగంలో ఆధ్యాత్మిక జీవన విధానాన్ని పెంపొందింప జేయడానికి, సమాజంలో శాంతియుతమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి గురుపూజలు ఉపకరిస్తుంటాయని జగద్గురుపీఠం డైరెక్టర్ అజ్జరపు శ్రీనివాస్ పేర్కొన్నారు. మూడు రోజులపాటు ఉదయం, సాయంకాలం మాస్టర్ సీవీవీ ప్రార్థనలు, వేద మంత్ర పఠనం ఉంటాయి. జనవరి 11న నారాయణ హోమం, 12న సామూహిక లలితా సహస్రనామ పూజ, 13న రుద్రాభిషేకాది క్రతువులను జగద్గురుపీఠం సోదరబృందం నిర్వహిస్తుంది. అలాగే మాస్టర్ ఇ.కె. రచించిన మాస్టర్స్ అండ్ డిసైపుల్స్ ఇన్ మోడ్రన్ ఏజ్, సుపర్ణ స్పిరిచువల్ పర్సనాలిటీ డెవెలప్మెంట్ అనే మూడు ఆంగ్ల గ్రంథాలు విడుదలకు సిద్ధమయ్యాయి. కులపతి బుక్ ట్రస్ట్ అధ్యక్షులు సి.హెచ్.ఎస్.ఎన్.రాజు, చిన్మయా మిషన్ నోయిడా పర్యవేక్షకులు స్వామి చిద్రూపానంద ఈ గ్రంథాలను ఆవిష్కరిస్తారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రాక్ పశ్చిమ సమన్వయ సభలో స్విడ్జర్లాండ్, జర్మనీ, స్పెయిన్ దేశాలనుండి వచ్చిన విదేశీయుల ప్రసంగాలుంటాయి. మాస్టర్ పార్వతీ కుమార్ రచించిన శంబళ వంటి గ్రంథాలను, అలాగే విదేశ భాషలలో అనువదింప బడిన పుస్తకాలను ధనిష్ఠ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కె.గురుప్రసాద్, కార్యదర్శి బి.ఆర్.కె.రాజు ఆవిష్కరిస్తారు. సనాతన ధర్మం, యోగజీవన విధానం, పరమగురువుల బోధనలను సాధకులు గురుపూజలలో వివరిస్తారు. హోమియో గోష్ఠిని సంస్థ జాతీయ గౌరవాధ్యక్షులు డా.కె.ఎస్. శాస్త్రి నిర్వహిస్తారు. పప్పు పద్మావతి, సంగీత జనకులం అధ్యక్షులు ఇంద్రగంటి ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీత కచేరీలను కూడా ఈ గురుపూజలలో ఏర్పాటు చేశారు. 63వ గురుపూజా ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా విశ్రాంత చీఫ్ ఇనకం టాక్స్ కమీషనర్ ఎం.నరసింహప్ప, 30 మంది జగద్గురుపీఠం ప్రాంతీయ గణపతులు పాల్గొంటున్నారు.

## వాసుదేవరావు కుటుంబానికి అండగా ఉంటాం
### టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామ రాజు



మునగపాక, జనవరి 10, ప్రభాతవార్త
రాష్ట్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల కనీస, న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చేపట్టిన నిరసన శిబిరంలో అనారోగ్యం పాలై 15 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన డేటా ఎంట్రీ ఆపరేటర్ జె.వాసుదేవరావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిఎన్‌టియూసి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు పేర్కొన్నారు. మునగపాకలో వాసుదేవరావు నివాసానికి బుధవారం ఆయన విచ్చేసారు. భార్య, తల్లి, కుమార్తె తదితర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలన్నీ ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తారని ఆయన భరోసా ఇచ్చారు. వాసుదేవరావు కుటుంబానికి ప్రభుత్వం, అధికారులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, అంగన్వాడీ సిబ్బంది అంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చులకన, నిర్లక్ష్యంగా ఉందన్నారు. అంగన్వాడి సిబ్బంది లక్షమందేగా ఉన్నారు, ఏం చేస్తారని ఇటీవల ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడారన్నారు. లక్ష మంది 100 లక్షల కుటుంబాలను ప్రభావితం చేసి మిమ్మల్ని ఇంటికి పంపించగలరని ఆయన హెచ్చరించారు. సిబ్బంది సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతోనే వారంతా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. నిరసనలు ఆందోళన చేస్తున్న సిబ్బందితో సామరస్యంగా చర్చించి, సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఇక కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఘన విజయం సాధించనున్నాయన్నారు. మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మనమంతా ఐక్యంగా తేదేపా, జనసేన కూటమిని ఎన్నుకోవాల్సిన బాధ్యతను గుర్తించాలని ఆయన కోరారు. టిడిపి నాయకుడు, విద్యార్థి, యువజన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆడారి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రలో ఉన్న రఘురామ రాజును తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశించడంతో వాసుదేవరావు కుటుంబాన్ని పరామర్శించడానికి మునగపాకకు వచ్చామన్నారు. తమ న్యాయపరమైన సమస్యల సాధన కోసం సర్వ శిక్ష అభియాన్,అంగన్వాడీ, మున్సిపల్, పంచాయితీ కార్మికులు తదితరులు చేస్తున్న నిరసన కార్యక్రమాలపై కక్ష సాధింపులకు పోకుండా వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు. తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు ఆళ్ళ మహేశ్వరరావు, శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు శంకర్రావు లక్ష్మీనారాయణ వెంకటేష్, సత్తిబాబు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి జమల్ ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
## రూ.40 వేల విలువగల గృహనిర్మాణ సామాగ్రి వితరణ



ఎటపాక, జనవరి 10, ప్రభాతవార్త
మండలం గన్నవరం గ్రామంలో గత నెల 19న విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రావి భూషణం అనే వ్యక్తి ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో కట్టుబట్టలతో రోడ్డుపై పడ్డాడు. భార్య కూడా గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందినది. కొడుకుతో కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఇల్లు అగ్నికిఆహుతి అయి నిలువ నీడ లేకుండా పోయిందన్న విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ గత వారం రావిభూషణం వద్దకు వెళ్లి పరిస్థితిని తెలుసుకొని గృహ నిర్మాణానికి కావలసినవి తాను అందజేస్తానని తెలిపారు. గురువారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు, ఇనుప పైపులను రూ.40 వేల విలువచేసే వాటిని అందజేశారు. ఇటుకలు కొనుగోలు చేసెందుకు గ్రామ ప్రజల పెద్దల సమక్షంలో బాధితునికి నగదు అందజేశారు. సాటి మనిషికి తనకున్న దానిలో నుండి ఎంతో కొంత సహాయపడి బాధలను పంచుకోవాలని తోటి వారిని ప్రేమించాలని కష్టాల్లో ఉన్నప్పుడు సందర్భంగా అన్నారు. ఎంతో సహృదయంతో మానవతా దృక్పథంతో రెండుసార్లు బాధ్యత కుటుంబాన్ని సందర్శించి కష్టాన్ని తెలుసుకొని జమాల్ ఖాన్ బాధ్యత కుటుంబాన్ని ఆదుకున్నందుకు గ్రామస్తులు ఆయన్ని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకెసి ట్రస్ట్ ఇన్చార్జి సయ్యద్ సుభాని, గ్రామ పెద్దలు కరి వెంకట్రావు, కరి నరసింహారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో బహుమతులు మన గిరిజనులే సాధించాలి
### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి, జనవరి 10, ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్రా ఆటలలో రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల పోటీలలో గిరిజనులే అత్యధిక బహుమతులు సాధించి పెట్టాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి మండలంలో మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి క్రీడలు ఆడి ఉత్సాహపరిచారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన గిరిజన బిడ్డలు అనేకమంది ప్రతిభావంతులు ఉన్నారని అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ అథ్లెట్స్ పోటీల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా గ్రామ సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయికి వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలో గిరిజనుల అత్యధిక బహుమతులు గెలుచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ సర్పంచ్ కొర్ర రాంబాబు, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మాజీ జెడ్పిటిసి మచ్చల మత్స్యరాజు, వైసిపి నాయకులు అరికట అంజి, వంతల అరుణ్, కంకిపాడు గిరి ప్రసాద్, చంటి, లక్ష్మణ్,చింతపల్లి ఎంపిటిసి పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మమ్మల్ని పట్టించుకోండి...
### కాలనీవాసులు వినతి -స్పందించిన వైస్ ఎంపీపీ నానాజీ...

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



నక్కపల్లి కేజీబీవీ పాఠశాల సమీపంలో ఉన్న జగనన్న కాలనీకి వెళ్లే దారిలో వర్షపు నీరు రావడం వలన సరైన వంతెన సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు మమ్మల్ని పట్టించుకోండి మహా ప్రభువును ఆవేదన వ్యక్తం చేశారు. కారుణ్య కెళ్లే రహదారి మార్గం నీటితో నిండిపోవడం వలన వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు రాజు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఇంజనీరింగ్ అధికారులతో స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రతిగతంగా కాలనీకి రహదారి మార్గం ఏర్పాటుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. సమస్య పట్ల హుటాహుటిన స్పందించి పరిష్కారానికి చేసిన నానాజీని కాలనీవాసులు అభినందించారు.

## లగిసిపల్లి సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్‌సి మహేంద్రనాథ్



పాడేరు, జనవరి10, ప్రభాతవార్త
ఏపిఈపీడీసీఎల్ విశాఖపట్నం సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎల్.మహేంద్రనాథ్ పాడేరు మండలం లగిసిపల్లి సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్, కాడెలి పంచాయతీ సెక్రటరీతో పివిటిజి హెబిటేషన్‌లో కరెంట్ లేని గృహములు లబ్ధిదారుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ సబ్సిడీ రాని సర్వీసు గురించి విచారించారు. గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్న వారు విద్యుత్ బిల్లులు కట్టాలని ఎస్‌సి సూచించారు. అలాగే లగిశపల్లి సచివాలయంలో ఉన్న ఉద్యోగులు విద్యుత్ బిల్లు కడుతున్నారని తెలుసుకొని అభినందిచినారు.

## అట్టహాసంగా ముగిసిన వాలీబాల్ పోటీలు
### విజేతగా నిలిచిన వేగితోట జట్టు



వి.ఆర్.పురం, జనవరి 10, ప్రభాతవార్త
మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కంచుకొని గత నాలుగు రోజులపాటు, నాలుగు మండలాల స్దాయిలో జరిగిన వాలీ బాల్ పోటీలు బుధవారం అట్టహాసంగా ముగి శాయి. ఈ పోటీల్లో చింతూరు మండలం వేగితోట గ్రామానికి చెందిన జట్టు విజేతగా నిలిచింది. రెండవ బహుమతిని ముద్దులగూడెం జట్టు గెలుచుకుంది. విజేతలకు టిడిపి రంపచోడవరం నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కారం పోచమ్మ, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వి.గాంధీబాబుల చేతుల మీదుగా, మొదటి బహుమతి రూ.15 వేలు, రెండవ బహుమతి క్రింద రూ.10వేల చొప్పున నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా వక్తలు కారం పోచమ్మ, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, ఎస్‌డిఎస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వి.గాంధీబాబులు మాట్లాడారు. గ్రామాల్లోని యువకులు చదువు, క్రీడల పట్ల మరింత ఆసక్తి పెంచుకోవాలని కోరారు. క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం, శారీర దారుఢ్యాం లభిస్తాయని వారు సూచించారు. కార్యక్రమంలో చిన్న మట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, టిడిపి రంపచోడవరం నియోజకవర్గం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, పుర ప్రముఖులు కుంజా కన్నయ్య, రేవు సింహాచలం, కుంజా అనిల్, గొర్రె వెంకటేశ్వర్లు, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.


## రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పీఎం పాలెం, జనవరి 10, ప్రభాతవార్త



రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలును డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల, సీతానగరం, గాంధీజీ వీధి పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలో ఇండస్ట్రియల్ కోలనీ-01, 02లను సందర్శించి, జగనన్న ఆరోగ్య సురక్ష ఫోల్డర్, కేస్ షీట్‌లను పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు, డెంటల్‌తో సహా ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియచేసారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్తోపెడిక్, డెంటల్‌కు సంబంధించి చూస్తారని తెలియచేస్తారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అందచేస్తారని తెలిపారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జూన్ వరకు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భనలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, స్థానిక గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డిని సత్కరించిన ఎమ్మెల్యే బాబురావు...



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త
ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ మాజీ టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు బుధవారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన రాజ్యసభ సభ్యుల జాబితాలో బాబురావు పేరు ఉండడం సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సుబ్బారెడ్డితో చెప్పారు. ఎన్ని జన్మలెత్తినా జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకోలేనని ఎమ్మెల్యే బాబురావు అన్నారు.

## మంచినీళ్లు బోర్ ఏర్పాటు...



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త
మండలంలోని పెద్ద తీనార్ల ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావు మండల పరిషత్ నిధుల నుంచి మంజూరైన మంచినీటి బోరును గ్రామంలో ఏర్పాటు చేశారు. బుధవారం పనులను ప్రారంభించారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు గోసలు చిన్నదాతారావు ఉన్నారు.

## ఒత్తిడి నివారణకు విహార యాత్రలు ఎంతో అవసరం



గాజువాక, జనవరి 10,ప్రభాతవార్త
ఒత్తిడి నివారణకు, క్షేత్రస్థాయి పరిజ్ఞానానికి విహార యాత్రలు ఎంతో అవసరం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సి.ఇ.సి. ఎం.ఇ.సి. చదువుతున్న విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆత్మీయ బంధాలకు, మానసిక ఉల్లాసానికి విహారయాత్రలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యలో భాగంగా ఇటువంటి యాత్రలను ప్రతి కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం అధ్యాపకులు బి.పి.రాజు, అబీదా బేగం, వై.అనసూయా దేవి నాయకత్వంలో విద్యార్థినులు మధురవాడలోని శిల్పారామం, కైలాసగిరి, భీమునిపట్నం, వుడా పార్కు, విశాఖ మ్యూజియంలను సందర్శించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థినులు ప్రసంగించారు. అనంతరం అధ్యాపకులను, విద్యార్థినులను జ్ఞాపికలతో సత్కరించారు.


## కెఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ



గాజువాక,జనవరి 10, ప్రభాతవార్త
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కెఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్త గాజువాక హైస్కూలు మైదానంలో బుధవారం ముగ్గుల పోటీ నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. గొబ్బెమ్మలు, రంగవల్లులు, హరిదాసులు, భోగి మంటలు ఇలా ప్రతీదీ తెలుగు సంప్రదాయాన్ని తెలియజేస్తాయన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను గెలుచుకున్న మహిళ ధనలత, ఉమజ్యోతి, లలితకు రూ.5 వేలు, 3 వేలు, 2 వేలు నగదుతో పాటు శాలువాలతో సత్కరించి మొమెంటో అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పోటీల్లో ముస్లిం మహిళ నిషా పాల్గొన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ సోంబాబు, మండల అధ్యక్షుడు గూటూరు శంకరరావు,బాటా శ్రీనివాస్, నాగేశ్వరరావు, రోహిణి, కట్టా పద్మ, జ్యోతి, ప్లీడర్ నాయుడు,భువనేశ్వరి, పేర్ల అప్పారావు,రంజిత్,మాధురి తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షాలు నిందలుమాని కార్మిక శ్రేయస్సు కోసంపని చేయాలి

గాజువాక, జనవరి10,ప్రభాతవార్త



కార్మిక సంక్షేమం విషయంలో వామపక్షాలు నిందలు మాని పనిచేయాలని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటక్ హయంలో కార్మిక సంక్షేమానికి, వారి ఆర్థిక ప్రయోజనాలు కల్పనకు ఇంటక్ చేసిన కృషి నేటికి కార్మిక వర్గం గుర్తించుకుందన్నారు. వామపక్షాలు అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క సంక్షేమ పథకం తీసుకురాకపోగా, ఉన్నవాటిని యాజమాన్యం తీసేస్తున్న అడిగే నాధుడే కరవయ్యాడని ఆరోపించారు. కార్మిక సంక్షేమ విషయంలో అన్యాయం జరుగుతుందని, ముఖ్యంగా యువ కార్మికులకు, నిర్వాసితులకు తీరని అన్యాయం జరుగుతుందన్నార. అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ ప్లాంట్ పరిరక్షణకు ఐక్య పోరాటాలు చేస్తున్నప్పటికి కొంత మంది వీటిని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నప్పటికి కార్మిక వర్గం ఐక్య పోరాటాల వైపే ఉందన్నారు. క్లాజులు, సబ్ క్లాజులు నిందలు మాని వేతన సవరణ విషయంలో యాజమాన్యంపై గుర్తింపు, గత గుర్తింపు యూనియన్లు ఒత్తిడి తెవాలని డిమాండ్ చేశారు. కారు రమణ, బీఎంకె. నాయక్, బీఎన్. రాజు, ఆకుల నూకరాజు, రాథోడ్, గొందేశి ప్రభాకర్రెడ్డి, డి.మోహన్, గోపిశెటివెంకటరావు, గోపాల్రాజు, పీవీ.రమణమూర్తి, పోతయ్యరెడ్డి, నాగరాజు, మంత్రి గోపినారాయణ, గంగవరం గోపి పాల్గొన్నారు.

11-1Pg7exHMNWJQE:Layout 1 1/1/02 9:53 AM Page 1



# సర్ ఆర్థర్ కాటన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## - కామన్ వెల్త్ సెక్రటరీ పెట్రీషియా స్కాట్లాండ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 10, (ప్రభాతవార్త):** డెల్టా రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్‌ను నేటి యువ ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకుని ఉన్నత ఆలోచనలు గల ఇంజనీర్లుగా ఎదగాలని కామన్‌వెల్త్ నేషనల్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్లాండ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజీ, కాటన్ మ్యూజియంను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజానగరం గైట్ కళాశాలలో బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కేవీపీ సత్యనారాయణ రాజు చైతన్యరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెట్రీషియా స్కాట్లాండ్‌కు గైట్ కళాశాల నుంచి సర్ ఆర్థర్ కాటన్ ఇన్నోవేషన్ అవార్డు 2023ను చైర్మన్ చైతన్యరాజు గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె శశి కిరణ్ వర్మ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కామన్‌వెల్త్ నేషన్‌లో 30 సంవత్సరాల లోపు యువకులు అధికంగా ఉన్నారని, మాకు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని చెప్పారు. యువత దక్షతతో కేంద్రీకృతమైన ఆలోచనలు నైపుణ్యంతో కష్టించి పనిచేస్తే ప్రస్తుతం ఎదుర్కొంటున్న భవిష్యత్తులో ఎదురయ్యే అనేక జటిల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యువత పాజిటివ్ ఆలోచనలతో ముందుకు పయనించాలని కోరారు. కామన్‌వెల్త్ నేషన్స్ 2023-24 సంవత్సరంలో కామన్‌వెల్త్ యువత సంవత్సరంగా పరిగణించిందని చెప్పారు. ప్రతీ ఒక్కరిలోనూ విలువలు నైపుణ్యాలు ఉండాలని కోరారు. చైతన్య విద్యా సంస్థల ద్వారా ప్రతీ ఏటా 100 కామన్‌వెల్త్ స్కాలర్షిప్ ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు గైట్ మానిటరింగ్ డైరెక్టర్ కె శశి కిరణ్ వర్మ సమావేశంలో ప్రకటించారు. దీనిద్వారా కామన్‌వెల్త్‌లోని 56 దేశాలకు చెందిన తెలివైన విద్యార్థులు చైతన్య విద్యా సంస్థలలో విద్య అభ్యసించ వచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాటన్ మేనకోడలు కామన్‌వెల్త్ సెక్రటరీ మైకెల్ గేస్, ఎన్జీ ఆఫీసు అధికారులు, ప్రొఫెసర్ ప్రజాపతి సునీల్ చంద్రరామ్, సల్మాన్ డర్బన్, మేఘాలయ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి సంపత్‌కుమార్, బెంగళూరు క్రిస్టియన్ యూనవర్సిటీ ప్రొఫెసర్ సాజీ వర్గీస్, వైఎస్ మైకెల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు



కేంద్ర ఎలక్షన్ కమిషన్ అధికారులకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 10, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దర్శించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటాలు కూడా వారితో దుర్గమ్మను దర్శించుకున్నారు. కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్స్ అనూప్ చంద్రపాండే, అరుణ్‌గోయల్ లు దుర్గమ్మ దర్శనానికి ఆలయానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న విపిలు :**

దుర్గమ్మను బుధవారం రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, గుడివాడ ఎమ్మెల్యే కొడాలినాని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం స్వామీజి అనుగ్రహభాషణం చేశారు.

**- దుర్గమ్మ సేవలో కృష్ణధర్మ పరిరక్షణ సమితి :**

దుర్గమ్మ ఆలయంలో బుధవారం పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వేదధార్మ శాఖ సహపాదార జ్వాలాపురం శ్రీకాంత్ మరియు 650 మంది పాదదాసులు సనాతన హిందూ ధర్మ ప్రచారం చేస్తూ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ చేసుకుని రాగా, వారికి స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ ఆలయానికి విరాళం:**

దుర్గమ్మ ఆలయంలో నిత్యం జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష, శివాలయ పునఃనిర్మాణాభివృద్ధి పనుల నిమిత్తం రు.1లక్ష, గోశాలకు రు.1లక్ష విరాళంగా విజయవాడకు చెందిన నిమ్మగడ్డ రాజేంద్ర, రూపలతలు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు

# రెండు సీట్లకు పట్టుబడుతున్న పరిటాల కుటుంబం

## రాప్తాడు, ధర్మవరం స్థానాలపై కన్ను - ధర్మవరం స్థానంఎవరికి దక్కేనో?



**అనంతపురం, జనవరి 10, ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు శాసన సభ స్థానంతో పాటు ధర్మవరం శాసన సభస్థానాన్ని కూడా మాజీమంత్రి పరిటాల సునీత కుటుంబీకులు సీట్లు దక్కించుకోవాలని గట్టిగా సన్నాహాలు చేస్తున్నారు. రాప్తాడు నుండి మాజీమంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఉండి యువనాయకుడు పరిటాలశ్రీరామ్‌లు టిడిపి టికెట్ దక్కించుకొని వచ్చే ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఉవ్విళ్ళూరుతున్నారు. ఆ రెండు స్థానాల్లో సీట్లు దక్కించుకునేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. రాప్తాడు స్థానంతో పాటు ధర్మవరం స్థానానికి కూడా పరిటాల కుటుంబానికి తెలుగుదేశం అధిష్టానం సీట్లు కేటాయిస్తుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే తెలుగుదేశం జనసేనతో పొత్తు పెట్టుకుంది. బిజెపితో పొత్తు ఉంటుందా? లేదా? అన్నది ఇంకా తెలియరావడం లేదు. పొత్తుల్లో భాగంగా ధర్మవరం స్థానాన్ని జనసేన లేదా బిజెపికి ఏమైనా కేటాయిస్తారా? ఆ పార్టీలకు కోస్తా జిల్లాల్లో ఇచ్చి ధర్మవరాన్ని తెలుగుదేశం అభ్యర్థే బరిలో ఉంటారా? అన్నది సస్పెన్స్‌గా ఉంది. తెలుగుదేశం అభ్యర్థి ధర్మవరం స్థానం నుండి బరిలోకి దించాలనుకుంటే ప్రస్తుతం ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు సీటు ఇస్తారా? లేక ధర్మవరం మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు ఇస్తారా? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. రాప్తాడు శాసన సభ స్థానం నుండి 2014 ఎన్నికల్లో తెలుగుదేశం తరపున మాజీమంత్రి పరిటాల సునీత వైసిపి అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై గెలుపొంది, టిడిపి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేసింది. 2019 ఎన్నికల్లో రాప్తాడు స్థానం నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన పరిటాల శ్రీరామ్‌పై విజయం సాధించి సంచలనం సృష్టించారు. పరిటాల కుటుంబాన్ని ఓడించడంతో వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా అవకాశం వస్తుందని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆశించినా ఫలితం దక్కలేదు. ఈ నేపథ్యంలో 2019 ఎన్నికల్లో ధర్మవరం శాసన సభ స్థానంలో వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతిలో టిడిపి అభ్యర్థి గోనుగుంట్ల సూర్యనారాయణ ఓటమి పాలయ్యారు. ఎన్నికలు పూర్తయినా కొద్ది కాలానికి కొందరు టిడిపిలో ఉన్న సుజాన చౌదరి, సి.ఎం.రామేష్ లాంటి ముఖ్యులు బిజెపిలో చేరారు. వైసిపి ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందనే కారణంతో వారుఅప్పట్లో టిడిపి నుండి బిజెపిలోకి వెళ్ళినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# దేశాభివృద్ధే జై మహాభారత్ పార్టీ లక్ష్యం : అధ్యక్షుడు అనంతవిష్ణు

**విజయవాడ(గన్నవరం), జనవరి 10, ప్రభాతవార్త :** దేశాభివృద్ధే లక్ష్యంగా జైమహాభారత్‌పార్టీ పనిచేస్తుందని ఆపార్టీ వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు భగవాన్ అనంతవిష్ణు తెలిపారు. విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియాసమావేశంలో తమపార్టీ లక్ష్యాలను ఆయన వివరించారు. దేశంలో బిజెపి. కాంగ్రెస్‌లు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శించారు. ప్రజలసంక్షేమం దేశాభివృద్ధి లక్ష్యంగా తమపార్టీ ముందుకు వెళుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో దేశంలోని అన్ని యంపి స్థానాలకు తమ పార్టీ పోటీచేస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లోనూ 25 పార్లమెంట్ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాల్లోనూ తమపార్టీ పోటీచేస్తుందన్నారు. తమపార్టీ అధికారంలోకి వస్తే దేశంలో మద్యపాననిషేధం విధిస్తామని, అర్హులైన పేదమహిళలకు 100 గజాల ఇంటిస్థలం ఉచితంగా ఇస్తామని తెలిపారు. మహిళలకు పావలావడ్డీకి రుణాలు ఇవ్వటంతోపాటు, రాయితీపై సోలార్ స్టవ్‌లు అందిస్తామని హామీ ఇచ్చారు. దేశం మొత్తం ఉచితవిద్యను అమలు చేసి, విద్యార్థులందరికీ ఉపకారవేతనాలు ఇస్తామని, రోగులకు ఉచితంగా మందులు అందచేస్తామని హామీల వర్షం కురిపించారు. అవినీతి రహిత దేశంగా మన దేశాన్ని మారుస్తామని ప్రకటించారు.

# జగన్ ఓ అప్పుల అప్పారావు

## టిడిపి అధినేత చంద్రబాబు

**విజయనగరం, జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** సైకో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. రాష్ట్ర ప్రజలను జగన్ రాతియుగం వైపు నడిపిస్తున్నాడని నిప్పులు చెరిగారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే స్వర్ణయుగం వస్తుందన్నారు. బుధవారం బొబ్బిలిలో జరిగిన రా...కదలిరా...కార్యక్రమంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనను దుయ్యబట్టారు. జగన్ రాతియుగం పాలన కావాలా... లేక స్వర్ణయుగం పాలన కావాలా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. రా కదలిరా.. సభలను చూసి తాడేపల్లి పిల్లి భయపడుతోందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వాన్ని రద్దుల ప్రభుత్వంగా చంద్రబాబు అభివర్ణించారు. జగన్ అధికారంలోకి వచ్చాక తొమ్మిదిసార్లు కరెంటు చార్జీలను పెంచారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్‌ను తెస్తానన్న జగన్ ఆ ఊసే ఎత్తడం లేదని, డీఎస్సీ మాటే ఎత్తడం లేదని విమర్శించారు. మద్య నిషేధం తెస్తానని చెప్పి రోజుకో రకం మందు తెస్తూ మందుబాబుల రక్తం జలగలా పీలుస్తున్నాడని జగన్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే యువగళం ద్వారా యువతను ఆదుకుంటామని, 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా వర్క్ ఫ్రమ్ అవకాశం కూడా కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోయాక జగన్ పారిపోతాడని అపహాస్యం చేశారు. ఉత్తరాంధ్రాకి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని ఆయన ఈ సభ ద్వారా హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు 40 వేల కోట్లు కొట్టేశారని చంద్రబాబు ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే భూ రక్షణ తెస్తామని హామీ ఇచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, గిరిజన యూనివర్సిటీ, భావనపాడు ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తి కాలేదని డబ్బులకి కక్కుర్తి పడుతూ జాప్యం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. విశాఖను క్రైం క్యాపిటల్‌గా, గంజాయి క్యాపిటల్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల పేరుతో అసలు రాజధానే లేకుండా చేశారని జగన్ మీద నిప్పులు చెరిగారు. జగన్ సినిమా అయిపోయిందని అపహాస్యం చేశారు. జగన్ ఓడిపోతే రాష్ట్రం గెలుస్తుందని, రాష్ట్రం గెలవాలా లేక సైకో జగన్ గెలవాలో తేల్చుకోవాలని ఆయన ఈ సభ ద్వారా పిలుపునిచ్చారు. ఓడిపోతాననే భయంతోనే జగన్ ఎమ్మెల్యేలను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాడని ఆక్షేపించారు. రాష్ట్రంలో జరుగుతున్న దొంగనోట్ల విషయంలో ఎన్నికల కమిషన్ అధికారులే ఆశ్చర్యపోయారన్నారు.



# తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో జెసి పవన్‌రెడ్డి భేటీ

**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** .రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారిగా మాజీ ఎంపి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి రేవంత్‌రెడ్డిని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి రావలసిన నీటి వాటాల గురించి రాయలసీమ జిల్లాల్లో ఐటి రంగ అభివృద్ధికి సంబంధించి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కుంటుపడిందని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇరు రాష్ట్రాలు సమన్వయంతో అభివృద్ధి చెందనున్నాయని ఆయన తెలిపారు.

# ఎన్నికల వేళ జిల్లాలో కీలక మార్పులు

**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం మున్సిపాలిటీ కమిషనర్, జడ్పి సిఈఓలుగా ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అనంతపురం మున్సిపల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి మేఘస్వరూప్, అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓగా ఐఏఎస్ అధికారి నదియాదేవిని నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో జిల్లా పరిషత్‌కు, మున్సిపల్‌కార్పోరేషన్‌కు ఐఏఎస్ అధికారులను నియమించడం చర్చనీయాంశంగా మారింది.

# 20వేలు లంచం తీసుకుంటు ఎసిబికి పట్టుబడ్డ విఆర్ఓ,విఆర్ఎ



**యర్రగొండపాలెం, జనవరి 10, ప్రభాతవార్త** పొలం మ్యూటేషన్, పట్టాదారు పాస్ పుస్తకంలో ఉన్న తప్పులు సరిదిద్దటానికి యర్రగొండపాలెం మండలంలోని గంగపాలెం వీఆర్వో కుమార్‌నాయక్, గురిజేపల్లి వీఆర్ఏ షేక్.జానిబాష, వారి అనుచరుడు చింతలచెరువు వెంకటేశ్వరరెడ్డి రైతు నుంచి రూ. 20వేలు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. బుధవారం యర్రగొండపాలెం తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన ఈ సంఘటనపై ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ త్రిపురాంతకం మండలంలోని రామసముద్రంకు చెందిన నాగిరెడ్డి నాగిరెడ్డి అనే రైతు యర్రగొండపాలెం మండలంలోని రామచంద్రాపురం ఇలాకాలో తన తల్లి పేరుతో ఉన్న 1.45 ఎకరాల పొలాన్ని తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆ పొలానికి సంబంధించిన మ్యూటేషన్, పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నప్పటికి అందులో ఉన్న తప్పులను సరిదిద్దటానికి అర్జీ పెట్టుకున్నాడని ఆయన తెలిపారు. అందుకు వీఆర్వో కుమార్‌నాయక్ రూ.25వేలు లంచం అడిగి రూ.20వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడని, రైతు నాగిరెడ్డి లంచం ఇవ్వటానికి ఇష్టపడక.. ఈనెల 1వ తేదిన ఏసీబి అధికారులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు తము 6వ తేదిన యర్రగొండపాలెం వచ్చి విచారించామని రైతు ఇచ్చిన ఫిర్యాదు సరయినదని నిర్ధారించుకొని బుధవారం దాడులు చేశామని ఏసిబి అధికారులు తెలిపారు. వీఆర్వో నేరుగా డబ్బులు తీసుకోకుండా వీఆర్ఏకు చెప్పాడని, వీఆర్ఏ వెంటఉండే చింతలచెరువు వెంకటేశ్వరరెడ్డికి నాగిరెడ్డి నుంచి డబ్బులు తీసుకోవాలని చెప్పాడంతో..అతను డబ్బులు తీసుకుంటున్న సమయంలో దాడులు జరపడం జరిగిందన్నారు. పశ్చిమ ప్రకాశంలో అవినీతికి పాల్పడేవారిపై 14400నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదుచేయాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో సీఐలు ఎన్ఎస్ఎస్ అపర్ణ, సీహెచ్ శేషు, ఎస్సై జేబీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎపిలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి తుది గడువు పొడిగింపు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన దరఖాస్తుల సమర్పణకు తుది గడువును పొడిగించారు.అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని దరఖాస్తు గడువు వారం రోజుల పాటు పంచినట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ ప్రకటించింది.అభ్యర్థులు జనవరి17వ తేది అర్ధరాత్రి 11,59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేసింది.ఫిబ్రవరి 25న జరిగే ప్రిలిమినరీ పరీక్ష తేదిలో మాత్రం ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది.గ్రూప్ 2 పోస్టులకు దరఖాస్తు చేసేటప్పుడు సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి.వాటిని సరిచేయాలని అభ్యర్థులు ఏపీపీఎస్సీకి విజ్ఞప్తి చేస్తూ వచ్చారు.ఈ క్రమంలో వాటిని సరిచేసిన ఏపీపీఎస్సీ అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు గడువును పెంచింది.గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్రంలో మొత్తం 897 పోస్టుల భర్తీకి గ్రూప్-2లో నోటిఫికేషన్ విడుదల చేసారు.ఇందులో 331 ఎగ్జిక్యూటివ్, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి.డిసెంబరు21 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించడం ప్రారంభించారు. వాస్తవానికి నోటిఫికేషన్‌ను అనుసరించి తుది గడువు నేడు ముగియవలసి వుంది.అభ్యర్థులకు దరఖాస్తుల సమర్పణలో సాంకేతికంగా సమస్యలు తలెత్తిన నేపథ్యంలో తుది గడువును ఈ నెల 17 వరకు పెంచారు.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ప్రారంభించకుండా ఎందుకు అడ్డుకున్నారు?

## - తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆక్రోశం



**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** స్వాతంత్ర్య సమరయోధుడు, రాయలసీమకు చెందిన ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని అనంతపురం నగరంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించకుండా అధికారులు అడ్డుకోవడాన్ని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తప్పు పట్టారు. దేశం కోసం మన కోసం పోరాడినందుకు ఉయ్యాల వాడ నరసింహారెడ్డిని కర్నూల్‌లోని కొండారెడ్డి బురుజు వద్ద ఉరి తీశారు. బ్రిటీష్ వాళ్లకు ప్రాణాలకు ఎదురొడ్డి పోరాడిన తెలుగు వీరుడుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి గుర్తింపు ఉందని అలాంటి వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుటే అధికారులు అడ్డుకోవడం ఏంటని ఆయన ఆక్రోశం వెలిబుచ్చారు. అనంతపురంలోని కోవూరు నగర్‌లో తన స్వగృహంలో పాత్రికేయులతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించి ప్రత్యేక విందు ఈ కార్యక్రమంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహం గురించి ప్రస్తావించారు. అనంతపురంలో గనుల శాఖ కార్యాలయం వైపు వెళ్తూ ఆర్ట్స్ కాలేజీ వద్ద ఓ విగ్రహానికి తొడిగినదానికి గమనించి వివరాలు తెలుసుకుంటే ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహం ప్రారంభం మధ్యలో ఆగిపోయిందని తెలిసిందన్నారు. పర్మిషన్ లేదనే కారణంతోనే విగ్రహం ఏర్పాటును నిలుపుదల చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. తాను ఒక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మాట్లాడలేదని, స్వాతంత్ర్య సమయంలో బ్రిటీష్ వాళ్లతో పోరాడి ఉయ్యాల వాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన వ్యక్తి అన్నారు. అలాంటి గుర్తింపు ఉన్న ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏదో అనుమతులు లేవని కారణంతో ప్రారంభోత్సవం చేయకుండా అడ్డుకున్నారని, పచ్చ గుడ్డ కప్పి మిన్నకుండె పోయారని జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిబ్బంది కృషితోనే రైల్వే డివిజన్ అభివృద్ధి

## రైల్వే వారోత్సవాల్లో డిఆర్ఎం మనీష్ అగర్వాల్



**గుంతకల్లు రైల్వే, జనవరి 10 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ అభివృద్ధిలో అంకిత భావంతో పనిచేసే సిబ్బంది కృషి అత్యుత్తమ పనితీరుకు నిదర్శనమని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ ప్రశంసించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ 68వ రైల్వే వారోత్సవ వేడుకలు బుధవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం నూతన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన డివిజన్ పరిధిలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న సుధీర్‌కుమార్, ఆర్.రామస్వామి, బి.రెడ్డినాయక్ అధికారులతోపాటు ఆయా విభాగాల్లో పనిచేస్తున్న మరో 47 మంది రైల్వే సిబ్బందికి ఉత్తమ రైల్ సేవ పురస్కారాలను, డిఆర్ఎం వ్యక్తిగత అవార్డులను అందజేశారు. విభాగాల వారీగా డిఆర్ఎం అవార్డులకు ఎంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అకౌంట్స్ విభాగంలో-02, కమర్షియల్-03, విద్యుత్ నిర్వహణ-02, విద్యుత్ పవర్ ట్రాక్షన్-03, విద్యుత్ టిఆర్‌డి వింగ్-02, ఇంజినీరింగ్-06, జనరల్ బ్రాంచి-02, మెకానికల్ సి అండ్ డబ్యూ-02, మెకానికల్-డీజిల్ షెడ్ గుంతకల్లు-02, గుత్తి-02, మెడికల్-02, మెకానికల్ పర్యవరణం, గృహ సంరక్షణ-01, ఆపరేటింగ్-05, పర్సనల్-03, ఎస్ అండ్ టి-05, సేఫ్టీ-02, సెక్యూరిటీ-02, క్రీడలు, సాంస్కృతిక-01 చొప్పున మొత్తం 18 విభాగాలలో 47 మంది సిబ్బందికి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో రైల్వే అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ సుధాకర్, సిఎంఎస్ డాక్టర్‌ప్రభావతి గజలక్ష్మి, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సోమశేఖర్‌నాయుడు, శ్రావణ్‌కుమార్, అక్కిరెడ్డి, గంగరాజు, సుధర్శన్‌రెడ్డి, వీరయ్య, మంగాచార్యులు, ఆర్.నాగేశ్వరరావు, శృతల్ బన్సల్, టి.మురళీకృష్ణ, అనిల్‌కుమార్, వైపి సింగ్, చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ.. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రైల్వే జోన్‌లోనే ముఖ్యమైన డివిజన్‌గా కొత్త మైలురాళ్లను సాధించి, వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పిందని పేర్కొంటూ డివిజన్‌సాధజంచిన పురోగతిని వివరిస్తూ.. గుంతకల్ డివిజన్‌కు సంబంధించి స్టేషన్ పరిశుభ్రతకుగాను జీఎం షీల్డ్ ఉత్తమ డీజిల్/ఎలక్ట్రిక్ లోకో షెడ్(జాయింట్‌గా) ట్రాక్ యంత్రాల ఉత్తమ వినియోగంకుగాను (జాయింట్‌గా) ఉత్తమ ట్రాక్ షీల్డ్ (జాయింట్‌గా), ఉత్తమంగా నిర్వహించబడే సుదూర రైలు, ఉత్తమంగా నిర్వహించబడే ఏఆర్‌టి షీల్డ్‌లను గుంతకల్లు డివిజన్ ఎంపిక కావడం, రైల్వే వారోత్సవాల సందర్భంగా గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న సీనియర్ డిఇఇ/ట్రాక్షన్‌గా పనిచేస్తున్న కె.సుదర్శన్‌రెడ్డితోపాటు మరో పది మంది జనరల్ మేనేజర్ అవార్డులకు ఎంపిక కావడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంధన శక్తి పొదుపు సంరక్షణ అవార్డులను గుంతకల్లు డివిజన్‌కైవసం చేసుకోవడం ఆనందదాయకమన్నారు.

# డిఎస్సీ నిర్వహించాలని విద్యార్థి, యువజనసంఘాల ఆందోళన

## సిఎం కార్యాలయ ముట్టడికి ప్రయత్నించిన నాయకులు అరెస్ట్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీని వెంటనే నిర్వహించాలని విద్యార్థి.,యువజన సంఘాలు పిలుపు మేరకు నిరుద్యోగ ఉపాధ్యాయులు నిర్వహించ తలపెట్టిను చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి" కార్యక్రమ ఉద్రిక్తతకు దారి తీసింది.సీఎం జగన్ కార్యాలయ ముట్టడికి తరలి వెళ్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు,కార్యకర్తలను పోలీసులు అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు.వారందరిని సమీప పోలీసు స్టేషన్లుకు తరలించారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విజయవాడ రాఘవయ్య పార్కు నుంచి తాడేపల్లికి వెళ్ళాలని తొలుత నిరుద్యోగులు నిర్ణయించారు.ముందస్తు సమాచారం ఉన్న పోలీసులు భారీ అక్కడ మోహరించారు.దాంతో ఆందోళన కారులు బెంచి సర్కిల్ నుంచి సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రదర్శనగా బయలుదేరారు.వారిని నేతాజీ వంతెన దగ్గర పోలీ సులు అడ్డుకున్నారు. నిరుద్యోగులు పోలీసు చర్య లను ప్రతిఘటించారు.పోలీసులతో వాగ్వాదంకు దిగారు.ఒక దశలో పోలీసులను తోసుకుని ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించారు.వారిని పోలీసులు బలవంతంగా ఈడ్చుకుని వెళ్ళి వాహనాల్లో ఎక్కించారు.వారందరిని తీవ్ర ప్రతిఘటన నడుమ సమీప పోలీసు స్టేషన్లుకు తరలించారు.. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఉండగా వాటిని భర్తీ చేయడంలో గత నాలుగున్నర ఏళ్ళుగా ప్రభుత్వం తాత్సర్యం చేసిందని విద్యార్థి,యువజన సంఘాల నాయకులు ఆరోపించారు..న్యాయమైన డిమాండ్‌పై తాము ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం ఇందుకు తగిన రీతిలో మూల్యం చెల్లిస్తోందని వారు హెచ్చరించారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థియువజన సంఘాల నాయకులను బలవంతంగా వాహనాల్లో తరలిస్తున్న పోలీసులు

# గంజాయి చాక్లెట్లు పట్టివేత -ప్రభుత్వ పాఠశాల పరిధిలో కలకలం..ముగ్గురి అరెస్ట్

**కొత్తూర్, జనవరి 10, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల పరిధిలో గంజాయి చాక్లెట్లు విక్రయం కలకలం సృష్టిస్తోంది. కొత్తూర్ పురపాలిక కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ప్రవర్తనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంగోర్ నాయక్ అనుమా నాస్పద మార్పును గమనించి సమస్య తీవ్రత దృష్ట్యా జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సమస్యపై దృష్టి సారించి నిఘా పెట్టిన ఎస్‌వోటి పోలీసులు కొత్తూర్‌లోని కిరాణాషాపుల్లో, డబ్బాలలో చాక్లెట్లు విక్రయం జరుగుతుందన్న విశ్వసనీయమైన పూర్తి సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో చార్మినార్ గోల్డ్ పేరిట పసుపు, బంగారు వర్ణంలో గల సుమారు 8కేజీల గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు పట్టుబడ్డాయి. చాక్లెట్లను విక్రయిస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గంజాయితో తయారు చేసిన మత్తు చాక్లెట్లను విక్రయిస్తున్న ముఠాను కొత్తూర్ పోలీసులు రట్టు చేశారు. వారి నుంచి 8కేజీల గంజాయి చాక్లెట్లు, మూడు సెల్‌పోన్లు స్వాదీనం చేసుకుని ముగ్గురిని రిమాండ్‌కు తరలిచారు. కొత్తూర్ సీఐ నరసింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న సంతోష్ కిరాణా అండ్ జనరల్ స్టోర్‌లో విక్రయించడానికి సిద్దంగా ఉన్న 8కేజీల మత్తు చాక్లెట్లను మూడు సెల్ పోన్లు స్వాదీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే ఒడిశాకు చెందిన వీరేంద్ర బెహార, సోమనాథ్ బెహార, సురిజ్యమిని సాహూ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వారు ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఆలోచనతో వారి సొంత రాష్ట్రంలోని జైపూర్ జిల్లా కొరియన్ తాసిల్‌లోని మంగళపూర్ గ్రామం నుంచి గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను రూ.9లకు తెచ్చి రూ.25కు కొత్తూర్‌లో విక్రయించాలని నిర్ణయించుకుని తమ కార్యచరణను అమల్లో పెట్టి మత్తుమందుల విక్రయాన్ని ప్రారంభించారు.

# మిసెస్ ఇండియాగా 55 యేళ్ల మహిళ !



అందాల పోటీల్లో పాల్గొనేవాళ్లంతా టీనేజర్లు, పెళ్లికానీ వాళ్లే ఉంటారు. ఇటీవల ఇంకాస్త ముందడుగు వేసి పెళ్లైన వాళ్లు కూడా పాల్గొని స్ఫూర్తిగా నిలిచారు. కానీ వాటన్నింటిని దాటి ఐదు పదుల వయసులో అది కూడా ఇద్దరు పిల్లల తల్లి అందాల పోటీల్లో పాల్గొని సత్తా చాటి శభాష్ అనిపించుకుంది. చెప్పాలంటే ఆమె గెలుపు చారిత్రాత్మక విజయానికి నాంది పలికింది.

వివరాల్లోకెళ్తే.. జమ్మూ నగరానికి చెందిన 55 ఏళ్ల రూపికా గ్రోవర్ మోడల్ మిసెస్ ఇండియా వన్ ఇన్ ఏ మిలియన్ 2023 అందాల పోటీల్లో గెలిచి చరిత్ర సృష్టించింది. సక్సెస్‌కి వయోపరిమితి ఉండదని ప్రూఫ్ చేసింది. ప్రతి మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది. ఆమె నటి, వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్. ఆమె నటన, మోడలింగ్ ప్రపంచంలోకి చాలా నిర్భయంగా అడుగుపెట్టి తానేంటో ప్రూఫ్ చేసుకున్నధీశాలి. బాలీవుడ్ దిగ్గజ నటులు అమితా బచ్చన్, రణవీర్‌సింగ్ వంటి లెజెండరీ నటులతో కలిసి పనిచేసింది. అంతేగాదు ఆమె ఇద్దరు పిల్లల తల్లి కూడా.

ఇక రూపిక గ్రోవర్ ఫిట్‌క్లాసిక్, బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ క్లాసిక్, టాలెంటెడ్ క్లాసిక్ వంటి టైటిళ్లను కూడా దక్కించుకున్న టాలెంటెడ్ మహిళ. ఇద్దరు పిల్లల తల్లిగానూ అలాగే తన కెరీర్ పరంగా ఆచంచలంగా దూసుకుపోతూ మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఇక్కడ ఆమె కనబర్చిన ఆచంచలమైన నిబద్ధత, అంకితబావాలే ఆ విజయాల పరంపరను తెలియజేస్తున్నాయి. ఆమె విజయగాథ ఎలాంటి పరిస్థితులలోనైరనా తమ గ్రామ్‌ని వదులుకోకుండా కృషి చేయలని తెలుపుతోంది. దేనిలోనైన విజయ సాధించాంటే అటెన్షన్ ఉంటే చాలు వయసుతో సంబంధం లేదని చాటి చెటి చెప్పింది. ఇక ఈ మిసెస్ ఇండియా వన్ ఏ మిలియన్ అనేది దేశంలో వివాహిత మహిళ కోసం ప్రత్యేకంగా కండక్ట్ చేస్తున్న అందాల పోటీ. ఇది మహిళలంతా విజేతలే అనే లక్ష్యంగా ఈ పోటీలను పెడుతోంది. తమ కలలను వాస్తవంలోకి తీసుకురాలేకపోయిన మహిళలకు ఇదోక గొప్ప వేదిక. ఈ పోటీల్లో రూపికాగ్రోవర్ చారిత్రాత్మక విజయాన్ని సాధించి మహిళలందరికి ప్రేరణగా నిలిచింది. ఆమెలాంటి ఎందరో మహిళలు ధైర్యంగా తమ కలలను నెరవేర్చుకునేందుకు రూపికా

# జనం మెచ్చిన యువరాణి

దేశంలో రాచరిక వ్యవస్థ కనుమరుగైనప్పటికీ.. రాజ స్థాన్‌లో మాత్రం దాని ప్రభావం ఇప్పటికీ కనిపిస్తూ ఉంది. ఆ వంశాలకు చెందిన వారు రాజకీయాల్లో అడుగు పెట్టడం కొత్త కాదు కానీ.. ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఎంపికైన జైపూర్ రాజకుమారి దియాకుమారి నేపథ్యం మాత్రం ప్రత్యేకం. అందుకే ఇప్పుడామె పేరు మాత్రం దేశమంతా మారు మోగిపోతోంది. యువరాణులంటే ఎండపొడ ఎరుగని సుకుమారులనీ, కాలు కందనివ్వని సౌకర్యాలెనో వారి సొంతమని గొప్పగా చెప్పుకొంటాం. చూపు తిప్పుకోనివ్వని ఈ అందాల రాకుమారి దియామాత్రం కాస్త భిన్నం. తన చుట్టూ వైభోగాలెన్నున్నా.. ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం నిత్యం వీధుల్లో తిరుగుతూనే ఉంటారు.



జైపూర్ రాజకుటుంబానికి చెందిన దియా తాతయ్య మాన్‌సింగ్ ఆ సంస్థానానికి చివరి మహారాజు, తండ్రి సవాయ్ భవానీ సింగ్ భారతీయ సైన్యంలో బ్రిగేడియర్ హోదాలో పనిచేశారు. దియా వీరి నుంచి వీరత్వాన్నీ, రాచరికపు ఔదార్యాన్నీ పుణికి పుచ్చుకున్నారు. ముగ్గురు పిల్లల తల్లైన ఆమె.. విడాకుల తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఇంకోవైపు వేల కోట్ల రూపాయల ఆస్తుల నిర్వహణను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. వీటిల్లో ఆమె నివాసమైన జైపూర్ సిటీప్యాలెస్, అంబర్‌లోని జైగఢ్ ఫోర్ట్‌తో పాటు రెండు ట్రస్ట్‌లు రెండు పాఠశాలలు, మూడు హోటళ్లు, క్రీడా, వినోద క్లబ్‌లలో పాటు మరెన్నో వ్యాపారాలూ ఉన్నాయి.

**మహిళా సాధికారత కోసం...**

ప్రజల మనసుల్లో స్థానం సంపాదించు కున్నప్పుడే రాచరికంలోనైనా, ప్రజాస్వామ్యం లోనైనా మనుగడ సాధించగలరని నమ్ముతారు దియా. అందుకే, మహిళా సాధికారతను పెంపొందించడానికీ, సాంస్కృతిక కళలకు పూర్వవైభవం తీసుకురావడానికీ కృషి చేస్తున్నారు. మరుగున పడిన కళలకు పునరుజ్జీవం ఇవ్వాలనే ఆలోచనలతో తన తండ్రి ప్రారంభించిన 'ఫ్రెండ్స్ ఆఫ్ మ్యూజియం'కు ప్రోత్సాహం అందిస్తున్నారు. వైభవం కోల్పోయిన గుణిజనఖానా సంప్రదాయాన్ని పునరుద్ధరించారు. రాజస్థాన్ ఐ బ్యాంక్ సొసైటీ, హెచ్‌ఐవి నిర్మూలన కోసం సంస్థలను ఏర్పాటుచేయడంలో కీలకంగా వ్యవహరించారు. తన పేరు మీద 'ప్రిన్సెస్ దియా కుమారి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు. ఇందుకోసం స్వయం సహాయక బృందాలను (ఎస్‌హెచ్‌జి) ఏర్పాటు చేసి, నైపుణ్య శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలనూ, మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు. పల్లెలు స్వయం సమృద్ధి చెందేలా కార్యక్రమాలెన్నో రూపొందించారు. కమ్యూనిటీ హెల్త్ ఇనిషియేటివ్ 'కో ఎయిడ్'ను తీసుకొచ్చి ఆరోగ్య సంరక్షణా కార్యక్రమాలను చేపడుతున్నారు. వేలమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ❑

# 26వ పాశురం

**మాలే! మణివణ్ణా! మార్గళి నీరాడువాన్,**
**మేలైయార్ శెయ్‌వనకళ్ వేండువన**
**కేట్టియేల్, ఞాలత్తైయెల్లామ్ నడుంగ ముఱల్వన,**
**పాలన్నవణ్ణత్తు ఉన్‌పాఞ్చశన్నియమే,**
**పోల్వనశంగమ్‌గళ్ పోయ్‌ప్పాడుడైయనవే,**
**శాలప్పెరుమ్ పఱైయే పల్లాండిశైప్పారే,**
**కోళవిళక్కే కొడియే వితానమే,**
**ఆలినిలైయాయ్! అరుళేలో రెమ్బావాయ్.**

## తిరుప్పావై



**భావం:** ఆశ్రితులను కాపాడువాడా. మణినిపోలిన శరీర కాంతి గలవాడా. మంచి స్వభావము కలవాడా, మార్గశిర స్నానము చేయుటకు మాకు కావలసిన వస్తువులు కోరి వచ్చినాము. ఈ వ్రతము పూర్వము పెద్దలు ఆచరించినారు. ప్రపంచము వణుకునట్లు ధ్వనిచేయునది, పాలను పోలిన వర్ణముగల పాంచజన్యమును పోలిన శంఖములు, పెద్దదైన 'పఱ' యనువాద్యము మంగళ గానము చేయు భాగవతులు, మంగళ దీపములు, ధ్వజమున్ను మేలుకట్టును మాకు ఇమ్ము అని గోపికలు శ్రీకృష్ణుణ్ణి ప్రార్థిస్తున్నారు.

**ఫలం:** 'పరమపదం లభిస్తుంది' ❑

# ఫ్లవర్ రంగోలీ



పూలు పూసే... ముగ్గుల్లో..

తెలుగువారికి పండగంటే సంక్రాంతే. ఈ పెద్దపండక్కి ముగ్గులతోనే నిండుదనం. వాకిలినే కాదు. ఇంటి మొత్తాన్ని రంగవల్లులతో నింపేద్దాం అనుకొనే వారికోసం రూపొందించినవే ఈ రంగోలీ ఫ్లవర్ మ్యాట్స్. కృత్రిమ పూలతో తయారుచేసిన ఈ మ్యాట్స్‌ని హాల్, వరండా, మెట్లపై ఉంచితే ఇంటికి పండగ కళ ఇట్టే వచ్చేస్తుంది. మీకూ సమయం కలిసొస్తుంది









# వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: మా అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తోంది. ఆమెకు వ్యతిరేకంగా చిన్నమాట చెప్పినా, సలహా ఇచ్చినా సున్నీతో గొంతు బిగించుకుని చనిపోతాననంటుంది. చిన్నతనం నుంచి కొంత మొండితనం ప్రదర్శించేది. బిటెక్‌లో చేరినప్పటి నుంచి ఆత్మహత్య చేసుకుంటానని అంటోంది. కాలేజి నుంచి ఇంటికి రాగానే తన గదిలోకి వెళ్ళిపోతుంది. ఎవరితోను ఏ విషయం మాట్లాడదు. ఆమెకు ఎదురు చెప్పితే విరుచుకుపడుతుంది. ఇంటర్ వరకు బాగానే చదివింది. ఇప్పుడు బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. రాను రాను ఆమె ప్రవర్తనలో చాల మార్పు కనిపిస్తోంది. స్నేహితులతో కూడ సరిగా మాట్లాడదు బంధువులు ఇంటికి వచ్చినా పట్టించుకోదు. ఉదయం బద్ధకంగా నిద్రలేచి, బలవంతంగా సిద్ధమై కాలేజికి వెళుతుంది. ఇంటికి రాగానే గదిలో బందీ అవుతుంది. ఆమెలో ఏదో మాసిక సమస్య ఉందని భావించి సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లడానికి ప్రయత్నించాము. అయితే తనకు ఏ రోగమూ లేదని, ఎక్కడికీ రానని గట్టిగా చెప్పింది. బలవంతం చేస్తే చున్నీ గొంతుకు బిగించుకుంటుందన్న భయంతో వదిలేశాము. మాకు ఇద్దరూ అమ్మాయిలే ఈమె పెద్దది, చిన్నమ్మాయి పదవతరగతి చదువుతుంది. చిన్నమ్మాయి చాలా చలాకీగా ఉంటుంది. ఇంటికి రాగానే ఇంటి పనుల్లో సాయం చేస్తుంది. మావారు ఒక సంస్థలో మేనేజరుగా ఉన్నారు. ఇంటిలో ఎలాంటి సమస్యలు లేవు. అలాగే మా ఇరుకుటుంబాలలో ఎవరికి ఇలాంటి మానసిక స్థితిలేదు. ఆమె మాత్రం ఎందుకు ఇలా ప్రవర్తిస్తోందో అర్థం కావడం లేదు. ఆమె ఎత్తు అయిదు అడుగుల మూడు అంగలాలు, బరువు 55 కిలోలు ఉంది. నెలవారీ రుతు క్రమం కొద్ది ఆలస్యం అవుతుంది. ఆమె ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నదో అర్థం కావడం లేదు. ఈ సమస్యకు తగిన సూచనలు పరిష్కారమార్గాలు చెప్పండి. – ఒక సోదరి, నాయుడుపేట

## తక్షణం చికిత్స చేయించండి ..



జవాబు : అమ్మా, మీ అమ్మాయిలో మానసిక సమస్య ఉందని భావించాలి. అందరిలా కాకుండా అసహజంగా లేదా తేడాగా ప్రవర్తించడాన్ని సమస్యగానే భావించాలి. అయితే వ్యక్తిత్వం, ప్రవర్తనాలోపం, మానసిక సమస్యల ఒక్కోసారి ఒకేలాగ కనిపిస్తుంది. అలాంటి వారిని చూసినపుడు వారు అంతే అనేవారు కొందరు ఉంటారు. వ్యక్తిత్వం, ప్రవర్తన వారి దృక్పథం, ఆలోచనా విధానం, నమ్మకం, విశ్వాసాలపై ఆధారపడి ఉంటుంది. మానసిక రుగ్మతలు తలెత్తిన వారిలో హార్మోన్ల అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తుంది. హార్మోన్ల లోపం వల్ల వారి ప్రవర్తన, ఆలోచనల్లో తేడాలు కనిపిస్తాయి. కొంత మంది విచిత్రంగా, మరికొంత మంది విపరీత ధోరణి ప్రదర్శిస్తు ఉంటారు. కాబట్టి మానసిక నిపుణులు వివిధ పరీక్షలు చేస్తే ప్ప లోపం ఎక్కడ ఉందో కచ్చితంగా చెప్పలేము. వ్యక్తిత్వం, ప్రవర్తనలో లోపం ఉండే కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకుని రావచ్చు. అయితే పుట్టుకతో వచ్చేకొన్ని లక్షణాలను మార్చడం కొంత కష్టమనే చెప్పాలి. రుగ్మతలు ఉంటే మాత్రం చికిత్స తప్పనిసరి. చికిత్సలో కూడ రకాలు ఉంటాయి. మందులు అవసరంలేని చికిత్సలు, మందులతో కూడిన చికిత్సలు ఉంటాయి. ఒక మోస్తరు రుగ్మతలను మందులు లేకుండా తగ్గించే వీలుం టుంది. దీనికి కొన్ని రకాల పద్ధతు లుం టాయి. అయితే సమస్య కొంత తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అంటే మందులు కూడా వాడాలి. కొన్ని రుగ్మతలకు దీర్ఘకాలం మందులు వాడాల్సి ఉంటుంది. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె ఏదో తీవ్రమైన మానసిక రుగ్మతతో బాధ పడుతున్నదని భావించాలి. సహజంగా మనషులు ఎవరూ ఒంటరిగా గదిలోనే ఉండటానికి ఇష్టపడరు. అలా ఎవరైనా ఉన్నారు అంటే తీవ్రమైన డిప్రెషన్,

# ఇవి సంక్రాంతికే ఎందుకు చేసుకుంటారు?

పండుగలంటే పెద్దవాళ్లు పూజలలో బిజీ అయిపోతారు. పిల్లలు ఆటలకి సిద్ధమైపోతారు. కానీ సంక్రాంతికి మాత్రం చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ.. అరిసెల చుట్టూ మూగుతారు. ఏ పండుగలోనూ కనిపించని అరిసెలు ఒక్క సంక్రాంతికి మాత్రమే ఎందుకు గుర్తొస్తాయి?



సంక్రాంతి అంటే పంటల పండుగ అని తెలిసిందే! ఈ సమయంలోనే ధాన్యం చేతికొస్తుంది. కానీ చేతికొచ్చిన ధాన్యాన్ని వాడుకోవడం కుదరదు. ఎందుకంటే కొత్త బియ్యం ఓ పట్టాన జీర్ణం కాదు. దాన్ని తినడం వల్ల కడుపు నొప్పి ఖాయం. ఇదే సమయంలో మార్కెట్లోకి వచ్చే బెల్లం పరిస్థితీ ఇంతే! అందుకే కొత్త బియ్యాన్ని దంచి, దానికి కొత్త బెల్లాన్ని జోడించి అరిసలు చేసుకుంటారు. బియ్యాన్ని దంచడం వల్ల, బెల్లాన్ని ముదురుపాకం పట్టడం వల్లా.. ఏ తేడా చేయవు. తెలుగు రాష్ట్రంల్లో బెల్లం, బియ్యం కలిపి అరిసలు చేసుకుంటారు. తెలంగాణలో బియ్యపు పిండితోనే సకినాలు చేసుకుంటారు. అరిసెలైనా, సకినాలైనా.. వీటిలో నువ్వులు కూడా ఉండాల్సిందే దీనికి ఓ కారణం లేకపోలేదు. సంక్రాంతికి చలి చాలా ఎక్కువగా ఉంటుంది. రథసప్తమి నుంచి నిదానంగా, ఉక్కపోత మొదలవుతుంది. ఇలా మారుతున్న వాతావరణానికి తగినట్లు మన శరీరాన్ని సిద్ధం చేసేందుకు.. నువ్వులు ఉపయోగపడతాయి. అందుకే సంక్రాంతి జరుపుకొనే బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిషా, రాజస్థాన్‌లలో కూడా నువ్వులతో చేసిన పిండి వంటలనే తింటారు. తమిళనాడులో సంక్రాంతికి కొత్త బియ్యం బెల్లాన్ని కలిపి చక్కెర పొంగలిని చేసుకుంటారు. అక్కడ సంక్రాంతిని 'పొంగల్'అని పిలుచుకోవడానికి కారణం ఇదే! ఒడిషాలో కూడా కొత్త బియ్యంతో చౌలా అనే పిండివంటను చేసుకుంటేనే సంక్రాంతి పూర్తయినట్లు లెక్క. ఒకే పండుగని దేశంలో చాలా చోట్ల చేసుకుంటున్నా.. ప్రతి ప్రాంతంలోనూ ఒకేరకమైన ఆహారాన్ని ఉపయోగించి వేర్వేరు పిండివం టలు చేసుకోవడం ఒక్క సంక్రాం తికే కనిపి స్తుంది. అంటే మన పెద్దలంతా ఒకేలా ఆలోచించే వారన్న మాట. సంక్రాంతికి అరిసెలతో పాటు గారెలు కూడా చేసుకుంటారు. ఇలా గారెలు వండుకోవ డం వెనుక కూడా ఓ కారణం కనిపిస్తుంది. మినుము లతో చేసే గారెలు, సంక్రాంతి సమయంలో ఉండే చల్లదనాన్ని ఎదుదర్కొనేందుకు సాయ పడతాయి. సంక్రాంతి తర్వాత మాఘ మాసంలో మొదలయ్యే పొలం పనులు, పెళ్లి పనులలో పాల్గొనేందుకు తగినంత శక్తినిందిస్తాయి. ఇదీ

# రాజీ పడకుండా లాగించేద్దాం !

సాయంకాలం కారంగా తినాలనిపిస్తోందా? డ్రైఫ్రైట్స్‌ని కాస్త నెయ్యిలేకుండా వేయించి పైన కొంచెం దాల్చినచెక్క, జాజికాయ, జీలకర్ర పొడి, కొద్దిగా ఉప్పు చల్లి తినండి. నోటికి రుచిగా ఉండటమే కాదు అతి ఆకలినీ నియంత్రిస్తాయి.

◗. కరకరలాడేలా స్నాక్స్ తినాలనిపిస్తే.. చిలకడదుంపలను గుండ్రని ముక్కలుగా కోసి ఆలివ్ నూనె వేసి వేయించండి. చివరగా సముద్రపు ఉప్పు చల్లితే సరి. ఎంత బాగుంటాయో. బి 12 పుష్కలంగా ఉండే ఈ దుంప ఆరోగ్యాన్నీ కాపాడుతుంది. ◗ ఉడికించిన సోయాబీన్స్‌పై కాస్త ఉప్పు, కారం చల్లి తింటే సరి. వీటిల్లోని ప్రొటీన్లు, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగించి బరువును అదుపులో ఉంచుతాయి. ◗ బాదం పాలల్లో చెంచా చొప్పున నానబెట్టన చియాగింజలు, దానిమ్మ, ఖర్జూరం వేసి సాయంత్రం వేళ తీసుకోండి. తియతీయని ఈ డిజర్ట్‌లో పోషకాల మోతాదు ఎక్కువే. ముఖ్యంగా ఇందులో ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి చర్మానికి కావాల్సిన తేమను, శక్తినీ అందిస్తాయి. ❑




చెంచాల గుమ్మడి గింజల్లో పావుచెంచా ఆలివ్ నూనె వేసి దోరగా వేయించాలి. ఆపై కొద్దిగా దాల్చినచెక్క పొడి, కొంచెం ఉప్పు చల్లి తింటే సరి. ఈ సాయంకాలం స్నాక్ నోటికి భలే రుచినిస్తుంది. ◗. శీతగాలికి మెగ్నీషియం మెండుగా ఉంటాయి. ఇవి బరువును తగ్గించడంతో పాటు శరీరానికి కావాల్సిన వెచ్చదనాన్నీ అందిస్తాయి. ఇందుకోసం రెండు

# చిలగడదుంప కట్‌లెట్

**కావలసినవి :** చిలగడ దుంపలు – పావుకేజీ (ఉడికించి, తొక్కతీసి, మెత్తగా చేయాలి), పచ్చి మిర్చి–4 (ముక్కలు చేయాలి), కొత్తిమీర– అరకప్పు, పుదీనా – గుప్పెడు అకులు, సెనగపిండి– ఒక కప్పు, ఉప్పు– తగినంత, నూనె –తగినంత.

**తయారీ :** స్టౌమీద బాణలిలో నూనె కాగాక పచ్చి మిర్చి వేసి వేయించాలి. – ఉడికించిన చిలగడ దుంప ముద్ద వేసి బాగా వేయించాలి – కొత్తిమీర వేసి మరోమారు కలపాలి – సెనగపిండి, ఉప్పు జతచేసి మరోమారు కలియబెట్టి దింపేయాలి. – చేతికి కొద్దిగా నూనెరాసు కోవాలి. – తయారుచేసి ఉంచుకున్న మిశ్ర మాన్ని కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుని వడలా ఒత్తి పక్కన ఉంచాలి. – స్టౌ మీద పాన్ ఉంచి నూనె వేసి వేడయ్యాక, తయారుచేసి ఉంచుకున్న కట్‌లెట్‌లను వేసి రెండు వైపులా దోరగా

# ముత్యాల ముగ్గు



చుండేరి ఆకాంక్ష
హైద్రాబాద్



15 చుక్కలు
3 వరుసలు, 3 వరకు
సరి చుక్కలు

## గణిత అవధానంతో పాటు సంక్రాంతి సంబరాలు

విజయనగరం అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త



విజయనగరం మండలం ముడిదాం గ్రామం వద్ద ఉన్న ఇన్‌స్ప్రోస్కూల్‌లో గణిత అవధానంతో పాటు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకేలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మ్యాద్‌మేటిక్స్ ఎగ్జిబిషన్‌లో సుమారు 500 మంది విద్యార్థులు వేర్వేరు మోడల్ తయారు చేసి వచ్చిన వారికి బోధించారు. గణిత అవధానం అనే విభిన్న ప్రక్రియను విజయవాడ, హైదరాబాద్‌లో ఈ ప్రక్రియలో శిక్షణ ఇస్తున్న శ్రీ చంద్రశేఖర్ శాస్త్రి ఆధ్వర్యంలో ఇన్‌స్ప్రో స్కూల్ మేథ్స్‌టీచర్లతో కలిసి గణిత అవధానం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. గణిత అవధానంలో అతిపెద్ద మేథ్స్ ప్రొబ్లమ్స్‌ను పిల్లలు తక్కువ సమయంలో పెన్, పేపర్ సహాయం లేకుండా సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా సంక్రాంతి సంబరాలు కూడా జరిగాయి. ఈ సంక్రాంతి సంబరాల్లో గంగిరెద్దులు, కొమ్మ దాసులు, హరిదాసులు, గొబ్బిళ్లు, ముగ్గులు, పశువులు, గ్రామీణ వాతావరణం తలపించేలా ఆద్భుతంగా తీర్చిదిద్దారు. విద్యార్థులన్నీ సాధించేలా ఉండాలని ఒకవైపు ఎకడమిక్, పాఠశాల యాజమాన్యం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మండా రవి పాల్గొన్నారు.

## ప్రజలు తలచుకుంటే మార్పు సాధ్యమే
### అప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్

విజయనగరం అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త



వ్యవస్థలో మార్పులను తీసుకురావాలంటే ప్రజలు ఖచ్చితంగా తీసుకుని రాగలరనే ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో అమ్ ఆద్మీపార్టీ చేసినటువంటి కార్యక్రమాలకు ఆకర్షితులైన అమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అధికార ప్రతినిధి కె.దయానంద్ మాట్లాడుతూ ప్రజలు తలచుకుంటే రాజకీయ వ్యవస్థలో మార్పులు సాధ్యమేనని, డిల్లీ పంజాబ్ తరహాలో అవినీతి లేని అభివృద్ధి కోసం ఆమ్ ఆద్మీ పార్టీలో చేరేందుకు ప్రజలంతా ముందుకు రావాలని కోరారు. ఎస్.కోటకు చెందిన విశ్రాంత ఉద్యోగి కృష్ణారావుతో పాటు కొంతమంది ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. పార్టీలోచేరిన వారికి దయానంద్ టోపీ, కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆదరించారు. అనంతరం ఆయన దేశంలో, రాష్ట్రంలో రాజకీయాలు పూర్తి గాడి తప్పాయన్నారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీలు స్వార్థ రాజకీయాల కోసం కొట్లాడుకుంటున్నాయే తప్ప రాష్ట్రాన్ని బాగు చేసే పరిస్థితిలో లేవని పేర్కొన్నారు. సుపరిపాలన అందించేది ఆమ్ ఆద్మీ పార్టీయేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాసరావు, విజయనగరం నియోజకవర్గ కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, జగన్, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోలాటం సాంస్కృతిక పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

బాడంగి, జనవరి 10, ప్రభాతవార్త



సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించి కనుమరుగు అవుతున్న గ్రామీణ ప్రాంత కళలను గుర్తించి పోటీలు నిర్వహించడం చాలా గొప్ప విషయమనిర బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. స్వర్గీయ తెంటు భారతి జ్ఞాపకార్థంగా బుధవారం మండలంఒని కోడూరు గ్రామం స్వర్ణ భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం సాంస్కృతిక పోటీలు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి ముందుగా స్వర్గీయ తెంటు భారతి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కోలాటం సాంస్కృతిక పోటీలు ప్రారంభించి వీక్షించారు. గ్రామ నాయకులు, యువత ఆహ్వానం మేరకు పోటీలు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే దుశ్శాలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బోగి గౌరి, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, సర్పంచ్ బోగి జ్యోతి, ఉప సర్పంచ్ రెడ్డి కృష్ణ, మాజీ సర్పంచ్ తెంటు నారాయణరావు, జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17న తేదీ లోగా ఓటర్ల సవరణ కోసం అందిన దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

విజయనగరం అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త

ఓటర్ల సవరణ కోసం అందిన దరఖాస్తులను ఈ నెల 17వ తేదీలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఓటర్ల ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కలెక్టర్ చాంబర్‌లో రాజకీయపార్టీల ప్రతినిధులకు సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌కు అందిన ఫిర్యాదులన్నింటికీ సమాధానాలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రతినిధులు పాల్గొని ఓటరు చైతన్య కోసం సలహాలు అందించాలన్నారు. బిఎల్‌ఒల నుంచి ఇఆర్‌ఒల వరకు పాస్‌వర్డ్ షేర్ చేయకూడదని లేనిచో శిక్షలకు గురవుతారన్నారు. వారంలో ఫారం 6,7,8 కోసం మొత్తం 421 దరఖాస్తులు అందయన్నారు. ఈ నెల 17వ తేదీలోపు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశం డిఆర్‌ఒ అనిత్, నూకరాజు, వైసిపి నుంచి రొంగలి పోతన్న, బిఎస్పీ సోములు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమైనంతవరకు సమ్మె

బలిజిపేట, జనవరి 10, ప్రభాతవార్త



30వ రోజుకు దర్నాకు ఎపిటిఎఫ్ 257 బలిజిపేట మండల ప్రదాన కార్యదర్శి గుల్ల రామారావు సంఘీభావం తెలియజేశారు. అందరికి ఉద్యమాభినందనలు తెలిపారు. ప్రదాన డిమాండ్ జీతాలు పెంచే వరకు కొనసాగించాలనిక ఓరారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలుగుజేసినా సమ్మెను కొనసాగిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన భూహక్కు చట్టం ప్రజలకు యమపాశం

శృంగవరపుకోట, జనవరి 10, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నూతన భూహక్కు చట్టం 2022 ప్రజల పాలిట యమపాశం కాబోతోందని, న్యాయ వాదులతో పాటు ప్రజలు కూడా ఉద్యమించాల్సిన తరుణం అసన్నమైందని ఎస్.కోట బార్ అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శి అల్లు సత్యాజీ, డబ్ల్యుఎస్ శర్మ స్పష్టం చేశారు. నూతన భూహక్కు చట్టం అమలును నిరసిస్తూ ఈ నెల 21వ తేదీ వరకు కోర్టు విధులు బహిష్కరించి న్యాయవాదులు ఎస్.కోట కోర్టు బయట ఒంటి కాలుపై నిల్చుని బుధవారం తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ళ పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, న్యాయవ్యవస్థ ఇక ముందు మూతపడబోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన భూహక్కు చట్టం 2022లో పేర్కొనా న్నరని ఇలాంటి చట్టం పూర్తిగా అముల్లోకి వస్తే ప్రజలు తమ భూహక్కులను కోల్పేయే ప్రమాదంతో పాటు న్యాయవాదుల వృతి కూడా ప్రశ్నార్థకం అవుతుందన్నారు. ప్రజలను కలుపుకుని పోరాటాన్ని ఉదృతం చేస్తామని అల్లు సత్యాజీ, డబ్ల్యుఎస్ శర్మ హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బి.త్రిమూర్తులు, ఎం.చంద్రశేఖర్, టీవీఆర్ మూర్తి, బి.సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, బీవీఎస్ రామారావు, జి.చిట్టిబాబు, ఎం. అప్పారావు, సంతోష్, బోడ్డు వెంకటరావు, బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

గుర్ల, జనవరి 10, ప్రభాతవార్త



పొదుపు సంఘాలు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో ఆనాడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డ్వాక్రా రుణాలను మాఫీ చేశారని పలాస నియోజకవర్గం పరిశీలకులు కె.వి.సూర్య నారాయణరాజు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా ఇప్పటి వరకు మూడు విడతలు అర్హతగల స్వయం సహయక పొదుపు సంఘాల ఖాతాలకు నేరుగా వేయటం జరిగిందన్నారు. నాలుగో విడత మిగిలిన మొత్తం ఈ నెల 23వ తేదీన సంబంధిత సంఘాల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ మొత్తలను ఉపయోగించి జీవనపోపాధి కార్య క్రమాలు చేసుకుని వారి అదనపు ఆదాయం సంపాదించుకోవాలన్నారు. మళ్ళీ మహిళా సంఘాలన్నీ వైఎస్సార్ ప్రభుత్వాన్ని ఆదరించాలని జడ్పీటీసీ శీర అప్పలనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొట్నూరు సన్యాసినాయుడు, డీఎల్‌డిఎ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, బోళ్ళ మణి, ఎపిఎంలు పి.నారాయణరావు, భారతి, ఎర్రినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

కొత్తవలస, జనవరి 10, ప్రభాతవార్త



మంలంలోని చీడివలసలో వికసిత భారత్ సంకల్పయాత్ర ప్రదాని మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్.కోట బిజెపి నియోజకవర్గం కన్వీనర్ ప్రసాద్ తెలిపారు. రామలింగాపురం సచివాలయం సర్పంచ్ నెక్కలి గౌరీనాయుడు, చీడివలస సర్పంచ్ చలుమూరి అప్పలనాయుడు, ఎంపిటిసి లెంక వరహాలు, సెక్రటరీలు బి.సత్యవతి, వి.రాము ఆధ్వర్యంలో సభలు ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ తిరుమలేశ్వరరావు జీవన్ జ్యోతి, జనదన్ యోజన పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన మహిళలకి ఉచిత గ్యాస్ కనెక్షన్, ఆరోగ్య పరంగా ప్రధానమంత్రి వందన యోజన పథకం, ప్రదానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ఆయుస్మాన్ భారత్ పథకం కింద ప్రతీ నిరుపేద మహిళలకి ఐదు లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా పథకాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశవర్కర్స్ బా ంకు సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులలో నైపుణ్యతను వెలికి తీయడమే జగనన్న లక్ష్యం

గుర్ల, జనవరి 10, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల యువతీ యువలకులలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి తద్వారా క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు మన ముఖ్యమంత్రి వై.ఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేశారని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడలు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంలస్థాయిక క్రీడాపోటీలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకుని జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గని మండలానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ పరిశీలకులు కె.వి. సూర్యనారాయణ, జడ్పీటీసీ శీర అ్పలనాయుడు, డిఎల్‌డిఎ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యడు పొట్నూరు సన్యాసినాయుడు, బోళ్ళ మణి, జిల్లా వ్యవసాయ సలహ మండలి సభ్యుడు కెమధుసూధనరావు తదతరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి మహిళల సహకారం అవసరం : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త



విజయనగరం మండలంలో పార్టీ బలోపేతానికి మహిళలు అంతా సహకరించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మండల వైఎస్సార్ పార్టీ సిపి మహిళాధ్యక్షురాలిగా శశిబార్గవి నియమితులయ్యారు. గురువారం డిప్యూటీ స్పీకర్ స్వగృహంలో నిర్వహించిన మహిళ సదస్సులో ఆమెను అద్యక్షురాలిగా ప్రకటించారు .దీంతో మహిళల్లో ఆనందం వ్యక్తమైంది. మహిళలంతా శశిబార్గవికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ రాజకీయాల్లో మరింత పెరగాలని ఆయన ఆకాంక్షించారు. మహిళ కమిటీలను ఏర్పాటు చేసిన అన్ని గ్రామాల్లో పర్యటించి మహిళ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని చెప్పారు. మహిళలకు రాజకీయాల పట్ల ఆకర్షితులను చేయాలన్నారు. సభ్యత్వాలను విరివిగా పెంచాలని ఆమెకు సూచించారు. శక్తి, యుక్తి ఉన్న విద్యావంతులైన మహిళలు పార్టీకి మద్దతు నిలిచేవిధంగా చూడాలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు సహయ సహకారాలు అందించాలన్నారు. మండల పార్టీ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం ఆకాంక్ష వ్యక్తం చేశారు. శశిబార్గవి మాట్లాడుతూ తనకు ఎంపిక చేసినందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన బాధ్యతను తుచా తప్పకుండా నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం పని చేస్తానన్నారు. మండల పార్టీ నాయకులతో మమేకమవుతూ వారి సలహలతో నడిపిస్తామన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు, నడిపేన శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు 15 ఏళ్లు జైలు

విజయనగరం అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త

విజయనగరం రూరల పోలీస్‌స్టేషన్‌లో 2018లో నమోదైన గంజాయికేసులో ఇద్దరు నిందితులకు 15 సంత్సరాల జైలుశిక్ష, ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పన జరిమాన విధిస్తూ విజయనగరం అడిషన్ సెషన్ జడ్జి జి.రజని గురువారం తీర్పు వెల్లడించారని విజయనగరం రూరల్ సి.ఐ టి.వి తిరుపతిరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే విజయనగరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాకోడు-పినవేమలి గ్రామల మధ్యవిజయనగరం రూరల్ పోలీసులకు వచ్చిన సమాచారంతో 2018 ఫిబ్రవరి 19 తేదీన అప్పటి రూరల్ ఎస్.ఐ పి.రామకృష్ణ వాహనాలను తనిఖీ చేస్తుండగా గంట్యాడ మండలం నరవ గ్రామం ఎఎంజి కాలనీకి చెందిన చలుమూరి గంగునాయుడు, విజయనగరం పట్టణాకి చెందిన పెసల శ్యామ్‌సన్ అనే ఇద్దరు వ్యక్తులు వేర్వేరు మోటారు సైకిల్‌పై వస్తూ పోలీసులకు పట్టుబడగా వారి ఇద్దరు నుంచి 65 కేజీల గంజాయిని అప్పటి తహశీల్దార్ సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకోగా సి.ఐ డి.లక్ష్మణరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితులకు అరెస్టు చేసి రిమాండ్ తరలించి నిందితులపై అభియోగ పత్రాలు దాఖలాలు చేశారు. జిల్లా ఎస్పీ ఎం.దీపికా ఆదేశాల మేరకు ప్రస్తుత రూరల్ సి.ఐ తిరుపతిరావు ప్రాధాన్యతగా స్వీకరించి, కోర్టు విచారణలో సాక్ష్యలను ప్రవేశ పెట్టి సాక్ష్యం చెప్పే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించడంతో నిందితులపై నేరారోపణలు రుజువు కావడంతో ఒకటవ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్ జడ్జి రజని నిందితులకు 15 సంవత్సరాలు జైలు శిక్షను ఖరారు చేశారు. నిందితులు జరిమాన చెల్లించడంలో విఫలమైతే ఆరు మసాలు కఠినకారాగార శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించారు. ఈ కేసులో ప్రస్తుతం విజయనగరం రూరల సి.ఐ తిరుపతిరావు, ఎస్.ఐ గణేష్, కోర్టు కానిస్టేబుల్ లక్ష్మి నిందితులను శిక్షించడంలో ప్రత్యేక దృష్టి సారించారు.

## 14 మందికి పింఛన్లు పంపిణీ

గుమ్మలక్ష్మీపురం, జనవరి 10, ప్రభాతవార్త



గుమ్మలక్ష్మీపురం గ్రామ పంచాయతీలోని 14 మంది లబ్దిదారులకు కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. ఈ మంజూరైన పింఛన్లను గుమ్మలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ బి.గౌరీశంకరరావు బుధవారం స్థానిక గ్రామ సచివాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారన్నారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం చేపట్టిని ప్రజా సంక్షేమ పథకాలు వైకాపా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. జగన్మోన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తగా పింఛన్ల అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కిశోర్, మాజీ సర్పంచ్ పాలక ప్రేమానంద్, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు వహీద్‌ఖాన్, విఆర్‌వో హరికృష్ణ, తదతరులు పాల్గొన్నారు.

## మద్యం బెల్ట్‌షాపులపై దాడి

వేపాడ, జనవరి 10, ప్రభాతవార్త



వేపాడ మండలం భర్తవానిపాలెం గ్రామంలో మద్యం బెల్ట్‌షాపుపై వల్లంపూడి పోలీసులు ఆకస్మిక దాడి జరిపి 12 మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్నట్లు వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కాపు శెట్టి రమణను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

## క్రీడలకు పెద్దపీట : ఎంపీపీ బెల్లాన

గజపతినగరం, జనవరి 10, ప్రభాతవార్త



దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు కల్పించని ప్రాధాన్యత తమ ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక అన్నారు. బుధవారం గజపతినగరం ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలను ఆమె క్రికెట్ బ్యాటింగ్‌తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులలో దాటి ఉన్న నైపుణ్యాలను, సామర్థ్యాలను వెలికి తీయాలన్నదే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సచివాలయాల పరిధిలో ఎంతో విజయవంతంఆ ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలస్థాయలో కూడా అదే స్ఫూర్తితో పోటీలను నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఈ పోటీలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండల సురేష్, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, రేగ సురేష్, కర్రి నానాజీ, ఎంపిడివో కె.కిశోర్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుల సంగం జిల్లా కార్యదర్శి ఎల్వీ రమణ, గ్రామ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## కోడి పందాలు జూదం ఆడితే కఠిన చర్యలు

సాలూరు, జనవరి 10, ప్రభాతవార్త



సంక్రాంతి బోగి కానుక పండుగ సందర్భంగా చట్టవ్యతిరేకంగా కోడిపందాలు, జూదం లాంటి చర్యలకు ఎవరు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సి.ఐ దేవుడు బాబు బుధవారం స్థానిక విలేకర్లకు తెలిపారు. సారా, గంజాయి బెల్ట్‌షాపులలో అమ్మకాలు చేసిన రవాణా చేసిన వారిని ఉపేక్షించేది లేదని వారిపై పోలీసు కేసులు పెడతామన్నారు. అలాగే వ్యాపారస్తులు, ప్రజలు లారీ యూనియన్ సభ్యులు ప్రతినిధులు, ట్రాఫిన్ నియంత్రణలో పోలీసు వారికి సహకరించాల్సిందిగా కోరారు. అదేవిధంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాన్ని నడపరాదని వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు పెడతామన్నారు.

## పశు సంపద ఆరోగ్య పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ అవసరం
### వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు

నెల్లిమర్ల, జనవరి 10, ప్రభాతవార్త



పశు సంపద ఆరోగ్య పరిరక్షణలో యజమానులు ప్రత్యేక దృష్టి సారించాలని వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు సూచించారు. మండలంలోని అలుగోలు పంచాయితీ మదుర పల్లిపేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైకుంఠంనాయుడు మాట్లాడుతూ పశు సంపదతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. తమ వైసిపి ప్రభుత్వం కూడా పాడిపరి శ్రమ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నదని అన్నారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో పశుసంవర్ధక సహాయకుడ్ని నియమించడం చారిత్రాత్మకమని ఆయన అన్నారు. ఈ సదుపాయాలను రైతులు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ప్రధానంగా రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ కూడా గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ శిబిరంలో 12 ఎదకు రాని పశువులకు, 8 పశువులకు చూడి తనిఖీలు నిర్వహించారు. 11 లేగ దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. దూడల యాజమాన్యపద్దతుల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వైకుంఠంనాయుడుతో పాటు గ్రామ సర్పంచ్ అలుగోలు బంగారమ్మ, సతివాడ పశువైద్యాధికారి డాక్టర్ కూరెళ్ల ప్రవీణ్‌కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి డి.సురేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబును కలిసిన టీడీపీ నేత రవిశేఖర్

నెల్లిమర్ల, జనవరి 10, ప్రభాతవార్త



'రా కదలిరా' కార్యక్రమానికి బొబ్బిలి పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడును పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్చాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ బుధవారం బొబ్బిలిలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని చంద్రబాబునాయుడు రవిశేఖర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పతివాడ నారాయణస్వామినాయుడు, రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర పోటీలు క్రీడాకారులకు వరం : ప్రత్యేక అధికారి వి. శ్రీనివాసరావు

నెల్లిమర్ల, జనవరి 10, ప్రభాతవార్త



'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలు క్రీడాకారులకు వరం అని నగర పంచాయితీ ప్రత్యేక అధికారి , జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రోజెక్టు డైరెక్టర్ వి.శ్రీనివాసరావు అన్నారు. స్తానిక తామస్‌పేట పుట్‌బాల్ మైదానంలో బుధవారం నగర పంచాయితీ స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతలుగా నిలిచేందుకు ప్రయత్నించాలని అన్నారు. క్రీడాకారులకు నెల్లిమర్ల కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు కూడా ఉన్నారని అన్నారు. ఈ ఒరవడి కొనసాగించి రాష్ట్ర స్థాయిలో ఈ సారి విజేతలుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్‌తో పాటు మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ రాజ్యలక్ష్మి ,ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ రా కదలిరా కార్యక్రమానికి తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు

నెల్లిమర్ల, జనవరి 10, ప్రభాతవార్త




బొబ్బిలిలో బుధవారం జరిగిన 'రా కదిలిరా' చంద్రబాబునాయుడు బహిరంగ సభ కార్యక్రమానికి నెల్లిమర్ల మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక బస్సుల ద్వారా కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. ఈ బస్సులను నెల్లిమర్లలో పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్చాపురం నియోజక వర్గ ఇన్‌చార్జ్ సువ్వాడ రవిశేఖర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవిశేఖర్‌తో పాటు పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగర పంచాయితీ నాయకులు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), అవనాపు సత్యనారాయణ, తెలుగుయువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, రైతు సంఘం జిల్లా నాయకులు బొంతు వెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకుని పైకి ఎదగాలి
### సెంచూరియన్ విసి ప్రొ.ప్రశాంత్‌కుమార్

నెల్లిమర్ల, జనవరి 10, ప్రభాతవార్త

విద్యార్దులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సెంచూరియన్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి ఆకాంక్షించారు. నెల్లిమర్లలోని ఆదిత్య పబ్లిక్ స్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌జిసి విద్యార్దులు బుధవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్దులు అక్కడ ప్రయోగ శాలలు, ఉద్యానవనం, పరిసరాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ పుష్పలత, కిషోర్ మోహన్ పాత్రో విద్యార్దులకు పలు అంశాలను వివరించారు. హెచ్‌ఎం వి.అమృత, కరస్పాండెంట్ వి.సూరిబాబు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అందరి సంక్షేమమే జగనన్న లక్ష్యం : ఎంపీపీ, వైస్ ఎంపీపీ

శృంగవరపుకోట, జనవరి 10, ప్రభాతవార్త



ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజులు తెలిపారు. బుధవారం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో వైఎస్సార్ పింఛన్ కానుక కింద పెంచిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వైస్ ఎంపిపిలు ముఖ్య అతిథులుగా పాల్గొని పలువురు లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట సర్పంచ్ జి.సంతోష్‌కుమారి, స్థానిక సర్పంచ్ యామిని దేవి, పెదఖండేపల్లి ఎంపిటిసి బి.దేముడు, పలువురు వార్డుమెంబర్లు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

emptpy file:Layout 1 1/1/02 9:32 AM Page 1



# మురారి..లాంటి అద్భుత చిత్రమవుతుంది:

తన తొలి చిత్రం హీరోతో ఆకట్టుకున్న సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా, తన రెండో సినిమా అశోక్‌గల్లా2.. అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు.. క్రియేటివ్ డైరెక్టర్ హేనుమాన్ ఫేం ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి కథ అందించారు.. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో

## 'దేవకీ నందన వాసుదేవ' టైటిల్, టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అశోక్ గల్లా



ప్రొడక్షన్ నెంబర్1గా ఎన్నారై (ఫిల్మ్‌డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు.. మేకర్స్ తాజాగా బుధవారం టైటిల్‌ను అనౌన్స్‌చేసి, టీజర్‌ను విడుదల చేశారు. దేవకీ నందన వాసుదవే అనే ఆకట్టుకునే టైటిల్ పెట్టారు. హీరో పాత్రతోపాటు సినిమా ప్రిమైజ్ కూడ పరిచయం చేసేలా ఉంది.. నీ బిడ్డకి మరణ గండం,, లేదా అతని చేతిలో మరోకటి మరణం..అనే వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది..బురదలో రౌడీలతో జరిగే ఫైట్ సీక్వెన్స్‌లో హీరో యాక్షన్ ప్యాక్డ్ ఎంట్రీ కట్టిపడేసింది.. హీరో ప్రేమికురాలిగా వారణాసి మానస ఎంట్రీ ప్లజెంట్‌గా ఉంది.. అశోక్‌గల్లాకి ఇది కంప్లీట్ మేకోవర్.. తన తొలి చిత్రంలో స్టైలిష్, క్లాస్‌లుక్‌లో కన్పించిన ఈ యంగ్‌స్టర్ ఇందులో మీసాలు, గడ్డంతో మాస్ అవతార్‌లో కన్పించారు.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో అశోక్ గల్లా మాట్లాడారు.. టీజర్ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్నో పెద్ద సినిమాలకు మాటలు రాసిన సాయిమాధవ్‌గారు మా సినిమాకు పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు, నాలుగు సినిమాల తర్వాత మాస్ సినిమా చేయాలని అనుకున్నానని, కానీ బాలగారు నన్ను ఇలా ప్రజెంట్ చేసే అవకాశం ఇచ్చారన్నారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నానని అన్నారు. ప్రశాంత్‌వర్మగారు అద్భుతమైన కథ ఇచ్చారన్నారు.. మానస అద్భుతంగా నటించిందన్నారు. కార్యక్రమంలో మానస వారణాసి, దర్శకుడు అర్జున్ జంధ్యాల, దర్శకుడు ప్రశాంత్ వర్మ, సాయిమాధవ్ బుర్రా, నిర్మాత సోమినేని బాలకృష్ణ తదితరులు మాట్లాడారు.

# రామ్‌చరణ్‌కు 'నేను' పుస్తకం అందజేత

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌ను పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం మర్యాదపూర్వకంగా కలిశారు.. బ్రహ్మానందం జీవితంలోని అత్యంత ఆసక్తికరమైన అంశాలతో, అనుభవాలతో ప్రచురితమైన 'నేను' బ్రహ్మాందం ఆటోబయోగ్రఫీగా విడుదలైన 'నేను' పుస్తకానికి బ్రహ్మానందం అభిమానుల్లోనూ, సినిమా ఇండస్ట్రీలోనూకాకుండా పుస్తక ప్రియుల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది..నేను ఆటోబయోగ్రఫీ గురించి ఇటీవల మెగాస్టార్ చిరంజీవి కూడ మనసారా అభినందించారు. బ్రహ్మానందం కృషిని ప్రశంసించారు. తాజాగా రామ్‌చరణ్‌కు తన ఆటోబయోగ్రఫీని బహూకరించారాయన.. నేను పుస్తకాన్ని అందుకున్న రామ్‌చరణ్ ఆనందం వ్యక్తం చేశారు. బ్రహ్మానందంగారు తమ జీవితంలోని అనుభవాలను నేనులో రాశారని అనానరు. అత్యద్భుతమైన ఆయన జీవిత ప్రయాణాన్ని ఇందులో సంక్షిప్తంచేశారన్నారు. అక్కడక్కడా చమత్కారంతో, మనసులోని ఎన్నెన్నో విషయాలను ఇందులో రాసుకున్నారని, ఓవైపు జీవిత పాఠాలను నేర్పుతూ, అనుభవాలను పంచుకుంటూ



**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్.. తేజ సజ్జ హీరోగా నటించిన ఈచిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతుంది.. ఈ నేపథ్యంలో హను-మాన్‌లో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నటి వరలక్ష్మీశరత్‌కుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**

# నా కెరీర్‌లో డిఫరెంట్ రోల్..



**దర్శకుడు ప్రశాంత్ వర్మ కథ , మీ పాత్ర గురించి చెప్పినపుడు ఎలా అన్పించింది?**

ప్రశాంత్‌వర్మగారు ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది... తప్పకుండా చేయాలనే ఫీలింగ్ కలిగింది.. ఇందులో తేజకి అక్క పాత్రలో నటించాను.. బ్రదర్,సిస్టర్ మధ్య ఉండే సరదా సన్నివేశాలుమంచి వినోదాన్ని పంచుతాయి... చాలా క్యూట్‌గా ఉంటాయి. ప్రేక్షకులుబాగా కనెక్ట్ అవుతారు.. ఇది సూపర్‌హీరో ఫిల్మ్.. ఇందులో తేజ సూపర్‌హీరో నేను కూడ ఒక యాక్షన్ సీక్వెన్స్ చేశాను. అది ట్రైలర్‌లో చూసిఉంటారు.. ఒక మాస్ హీరోకి ఉన్నంత ఎలివేషన్ ఉండే యాక్షన్ సీక్వెన్స్ అది. సినిమా అద్భుతంగా వచ్చింది.. దర్శకుడు ఎంత అద్భుతంగా కథ చెప్పారో అంత అద్భుతంగా సినిమా తీశారు.. ఇంతింతై వటుడింతే.. అన్నట్టుగా ఈచిత్రం ఇంత పెద్ద స్కేల్‌లో గ్రాండ్‌గా రావటం చాలా ఆనందంగా ఉంది... ఆడియన్స్ నుంచి పాజిటివ్ ఎనర్జీ వస్తుంది... తేజ, ప్రశాంత్, నిర్మాత ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా అద్భుతంగా అలరిస్తుందని ఆశిస్తున్నాను.

**షూటింగ్ సమయంలో తేజ, దర్శకుడు ప్రశాంత్‌కు మీరేమైనా ఇన్‌పుట్స్ ఇచ్చారా?**

ప్రశాంత్ చాలా ఫోకస్‌గా ఉంటారు. తనకేం కావాలో పూర్తి క్లారిటీ తనలో ఉంటుంది. తేజ, ప్రశాంత్ మధ్య మంచి సింక్ ఉంది... పైగా ప్రశాంత్ ఒక్కటేక్‌లో ఓకే చెప్పే డైరెక్టర్ కాదు (నవ్వుతూ).. తను అనుకున్నది వచ్చేదాకా రాజీపడడు.. అయితే ఏదైనా బెటర్‌మెంట్‌కి ఉపయోపగడుతుందంటే ఇన్‌పుట్ తీసుకుంటారు.

**మీరు పెద్దస్టార్స్ పెద్ద బడ్జెట్‌లు సినిమాలు చేశారు. హనుమాన్ చేసినపుడు ఎలా అన్పించింది?**

నిజానికి నాకు ఎలాంటి తేడా కన్పించలేదు.. తొలిరోజు సెట్‌లో అడుగుపెట్టినపుడు, ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్స్ ఉన్నాయి. అపుడే సినిమా క్వాలిటీ అర్థమైంది.. ఇది పెద్ద బడ్జెట్ సినిమాలానే తీస్తున్నారని అన్పించింది.

**ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**

నిర్మాత నిరంజన్‌రెడ్డిగారికి హ్యాట్సాఫ్ చెప్పాలి... హనుమాన్‌ను చాలా అద్భుతంగా నిర్మించారు. .దర్శకుడు విజన్‌ను అర్థంచేసుకునే నిర్మాత ఆయన.

**హీరోయిన్ పాత్రలపై దృష్టిపెట్టకపోవటానికి కారణం?**

నటనలో ఎపుడూ హీరోయిన్, సైడ్ క్యారెక్టర్ అని చూడను.. మొదటి నుంచి ఈ అలవాటు లేదు. వీరసింహారెడ్డి గురించి మాట్లాడినపుడు ప్రేక్షకులకు నా పాత్ర గుర్తుకు వస్తుంది... అది నాకు ముఖ్యం కథలో నా పాత్రకు ప్రాధాన్యత ఉందా లేదా? అనేదే చూసుకుంటాను. కొంతమందికి నా పేరు తెలీదు.. వాళ్ల నన్ను జయమ్మ , భానుమతి అని పిలుస్తారు. ఇదే నాకు అసలైన అవార్డు.

**ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవిగారు మీ వర్క్‌ని అభినందించటం ఎలా అన్పించింది?**

చిరంజీవిగారు నన్ను అభినందించటం చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది.. ఇన్నాళ్ల పడిన కష్టానికి అ వార్డులా అన్పించింది.. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ మెసేజ్ చేశాను.

**డ్రీమ్‌రోల్స్ చేయాలనే ప్లాన్ ఏమైనా ఉందా?**

నేను ప్లాన్ చేయటం ఆపేశాను. నేను ప్లాన్ చేసినట్టుగా ఏదీ జరగలేదు (నవ్వుతూ), జీవితంలో జరగాల్సింది జరిగిపోయింది.

**బాలీవుడ్‌కు వెళ్లే ఆలోచనలు ఉన్నాయా?**

నేను ఎపుడూ భాషగురించి ఆలోచించలేదు.. ఎక్కడ మంచి రోల్ దొరికితే అది చేస్తాను. హిందీలో కొన్ని అవకాశాలు వచ్చాయి. కానీ పాత్రలు అంత ఆసక్తికరంగా అన్పించలేదు.

**నాన్నగారు మీ చిత్రాలు చూస్తారా?**

నా ప్రతిసినిమా చేస్తారు.. కోటబొమ్మాళిలో నా పాత్ర ఆయనకు బాగా నచ్చింది

**కొత్త ప్రాజెక్టులు?**

సురేష్‌గారి మ్యాక్స్ సినిమా చేస్తున్నాను.. ధనుష్ డి-50లో చేస్తున్నాను.. ఇంకొన్నిప్రాజెక్టులు జరుగుతున్నాయి.



న్యూ ఫోటో షూట్
మన్నా చౌదరి



# 'మెకానిక్' ఆడియో సక్సెస్‌మీట్

టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్‌పై మణిసాయితేజ, రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్... ముని సహేకర దర్శకత్వం వహిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు, పాటలు కూడ రాశారు.. ఎం.ఆగ మునెయ్య (మునాన) నిర్మాత. నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు..ఈనెల 26న విడుదల కానుంది.. ఈచిత్రం ఆడియో హిట్ అయ్యింది. ఈసందర్భం గా యూనిట్ ఆడియో సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది... ప్రముఖ రచయిత లక్ష్మీభూపాల, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. లక్ష్మీభూపాల మాట్లాడుతూ, విడుదలకు ముందే ఒక చిన్న సినిమా ఆడియో 10లక్షల వ్యూస్‌కు చేరువలో ఉందంటే మాటలు కాదన్నారు.. కచ్చితంగా ఇది వందకు వందశాతం జన్యూన్ ఆడియో సక్సెస్‌మీట్ అని అన్నారు.. కలలు కనటమే కాదు. వాటిని నిజం చేసుకోవటానికి శ్రమకూడ అవసరం అన్నారు. ఈసినిమా యూనిట్ కూడ తాము కన్న కలను నిజం చేసుకుందని ఈ సక్సెస్‌మీట్ చెబుతోందన్నారు. యూనిట్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, కొన్ని సినిమాల సక్సెస్ అని విడుదలైన తర్వాతే తెలుస్తుందన్నారు.. మరికొనిన సినిమాల సక్సెస్ విడుదలకు ముందే కన్ఫర్మ్ అవుతాయన్నారు.. అలాంటి సక్సెస్ సాధించబోతున్న సినిమా మెకానిక్ అని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత మున్నా, దర్శకుడు ముని సహేకర, కోప్రొడ్యూసర్స్‌లో ఒకరైన కొండ్రాసి ఉపేందర్, హీరో మణిసాయితేజ, హీరోయిన్ రేఖ నిరోషా తదితరులు మాట్లాడారు.



# ఫిబ్రవరి 9న 'లాల్ సలామ్'

సూపర్‌స్టార్ రజనీకాంత్ కీలకపాత్రలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం లాల్ సలామ్.. భారీ చిత్రాలతో పాటు డిఫరెంట్ చిత్రాలను రూపొందిస్తునన ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ప్రపంచ వ్యాప్తంగా ఈసినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో ప్రేక్షకులముందుకు రానుంది... విడుదల తేదీని ప్రకటిస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు.. జైలర్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రజనీకాంత్ నటిస్తున్న సినిమా కావటంతో ఈచిత్రంపై మంచి బజ్ ఏర్పడింది.. అంతేకాకుండా ఆయన భాషా చిత్రం తర్వాత ముంబై బ్యాక్‌డ్రాప్‌లో చేసిన సినిమా ఇది.. ఈచిత్రంలో మెయినుద్దీన్ అనే పవర్‌ఫుల్ పాత్రలో కన్పించబోతున్నారు. మంచి క్రికెటర్స్, ఫ్రెండ్స్ అయిన హిందూ, ముస్లిం యువకులు, వారెంతగానో ప్రేమించే క్రికెట్ ఆటను మతం పేరుతో గొడవలు పడుతూ ఉంటే ఆ గొడవలను మెయినుద్దీయన్ బాయ్ ఎలా సర్దుఆటు చేశారు.. ప్రజల మధ్య ఎలాంటి సఖ్యత కుదిర్చారనేది లాల్ సలామ్ సినిమా ప్రధాన కథాంశంగా రూపొందింది.. ఈచిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్‌దేవ్ తదితరులు నటించారు..

# 'ఊరు పేరు భైరవకోన' రిలీజ్ డేట్

హీరో సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్‌ల ఫాంటసీ అడ్వంచర్ ఊరు పేరు భైరవ కోన, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తునానరు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్‌స బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఈచిత్రం రిలీజ్ డేట్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల



చేస్తున్నట్టు తెలిపారు. సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కన్పించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచింది.. ఊరు పేరు భైరవకోన సూపర్ నాచురల్ ఎలిమెంట్స్ ఉండబోతోందని తెలుస్తోంది.. టీజర్ సినిమా ప్రిమైజ్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ఈచిత్రానికి శేఖర్‌చంద్ర సంగీతం అందించారు.. వర్ష బొల్లమ్మ, కావ్యాథాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతిష్టాత్మక చిత్రం ' ది గోట్ లైఫ్'

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త చిత్రం గోట్ లైఫ్ (ఆడు జీవితం).. హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ ల్ బలూసి, రిక్ అదే ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తో నిర్మించింది.. ఏప్రిల్ 10న ది గోట్ లైఫ్ సినిమా పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.. ఇవాళ ఈసినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు.. తన స్నేహితులు పృద్వీరాజ్ సుకుమారన్‌కు, ది గోట్ లైఫ్ మూవీ టీంకు ప్రభాస్ తన బెస్ట్ విషెస్ తెలిపారు. పృధ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, నా ఫ్రెండ్ ప్రభాస్ చేతులమీదుగా ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్ చేసుకోవటం హ్యాపీగా ఉంది.. ఈ ప్రాజెక్టు ఒప్పుకున్నపుడే ఈ సినిమా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుంది అనేది నాకు తెలుసు అన్నారు. ఐదేళ్లు ది గోట్ లైఫ్ సినిమా కోసం కేటాయించానని అన్నారు. మానసికంగా, శారీరకంగా నజీబ్ క్యారెక్టర్‌లా మారిపోయానని అన్నారు..ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ మూవీ కోసం రాజీలేకుండా కష్టపడ్డానని అన్నారు.. ఈసినిమాకు పనిచేస్తున్న పుడు మేం ఎంతగా ఎంజాయ్ చేశామో, రేపు థియేటర్లలోనూ ప్రేక్షకులు కూడా అంతే హ్యాపీగా ఫీలవుతారని అన్నారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవి కథను వాస్తవ ఘటనల ఆధారంగా ఈచిత్రంలో చూపించబో తున్నారని అన్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావటం విశేషం.



# 'షార్ట్‌కట్' షో రీల్, పోస్టర్ రిలీజ్

ప్రముఖ కొరియోగ్రాఫర్ ఆట సందీప్ హీరోగా షర్మిళ కంచి సమర్పణలో డిఎల్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆర్‌కె క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై రామకృష్ణ కంచి రచన దర్శకత్వంలో తోట రంగారావు, పున్నపు రజనీకాంత్ నిర్మించి డార్క్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'షార్ట్‌కట్'... (విజయానికి హద్దుల్లేవు..అనేది ట్యాగ్ లైన్).. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈచిత్రం షో రీల్, పోస్టర్ విడుదల వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హీరో శివాజీ హాజరయ్యారు... బిగ్‌బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ తో పాటు కంటెస్టెంట్స్, మల్కాజీగారి ఎసిపి తదితరులు పాల్గొన్నారు.. హీరో శివాజీ మాట్లాడుతూ, సందీప్ మంచి ఆటగాడు అని అన్నారు. బయట డాన్స్‌మాస్టర్‌గానే కాదు, బిగ్‌బాస్‌లో కూడ బాగా ఆడాడు అని అన్నారు. మంచి వ్యక్తి అన్నారు. కష్టపడటం అంటే ఇష్టపడే వ్యక్తి అన్నారు. ఈసినిమాలో అతను డాన్స్‌లేకాదు.. మంచి యాక్షన్ సీన్లు కూడ చేశాడని అన్నారు. హీరోగా కూడ తప్పకుండా సక్సెస్ అవుతాడనే నమ్మకం ఉందన్నారు. మంచి మెసేజ్ ఓరియెంటెడ్‌గా వస్తున్న ఈచిత్రాని కి పనిచేసిన యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన తోట రంగా రావు మాట్లాడుతూ, సందీప్‌గారు ఈచిత్రంలో నటించటానికి ఒప్పుకోవటం మా అదృష్టమన్నారు. మంచి పేరు తెచ్చే క్యారెక్టర్ ఈసినిమాను కేవలం డబ్బుకోసమే కాకుండా సమాజా నికి మంచి




మెసేజ్ కూడ ఇవ్వాలని నిర్మించామని తెలి పారు.. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు.. సంగీత దర్శకుడు ధృవన్ సూపర్ బ్యాగ్రౌండ్ ఇచ్చారనానరు.. అందరికీ నచ్చే చిత్రమవుతుందని గట్టిగా నమ్ముతున్నామని తెలిపారు. కారర్యక్రమంలో దర్శకుడు రామకృష్ణ కంచి మాట్లాడుతూ, దాదాపు 25 ఏళ్లనుంచి పరిశ్రమలో ఉన్నానని, చాలా శాఖ ల్లో పనిచేశానని తెలిపారు. ఆ అనుభవాన్ని మొత్తం కలిపి ఈ షార్ట్‌కట్ తీయటం జరిగింద న్నారు.. ప్రస్తుతం యువత డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాన్ని ఎలా నాశనం చేసకుం టున్నారు.. ఈ దందా వెనుక జరుగుతున్న చీకటి కోణాలు ఏంటి? అనేవి ఈచిత్రంలో చూపించటం జరిగింద న్నారు. నిర్మా తలు మేకింగ్‌లో ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు.

11-01Pg10exHMNWJQEBPRCK:Layout 1 1/1/02 9:24 AM Page 1






# ఐసిసి టెస్టు ర్యాంకుల్లో స్టార్ క్రికెటర్ల జోరు

**దుబాయి:** ఐసిసి టెస్టు ర్యాంకుల్లో భారత స్టార్ ఆటగాళ్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు దూసుకొచ్చారు. కేప్‌టౌన్‌లో సఫారీలను ఆటాడేసుకున్న బౌలర్లు జస్‌ప్రీత్‌బుమ్రా, సిరాజ్‌లు కూడా మెరుగైన స్థానాలు సాధించారు. గతవారం విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ రెండేళ్ల తర్వాత టాప్ పదిలోకి వచ్చాడు. ఇపుడు మరో మూడు ర్యాంకులను మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో కొనసాగాడు. కేప్‌టౌన్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 46 పరుగులుచేసాడు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ చాలా రోజుల తర్వాత టాప్ పదిస్థానాల్లోకి వచ్చాడు. నాలుగు స్థానాలు ఎగబాకి పదోర్యాంకుకు చేరాడు. ఇదే టెస్టులో సెంచరీ సాధించిన ఐడెన్ మార్‌క్రమ్ ఏకంగా తొమ్మిదిస్థానాలు ఎగబాకి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటింగ్‌లో కేన్ విలియమ్స్ 864 పాయింట్లుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో భారత ఆటగాళ్ల హవా కొనసాగిస్తున్నారు. టాప్ పదిలో ముగ్గురు టీమిండియా పేసర్లు ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ 863 పాయింట్లుతో అగ్రస్థానంలో ఉన్నాడు.దక్షిణాఫ్రికాపై అదరగొట్టిన జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం మెరుగుపడి నాలుగోర్యాంక్‌సాధించాడు. రవీంద్ర జడేజా ఒకస్థానం కిందకువెళ్లి ఐదోర్యాంకులో ఉన్నాడు. రెండో టెస్టులో అదరగొట్టిన సిరాజ్ ఏకంగా 13 స్థానాలు మెరుగుపడి 17వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 434 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ 341 పాయింట్లతో తొలిరెండుస్థానాల్లో ఉన్నాడు.

# అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు భారత్ రెడీ

## నేడు మొహాలిలో తొలి టి20 మ్యాచ్






**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనను విజయంతోముగించిన టీమిండియా స్వదేశంలో మరో పోరుకు సిద్ధం అయింది. ఆఫ్ఘనిస్తాన్‌తో గురువారం ప్రారంభం అవుతున్న మూడు టి20ల సిరీస్‌తో టీమిండియా పట్టుసాధించేలక్ష్యంతో ఉంది.మొహాలి వేదికగా జరిగే తొలి టి20తో ఈ సిరీస్‌ప్రారంభం అవుతుంది. ఈఏడాదిజూన్‌లో జరిగే టి20 ప్రపంచకప్ 2024 ముందు టీమిండియా ఆడుతున్న ఏకైక టి20 సిరీస్ ఇదే కావడంతో అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వన్డేప్రపంచకప్ నేపథ్యంలోనే 14నెలలుగా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉన్న రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లీ, ఈసీరిస్‌తో టి20 ఫార్మాట్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నారు. అయితే తొలి టి20కి కోహ్లీ దూరం అయ్యాడు.16 మందితో కూడి జట్టును సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. కెఎల్‌రాహుల్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి రెస్ట్ ఇచ్చారు. గాయాలబారినపడిన సూర్యకుమార్‌యాదవ్, హార్థిక్ పాండ్యా, రుతురాజ్‌గైక్వాడ్,మహ్మద్‌షమీలు ఈసిరీస్‌కు ఎంపికకాలేదు. మానసిక సమస్యలతో బ్రేక్‌తీసుకున్న ఇషాన్‌కిషన్‌కు కూడా ఈసిరీస్‌కు ఛాన్స్‌రాలేదు. ఆతనిప్లేస్‌లో సంజుశాంసన్‌ను తీసుకున్నారు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు బరిలోకి వస్తారు. గిల్‌కు బదులు యశస్వికే ఛాన్స్ ఇచ్చారు. ఇక శుభ్‌మన్ గిల్ ఫస్ట్‌డౌన్‌లో బానయటింగ్‌కు వస్తాడు. ఆతనికి తిలక్‌వర్మనుంచి పోటీ ఉంది. ఇద్దరిలో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు. వికెట్‌కీపర్‌గా సంజూ శాంసన్ బరిలోకి వస్తుంటే ఆరోస్థానంలో రింకూసింగ్, ఏడోప్లేస్‌లో ఆల్‌రౌండర్‌శివమ్‌దూబేలు వస్తున్నారు.

స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌పటేల్; స్పెషలిస్టు స్పినర్ కుల్దీప్‌యాదవ్‌లు ఉన్నారు. పేసర్లుగా అర్ష్‌దీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్,ముఖేష్‌కుమార్‌లకు ఛాన్స్ వచినచంది. శుబ్‌మన్‌గిల్, తిలక్‌వర్మకు ప్రాధాన్యత ఇస్తే యశస్వితోపాటు శివమ్‌దూబే బెంచ్‌కేపరిమితం అవుతాడు. భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేశ్‌శర్మ, సంజూశాంసన్, శివమ్‌దూబే, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, రవిబిష్ణోయ్, కుల్దీప్‌యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లుంటారు.

## అఫ్ఘాన్‌తో తొలి టి20కి కింగ్ కోహ్లీ దూరం

**ముంబయి:** టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ తన ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు. ఆఫ్ఘనిస్థాన్‌తోజరిగే తొలి టి20కి ఆతడు దూరం అవుతున్నాడని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ చెప్పాడు. టి20 ప్రపంచకప్ 2022 తర్వాత పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా తరపున కోహ్లీ ఒక్క మ్యాచ్‌కూడా ఆడలేదు. ఆ టోర్నీలో భారత్ సెమీస్‌లోనే నిష్క్రమించిన నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మతో కలిసి టి20 జట్టుకు దూరంగా ఉన్నాడు. ఐపిఎల్‌తో టి20ల్లో టచ్‌లోనే ఉన్నా టీమిండియా తరపున సిరీస్ ఆడలేదు. కోహ్లీ ప్లేస్‌లో యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్ వంటి ఐపిఎల్ ఆటగాల్లు అరంగేట్రంచేసారు. టి20 ప్రపంచకప్ జట్టులో చేరే లక్షనయంగా ముందుకు సాగుతున్నారు. స్వదేశంలో ఆఫ్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కు ఆల్‌రౌండర్ హార్థిక్ పాండానయ, నంబర్‌వన్ బానయటర్ సూర్యకుమార్ యాదవ్ గాయాలకారణంగా దూరం కావడంతో సెలక్టర్లు రోహిత్ కోహ్లీతోచర్చలుజరిపారు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రంగంలోకి దిగి వీరిద్దరి పునరాగమనానికి ఒప్పించాడు. అందుకు తగినట్లుగానే ఆఫ్ఘన్‌తో సిరీస్‌కు ప్రకటించిన జట్టులో రోహిత్, కోహ్లీపేర్లుకనిపించాయి. వీరి రీ ఎంట్రీని కొందరు సమర్థిస్తుంటే మరికొందరు విమర్శిస్తున్నారు. గురువారం నుంచి ఈ సిరీస్ మొదలవుతోంది. అయితే వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తొలిమ్యాచ్‌కు దూరం అవుతున్నట్లు తేలింది.చివరి రెండు టి20లకు అందుబాటులోకి వస్తాడని తెలిపాడు. రోహిత్‌శర్మ మాత్రం ఆదినుంచే ఈసిరీస్‌లో భాగస్వామి అవుతాడని ద్రవిడ్‌వెల్లడించాడు.

# ఆటలోనే పోటీ.. శత్రువులం కాదు..

**-ఆసీస్ కెప్టెన్ ఆలీసా హీలీ**



**మెల్‌బోర్న్:** భారత్‌లో ఆస్ట్రేలియా మహిళాజట్టుపరనయటన ముగిసింది. ఏకైక టెస్టులో టీమిండియా విజయం సాధిస్తే వన్డేలు, టి20లత సిరీస్‌లను ఆసీస్‌కైవసంచేసుకంది. కంగారూల జట్టుమూడో టి20మ్యాచ్‌లో గెలిచి సిరీస్ దకినకంచుకున్నది. ఈక్రమంలోనే కెప్టెన్ ఆలీసా హీలీ భారత మహిళల క్రికెట్‌జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌పై ఆసక్తికరంగా మాట్లాడింది. మైదానంలో తనపై హర్మన్‌ప్రీత్ విసిరిన బంతిపై మీడియా ప్రశ్నలకు హీలీ సన్పదిస్తూక్రికెట్ అంటే పోటీ ఉండే గేమ్.మైదానంలో మా ఇద్దరిపాత్రలువేరు. మాదేశాలు గెలిపించేందుకు కెప్టెన్లుగా మేం చేయాల్సింది చేస్తాం. ఇదంతా అకనకడివరకే. మైదానం వెలుపలికి వచ్చామంటే మా మధ్య ఏమీ ఉండదు. అందరూ అనుకుంటున్నట్లు మేం శతృవులం కాదని నవ్వుతూ జవాబిచ్చింది. మూడు టి20ల సిరీస్‌లో భాగంగా చివరిమ్యాచ్‌లో భారత్‌పై ఏడు వికెట్ల తేడాతో ఆసీస్ విజయం సాధించింది. టెస్టులో బ్యాటింగ్‌చేస్తున్న హీలీని రనౌట్‌చేసే లక్ష్యంతో హర్మన్‌ప్రీత్ బంతిని విసిరింది. బంతి హీలీ తలను తాకుటుండగా ఆమె బ్యాట్‌తో అడ్డుకుంది. దీనితో హీలీని ఔట్‌గా పరిగణించాలని హర్మన్ అప్పీలుచేసింది. ఫీల్డ్ అంపైర్ తిరసనకరించారు. ఈ తీరుతో హర్మన్, హీలీలమధ్య శతృత్వం ఉన్నట్లు వార్తలు వచ్చేసాయి.

# ఉప్పల్ స్టేడియంలో బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుక

**న్యూఢిల్లీ:** బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుకలను ఈసారి హైదరాబాద్‌లో ఏర్పా టుచేస్తోంది. ఈనెల 23న హైదరాబాద్‌లో ఈ వేడుక నిర్వహించాలని బిసిసిఐ కౌన్సిల్ నిర్ణయించింది. టీమిండియాతోపాటు ఇంగ్లండ్ జట్టు ఆటగాళ్లు కూడా వస్తారు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఈనెల 25నుంచి ఉప్పల్‌వేదికగా భారత్ ఇంగ్లండ్‌మధ్య తొలిటెస్టు జరుగుతుంది. అవార్డుల వేడుక సమయానికి ఇంగ్లండ్ ఆటగాళ్లు హైదరాబాద్‌లోనే ఉంటారు. అందుకే వారినికూడా ఆహ్వానిస్తున్నారు. బోర్డు కార్యదర్శిజైషా అపెక్స్ కౌన్సిల్ సభ్యులకు లేఖలు రాసారు. ఈప్రతిష్టాత్మక కార్యక్రమం దేశంలోని అత్యుత్తమ క్రికెటర్ల విజయాలను గుర్తించి వారిని గౌరవించే వేదిక. బిసిసిఐ వార్షిక అవార్డులు మాకు ఎప్పటికీ ప్రత్యేకస్థానమే. అద్భుతమైన క్రికెట్‌పట్ల శ్రేష్ఠత, అంకితభావం, అభిరుచికి ప్రతీకగా నిలుస్తాయి.క్రికెట్ హీరోలను అందించడంలో మీరుచేసిన సహకారానికి ధన్యవాదాలు అని జైషా పేర్కొంటూ అవార్డుల వేడుక అంశాన్ని బహిరంగపరిచారు.

# నేపాల్‌క్రికెటర్‌కు ఎనిమిదేళ్ల జైలు



**ఖాట్మండు:** మైనర్‌పై అత్యాచారం కేసులో నేపాల్ జాతీయ క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ సందీప్ లామిచానేకు ఎనిమిదేళ్ల జైలుశిక్ష పడింది. ఈ కేసులో ఆతడిని గత డిసెంబరులో దోషిగా తేల్చిన ఖాట్మండు జిల్లాకోర్టు తీర్పు వెలువరించింది. 2022 ఆగస్టులో ఖాట్మండులోని ఒక హోటల్‌లో సందీప్ తనపై అత్యాచారంచేసాడని ఓమైనర్ బాలికకోర్టును ఆశ్రయించింది. దీనితోపోలీసులు ఆతడిపై కేసులునమోదుచేసారు. అరెస్టు అయిన సందీప్ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తాజాగా ఎనిమిదేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పింది. లెగ్‌స్పిన్నర్ లామిచానే నేపాల్‌జాతీయ జట్టులోస్టార్‌క్రికెటర్‌గా ఎదిగాడు. కెప్టెన్‌గా బాధ్యతలునిర్వహించాడు.మైనర్‌పై అత్యాచార ఆరోపణలు రావడంతో ఆతడిపై నేపాల్‌క్రికెట్ అసోసియేషన్ సస్పెండ్‌చేసింది. ఆతడు మొత్తం 51 వన్డేలు ఆడి 112 వికెట్లు, 52 టి20ల్లో 98 వికెట్లు తీసాడు. ఐపిఎల్‌లో ఆడిన తొలి నేపాలి క్రికెటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2018,2019లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడి 13 వికెట్లు తీసాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.